ఆంధ్ర సచిత్ర వారపత్రిక

శరత్ చెప్పిన కథలు




25 నయాపైసలు

13-5-59

ANDHRA PATRIKA

ILLUSTRATED WEEKLY



"నెనూ, మా జాని ...."



మే 14 విడుదల...
స్వస్తిశ్రీ వారి
రేచుక్క పగటిచుక్క
డైరెక్షన్... కె. కామేశ్వరరావు, బి.ఎ. + కెమెరా... ఎం.ఎ. రెహమాన్
స్టూడియో
విజయ..వాహిని
నిర్మాత..... నందమూరి త్రివిక్రమరావు...
విజయ రిలీజ్...

సంవత్సర చందా
రు. 13-0-0
విడిపత్రిక 25న.పై

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

సంపుటము 53
సంచిక 32
13 5-59

Founder : K. NAGESWARA RAO

వికారి వైశాఖ శుద్ధ పంచమి బుధవారం

విషయానుక్రమణిక

ముఖ చిత్రం:

"వపల్లి నందడి"లో
అంజలీ దేవి

రాజధాని కబుర్లు

ప్రవీణ్

కనని వి, విన్న వి....

వారం వారం 'రాజధాని కబుర్ల'లో చూసిన విషయాలను గురించే వ్రాస్తూంటే, ఆగ్రహం వచ్చింది పాఠక మహాశయులు కొందరికి. 'రాజధాని నగరంలో నువ్వు అదృష్టవశాత్తు చూడనివి, దురదృష్టవశాత్తు చూడనివి చాలా విషయాలు ఉంటుంటాయి. వాటిని గురించికూడా రాయి' అంటూ ఉత్తరాలు, టెలిగ్రాములు కురిపించారు.

మధ్యలో ఏ పాపమెరుగని తంతి తపాలాశాఖ ఉక్కిరిబిక్కిరైపోయింది.

న్యాయదేవతకి కళ్లుండవని, చెవులు మాత్రమే ఉంటాయని పాశ్చాత్యుల అభిప్రాయం. అందువల్ల అది సహజంగా మన అభిప్రాయం. ఈ కారణంవల్లనే ఒక నేరం జరగడం కళ్లారా చూసిన న్యాయాధికారి, ఆ నేరం విషయంలో న్యాయనిర్ణయం చేయడానికి తగడని నిర్ణయించింది మన శిక్షాస్మృతి. ఇవన్నీ పేర్కొని, 'ఒకవారం చూడని విషయాలుకూడా ప్రస్తావించాలి నువ్వు' అని ఆదేశించింది పాఠకలోకంలో ఒక భాగం. చేసేది లేదు. 'రాజధాని కబుర్లు' వినేవారికి చెప్పేవాడు లోకువ!

చూడని విషయాలను గురించి చెప్పేటప్పుడు '...ట!' అంటూండాలి. దాదాపు అన్నీ చూడనివిషయాలే ఐనప్పుడు, మధ్యలో అప్పుడప్పుడు '... ట !' అంటూంటే సరిపోతుంది.



కాంగ్రెస్ అధ్యక్షురాలు

ఒకటో-టు

పండిట్ నెహ్రూ కుమార్తెగా శ్రీమతి ఇందిరాగాంధీ ఇదివరలో చాలసార్లు హైదరాబాదు వచ్చింది. నెహ్రూ మెళ్ళో దండవేసిన అనంతరం, ఒకటి మిగిల్తే ఇందిర మెళ్ళో వేసేవారు జనం. పండిట్ నెహ్రూ కుమార్తె కాంగ్రెసు అధ్యక్షురాలైంది. ఆమెకోసం ప్రత్యేకం పూలహారాలు కొనుక్కొచ్చారు జనం.

ముంద్రా వ్యవహారాన్ని రచ్చకీడ్చినతర్వాత, శ్రీమతి ఇందిర భర్త శ్రీ ఫిరోజ్ గాంధీ పేరుప్రఖ్యాతులు దేశమంతటా వ్యాపించాయి. అంతకుముందు మొదట్లో పండిట్ నెహ్రూ అల్లుడని చూపించేవారట. కొంతకాలంతర్వాత, 'శ్రీమతి ఇందిరాగాంధీ భర్త అడుగో' అన్నారట. కొడుకులు ఇంకా పెద్దవాళ్లు కాలేదు— ఇంతలోనే 'ఆయన రాజీవ్ గాంధీనాయన' అన్నారు. 'నాకేమీ వ్యక్తిత్వంలేదా ?' అని మొఱపెట్టుకున్నాడట శ్రీ గాంధీ.

ఒక సంవత్సరం క్రితంవరకు శ్రీమతి ఇందిర కాంగ్రెసు అధ్యక్షురాలయ్యే ప్రసక్తి రాలేదు. నాగపూర్‌లో వచ్చిందీ ప్రసక్తి. వెంటనే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రులు "క్యూ'లో నిలబడ్డారు ఆమె పేరు ప్రతిపాదించడానికి. మదరాసునుంచి హైదరాబాదు రాకుండానే ప్రతిపాదించారు మన ముఖ్యమంత్రి బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చవాన్ మరోఅడుగు ఎక్కువవచదివారు. నాగపూర్ విడువకుండానే ప్రతిపాదన పంపించేశారు

కాంగ్రెసు అధ్యక్షురాలు ఖమ్మంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ మహాసభలకు ప్రారంభోత్సవం జరిపారు. ఖమ్మం వెడుతూ, బేగంపేట విమానాశ్రయంలో దిగారు. ప్రజలందరూ ఆమెకి ఘనస్వాగతం ఇచ్చారు—ట! ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభలో పాల్గొనడానికి ఖమ్మం వెళ్ళిన ముఖ్యమంత్రి, ప్రత్యేకం రాజధాని నగరం తిరిగివచ్చి ఆమెకు స్వాగతం పలికారట !

రాజధాని నగరంలో జరిగిన కార్యక్రమాలలో నేను చూడలేకపోయిన కార్యక్రమాలలో ఇది మొదటిది.

శ్రీమతి ఇందిరకి నగరంలో అనేక సంస్థల పక్షాన పూలహారాలు సమర్పించారు—ట; మహిళల పక్షాన శ్రీమతి కమలా సంజీవరావు, శ్రీమతి లీలావతీశర్మ తదితరులు ఆమెను పుష్పమాలాలంకృత చేశారు—ట! బేగంపేట విమానాశ్రయంనుంచి ఆమె పత్రికా ప్రతినిధులగోష్ఠిలో పాల్గొనడానికి 'గ్రీన్‌లేండ్సు' కారులో వెళ్ళారు—ట!

పత్రికా ప్రతినిధులు వేసిన ప్రశ్నలకు చక్కని సమాధానాలిచ్చారు శ్రీమతి ఇందిర. సహకారసేద్యం ఉత్తమమని రుజువుచేయడమే విమర్శలకు జవాబు—అన్నారు. ఏ విషయమైనా అంతే

రాజధాని కబుర్లు

కదూ ? ఏ పత్రికమైనా ఉత్తమమని రుజువుచేయగలిగితే, విమర్శలకు జవాబుగా కాకుండా ఎలా ఉంటుంది !

*   *   *   *

మరో-టు !

పేరు వినబడగానే మనుష్యుల మనస్సుల్లో ఉత్సాహం రేకెత్తించ గలిగిన వ్యక్తులు కొందరే ఉంటారు. ఆంధ్రకేసరి అటువంటివాడు. ఆంధ్రుల్లో డా. ఎల్లాప్రగడ సుబ్బారావు, కీర్తిశేషులు, అటువంటివారు. ఆంధ్రుల బంధువు ప్రొఫెసర్ జె. బి. ఎస్. హాల్డేన్ అటువంటివారు.

సుబ్బారావుగారి పేరు విననివారు తెలుగుదేశంలో బహుశః అరుదుగా ఉంటారు. పరిశోధనార్థం అమెరికా వెళ్ళి, ఎన్నో కష్టాలకు లోనై, అంతకుముందు మందు లేదనుకున్న వ్యాధులకు మందు కనిపెట్టి, తుదకు అమెరికా దేశవాసిగా అమెరికాలోనే మరణించిన ఆంధ్రుడాయన !

పుట్టుకవల్ల ఆంగ్లేయుడు ప్రొఫెసర్ హాల్డేన్; విద్యాభ్యాసంవల్ల, ప్రవృత్తివల్ల శాస్త్రజ్ఞుడైనాడు. కోరి, భారతీయుడైనాడు. పరమత సహనం భారతదేశంలో ఉన్నట్టు మరెక్కడా కనబడదని ప్రకటించాడు. శారీరక మానసిక శాస్త్రాలలో పరిశోధనలతోబాటు, భాషాశాస్త్రాన్ని, సాహిత్య విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించినవాడు.

డా. ఎల్లాప్రగడ సుబ్బారావు జ్ఞాపకార్థం, భారతీయశాస్త్ర విజ్ఞానపరిషత్తు ఏర్పాటుచేసిన సభలలో గతవారం ప్రొఫెసర్ హాల్డేన్ ఉపన్యసించాడు—టు !

ఒక జుబ్బావంటిది, అంగవస్త్రానికీ, లుంగీకి మధ్యనుండే మరో బట్టా ఈ రెండూ కట్టుకు తిరుగుతూంటాడు ప్రొఫెసర్ హాల్డేన్. మృత్యుశాస్త్రంలో విపరీతమైన అభినివేశం ఉంది అతనికి. దారి మధ్యలో ఇదివరలో అతడు చూడని కోమ్మో, రెమ్మో; ఆకో, మొక్కో, కనిపిస్తే అది పరిశీలిస్తూ నిలబడిపోతాడు. ఈ కారణం వల్ల సభలకు ఆలస్యంగా రావడం కూడా కద్దు.

భారతదేశానికి జాతీయభాషగా నిర్ణయింపబడ్డానికి మన మాతృభాషకి అర్హతలున్నాయని మనం ఎన్నడూ వాదించలేదు. తెలుగుభాషకు ఈ విషయంలో తగిన లక్షణాలున్నాయని గతసంవత్సరం 'హిందూ' పత్రికలో వ్రాస్తూ ప్రొఫెసర్ హాల్డేన్ అన్నాడు. అతని మాటలను ఆధారంగా చేసుకొని, ఒక పొద్దున్నే లేచి, తెలుగుభాష భారతదేశపు జాతీయభాష అంటుంది, ప్రభుత్వం అని కాదు. కాని వివిధరంగాల్లో ప్రొఫెసర్ హాల్డేన్ అభినివేశానికి, సూక్ష్మదృష్టికి తార్కాణాలు ఈ అభిప్రాయాలు.

ఇంకో-టు !

ఏదో ఒక దిశలో ముందడుగు వేశారు మనవారు సాహిత్యంలో, అనేక రంగాల్లో. కాని నిష్పక్షపాతమైన విమర్శలకు ఇంకా నోచుకోలేదు తెలుగు సాహిత్యం. ఎన్నో విమర్శలు వెలువడ్డాయి తెలుగుభాషలో. కాని అవి 'విమర్శితుల' కంటె విమర్శకుల అభిప్రాయాలనే ఎక్కువ ప్రతిబింబిస్తాయి.

మన సాహితీపరుల జీవితాలను, రచనలను పక్షపాతరహితంగా నిశితంగా పరిశీలించడానికి రాజధాని నగరంలో కొన్ని సంస్థలు యత్నిస్తున్నాయి. రసధునివారు నిర్వహించిన 'విశ్వనాథ' సమాలోచనం, కళానికేతన్ సంస్థ నిర్వహించిన చలం సాహిత్య సమాలోచనం ఇట్టి ప్రయత్నాలకు తార్కాణాలు.

ప్రయత్నాలు పూర్తిగా ఫలించకపోవచ్చుగాక! ప్రయత్నం జరగడమే హర్షించదగిన సంగతి నేటి పరిస్థితుల్లో.

గతవారం నారాయణగూడా వై. యం. సి. ఏ. హాలులో కీ. శే. త్రిపురనేని రామస్వామిచౌదరి సాహిత్య సమాలోచన కార్యక్రమం ఏర్పాటుచేయబడింది-టు! సమావేశంలో శ్రీయుతులు దేవులపల్లి కృష్ణశాస్త్రి, తాపీ ధర్మారావు, కోసరాజు రాఘవయ్య చౌదరి, శ్రీమతి నాయని కృష్ణకుమారి ప్రభృతులు పాల్గొన్నారట!

ఆఖరి-టు !

శివుడి విల్లు విరక్కొట్టి, సీతను పెళ్ళిచేసుకున్నాడు రాముడు. బావమఱదికి 'తిరుపతి' క్షౌరం చేశాడు శ్రీకృష్ణుడు రుక్మిణిని పెళ్ళాడ్డానికి. మన్మథుణ్ని తగలెట్టి కాని పరమశివుడు గృహస్థాశ్రమం స్వీకరించలేదు. పెళ్లి చేయడం, చేసుకోడం మంచిదే ఐనా, ఎవరికో ఒకరికి ఏదో ఒక విధంగా మనఃక్లేశం కలగందే పెళ్ళిళ్లుకావడం ఆచారంలేదు మన దేశంలో.

ఒకసారి పెళ్ళిచేయడం మంచిదైతే, రెండుసార్లు చేస్తే మరీ మంచిదని భావించి, 'కన్యాదానానికి' తలపడినవారై గత వారం శ్రీకృష్ణ జన్మస్థానం ప్రవేశించారు ఇద్దరు పంజాబీలు.

ఆ ఇద్దరూ ఒక స్త్రీ, ఒక పురుషుడు. ఆడపిల్లల నెత్తుకుపోయే ముఠాకి చెందినవారని పోలీసుల అనుమానం. కొన్ని నెలల క్రిందట ముషీరాబాదులోని ఇరువురు బాలికల వెంటపడ్డారు. ఆ ఇరువురూ వివాహితలే. 'నగలేకుండా, చీరలు మంచివిలేకుండా ఎం వుంటారు మీరు ? మంచివి దొరికేమార్గం చూపిస్తాం రండి' అన్నారట. ఆ స్త్రీలిద్దరూ అంగీకరించి వచ్చారు. వారిద్దరినీ పంజాబ్ కొనిపోయి, బధిరాం అనే అతడికి ఒక స్త్రీని ఎనిమిదివందల రూపాయలకి, పోఖ్‌రాం అనే అతడికి రెండవ స్త్రీని పదకొండువందల రూపాయలకి అమ్మేశారట.

గత వారం నగరపోలీసులు ఆ ఆరుగురిని పంజాబ్‌నుంచి తీసుకు వచ్చారు. దేశాన్ని ఉద్ధరించడానికి వీరివలె పూనుకున్న వ్యక్తులు మరెవ్వరైనా ఉన్నారేమో, దేశంలో ఇంకా ఎవర్ని వాళ్ళు ఉద్ధరించారో దర్యాప్తు చేస్తున్నారు. ★


దినదినానికీ, దినదినానికీ...
రెక్సోనా
సబ్బు
మీచర్మమునకు
అతిసౌందర్యమునిచ్చును
రెక్సోనాతో మీ ముఖము కడుగుకొనే ప్రతీ
మాటూ...మీ చర్మము అతి నునుపుగాను, అతి
మృదువుగాను వుండును; ఎందుచేతననగా రెక్సోనాలో
కేడిల్ గలదు—మీ చర్మమును పోషించునట్టిన్ని,
చర్మసౌందర్యము గలిగించునట్టిన్ని నూనెల
ప్రత్యేక మిశ్రమము. రెక్సోనా యొక్క మీగడ
వంటి నురగను మీ చర్మములోకి బాగా రుద్ది
స్నానముచేసి, అది దినదినానికి ఎంత అతి
సౌందర్యముగా నుండునో చూడండి;
మీ సౌందర్యం కోసం......రెక్సోనా
Rexona
Rexona
BLENDED WITH CADYL
ఆస్ట్రేలియాలోని రెక్సోనా ప్రొప్రయిటరీ లి. తరపున హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ వారిచే భారతదేశంలో తయారుచేయబడినది.
RP. 158-X52 TL



న్యూఢిల్లీ లేఖ

దినపత్రికలలో దలైలామా వార్తలు ఇంకా ప్రముఖ శీర్షికల క్రింద ప్రచురింపబడుతూనే ఉన్నాయి. ఇండియా – చైనా స్నేహమండలి అంటూ ఒకటి స్థాపించారుగాని మరో ప్రక్క భారత చైనా సంబంధాలు నానాటికీ తీసికట్టు అవుతూనే ఉన్నాయి. టిబెటన్లమీద సానుభూతి చూపించామనేగాక, టిబెటన్ల ఆధ్యాత్మిక రాజకీయ అధినేత అయిన దలైలామాకు ఆశ్రయమిచ్చినందుకుగూడా, చైనావారు ఆగ్రహించి భారతదేశం విస్తరణవాదం అనుసరిస్తోందని దుయ్యబడుతున్నారు. భారతప్రభుత్వాన్నేగాక, భారతీయ పత్రికలనీ, పత్రికా విలేఖరులనుగూడా చైనావారు విమర్శిస్తున్నారు.

భారత చైనాసంబంధాలిలా చెడిపోవటాన్ని పాకిస్థాన్ బాగా ఉపయోగించుకుంటోంది. భారతదేశంమీద పాకిస్థాన్ సాగిస్తున్న దాడులు, భారత విమానశాఖకు చెందిన విమానాన్ని కూల్చివేయటం ఇందుకు నిదర్శనాలు.

ఇక దేశంలోపల వాతావరణం ఎలా ఉంది? సర్వరోగ నివారణౌషధం ఒకటి కనిపెట్టారు. ఈ ఔషధం పేరు "దేశశ్రేయస్సు": పండిట్ కె. డి. మాలవీయ తను అధ్యక్షుడుగాఉన్న నాచురల్ గ్యాస్ ఎండ్ ఆయిల్ కమీషన్‌ద్వారానే నూనెగనుల అన్వేషణ జరగాలని పట్టుపట్టారు. "దేశశ్రేయస్సు" దృష్ట్యా ఇదే మంచిదని ఆయన అన్నారు. "దేశశ్రేయస్సు" దృష్ట్యా రోడ్డుద్వారా రవాణా తగ్గించేయాలని బాబూ జగ్జీవన్‌రాం అంటున్నారు.

దేశశ్రేయస్సు దృష్ట్యా...

పంచదార పారిశ్రామికులు "దేశశ్రేయస్సు" దృష్ట్యా పంచదార ఎగుమతిచేస్తున్నారు. పంచదారధర శేరు రూపాయిబేడా దగ్గర నిలిపి ఉంచటంకూడా "దేశశ్రేయస్సు" దృష్ట్యా జరుగుతున్న పనే. ప్రజల్ని అన్ని వేపులనించీ జలగల్లా పీల్చివెయ్యటంకూడా "దేశశ్రేయస్సు" దృష్ట్యా జరుగుతున్న పనే.

దేశశ్రేయస్సు అంటే ఏమిటో నిర్వచించేది ఎవరు? అధికారంలో ఉన్న పార్టీయే. లేకపోతే, రైల్వేల నిర్వహణలో ఉన్న అసమర్థతను కప్పిపుచ్చుకోటానికి రోడ్డు రవాణాను తగ్గించాలనటం దేశశ్రేయస్సు ఎందుకవుతుంది? రోడ్డు రవాణాను తగ్గించటానికి బదులు బాబూ జగ్జీవనరాం ఒక కమిటీ నియమించి, రైల్వే రవాణాకు ప్రజలెందుకు విముఖులుగాఉన్నారో దర్యాప్తు చేయిస్తేమంచిది.

* * *

పార్లమెంటులో సభ్యులు వేసే ప్రశ్నలు చూస్తుంటే సభ్యులు ఇంత అమాయకులా అనిపిస్తూ ఉంటుంది. ఉదాహరణకి 16 గురు సభ్యులు లోక్ సభలో జాయింటుగా వేసిన ఈ ప్రశ్న చూడండి .—

(1) చిన్నసైజు కొలుముల నిర్వహణను పరిశీలించటానికి ఒక నిపుణుల సంఘాన్ని చైనా పంపించాలని ఆలోచన వచ్చినమాట నిజమేనా?

(2) నిజమైతే, నిపుణుల సంఘాన్ని పంపించారా?

(3) ఆసంఘంలో ఎవరెవరున్నారు?

ఈ ప్రశ్నకు ఉక్కు, గనులు, విద్యుచ్ఛక్తిశాఖమంత్రి దయచేసి సమాధానం చెబుతారా?

కొలుములనుగూర్చి పరిశీలన జరపటానికి ఒక చిన్నసంఘం శ్రీ రఘుపతి నాయకత్వాన చైనాజపానులకు వెళ్లబోతోందని 1959 ప్రారంభంనుంచీ పత్రికలు ప్రకటిస్తూనే ఉన్నాయి. పార్లమెంటులో ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఉక్కుశాఖమంత్రి పత్రికలలో వార్తలను లోగడ ధ్రువపరిచారు. ఆ తరవాత నిపుణుల సంఘంలోని నిపుణులెవరెవరో, వారిని చైనా జపాను పంపించటంలో ఉద్దేశమేమిటో వివరిస్తూ అధికారిక ప్రకటన వెలువడింది. ఆ తరవాత సంఘం బయలుదేరిందని మళ్ళీ ప్రకటన చేశారు. ఆ సంఘంలోని సభ్యుడొకాయన శ్రీ దస్తూర్ తిరిగి స్వదేశం వచ్చివేశారనే వార్త ఇటీవల మళ్ళీ పత్రికలలో వార్త వచ్చింది. పార్లమెంటు సభ్యులు కనీసం దినపత్రికలనైనా శ్రద్ధగా చదువుతున్నారని అనుకుంటున్నాము. చదువుతుంటే చైనా వెళ్ళిన ఆ సంఘం ఏమేమిచేసిందో గమనించి ఉండాలిగదా. అలాకాక, 16 గురు సభ్యులు అమాయకంగా ఒక సమష్టి ప్రశ్న వేశారంటే ఏమనుకోవాలి? ఒక్కొక్క ప్రశ్నకు కనీసం 75 రూ.లు ఖర్చవుతుంది. ఆ ఖర్చంతా ప్రజలమీదే పడుతుంది.

లోక్ సభలో మరో ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఇలా చెప్పారు:

"పార్లమెంటు సభ్యులనుంచి చందాలు వసూలుచేసి వారికోసం ఒక ఆరోగ్యపథకం ప్రవేశపెట్టాలని నిశ్చయింపబడింది. అయితే ఈ పథకాన్ని అమలు చేయటమనేది కొన్ని కొన్ని ప్రత్యేకాంశాలపై సభ్యుల జీతాలు, భత్యాల జాయింటి కమిటీచేసే నిర్ణయాలపై ఆధారపడి వుంటుంది.

ఈపథకం నిర్బంధంగా అమలు చేయవలసి వుంటుంది. పార్లమెంటు సభ్యు

లందరూ ఈపథకంలో విధిగా చేరాల్సి ఉంటుంది. ఒక్కొక్కరు నెలకి అయిదు రూపాయలు చందాకట్టాలి. సౌత్ ఎవెన్యూలో ఒకటి, నార్త్ ఎవెన్యూలో ఒకటి కాన్స్టిట్యూషన్ హౌస్-ఫిరోజ్ షా రోడ్ ప్రాంతంలో ఒకటి మొత్తం మూడు డిస్పెన్సరీలు స్థాపించాలనుకుంటున్నాము. ఈపథకాన్ని అనుసరించి పార్లమెంటు సభ్యులకు, వారి కుటుంబాల్లోని వారికి మామూలుగా కేంద్ర ప్రభుత్వపు మొదటి తరగతి అధికారులకిచ్చే వైద్య సౌకర్యాలు లభిస్తాయి. అయితే ఈ వైద్య సౌకర్యాలు పాతఢిల్లీ, న్యూఢిల్లీలలో పార్లమెంటు సభ్యులకు, వారి కుటుంబాల్లో వారికి మాత్రమే లభ్యమవుతాయి."

లోక్ సభలో 505 మంది, రాజ్యసభలో 216 మంది మొత్తం 721 మంది సభ్యులున్నారు. వీరిచందా అయిదేసి రూ.ల చొప్పున మొత్తం నెలకి రూ 3,505 అవుతుంది. ఈ పథకానికి మొదటిదశలో నెలకి రూ. 2 లక్షలచొప్పున ఖర్చవుతుందని అంచనావేశారు. చర్చలో స్పీకరు జోక్యం చేసుకుని, ఆధునికమైన మందులకు ఒక్కొక్క సభ్యునికే రూ. 200 దాకా బిల్లుఅవుతోందని చెప్పారు.

ఈ పథకంప్రకారం చందా చెల్లించటం సభ్యులకు తలకుమించిన బరువని డా॥ సుశీలా నయ్యర్ బహుశా భావించినట్లున్నారు. ఢిల్లీలోకాక ఇతరచోట్లకూడా సభ్యుల వైద్యసౌకర్యాలు ఈ అయిదురూపాయలకే లభిస్తాయా అని ఆవిడ అడిగారు. లేదు అని సమాధానంవచ్చింది. కనీసం ఇప్పట్లో ఆ ఆలోచన లేనట్లు అనుకోవచ్చును.

వచ్చే సంచికలో
ప్రారంభం

అన్వేషణ

తెలుగు భాషా సమితి
బహుమతిపొందిన నవల

రచన:
పోతుకూచి సాంబశివరావు

ఇంకో సభ్యుడు ఈ పథకం నిర్బంధంగా అమలుచేయగూడదని అన్నారు. ఇంకొకరు ఢిల్లీ ఆస్పత్రులలో రద్దీ మరీ ఎక్కువగా ఉంటోందని విమర్శించారు. పెద్ద పెద్ద 'క్యూ'లుచూసి ఆయన భయపడివుంటారు. సభ్యులకు నెలకింత జీతమని, రోజుకింత భత్యమని ఉన్నాయి. శుభ్రమైన ప్రాంతాలలో వారికి వసతులున్నాయి. దేశంలో ఎక్కడైనా తిరగటానికి ఫస్ట్‌క్లాసు రైల్వే కార్డులున్నాయి. విమానప్రయాణంకూడా ఉచితంగా కావాలంటున్నారు. నెలకి అయిదు రూ.లు కట్టుకుంటే ఉత్తమోత్తమమైన వైద్యసౌకర్యాలు వారికేకాక, వారి కుటుంబాలకుకూడా ఇప్పుడు లభించనున్నాయి. ఇక వారు కోరటానికి మిగిలినదల్లా నెలకి అయిదురూపాయిలకే ఢిల్లీలోనూ, స్వస్థలాలలోనూకూడా వారికి, వారికుటుంబాలకీ, ఆశ్రితులకీ భోజనసౌకర్యాలుకూడా ఇమ్మని.

వీరిలో చాలామంది పార్లమెంటు సమావేశాల్లో చాలావాటికి గైరుహాజరవుతూంటారు. సభలో 'కోరం' ఉండటంలేదని ఇటీవలే స్పీకరు బహిరంగంగా విసుక్కున్నారు.

ఇంకొకప్రశ్న, దాని సమాధానమూ ఉదహరిస్తాను :

"రైల్వేమంత్రి ఈ విషయం దయచేసి తెలియజేస్తారా ?

(1) నీళ్లు పోవటానికి మార్గం లేకుండా రైల్వేలైన్లు ఉన్నందువల్ల కొన్నికొన్నిచోట్ల నీళ్లునిలిచిపోవటం, వరద రావటం సంభవించిందని పంజాబునుంచి ఫిర్యాదులు వచ్చినసంగతి నిజమేనా ? (2) వస్తే ఎన్నివచ్చాయి? (3) అటువంటి రైల్వేలైన్లు ఉన్నచోట నీళ్ళుపోవటానికి ఏం సదుపాయాలు చేస్తున్నారు ?

రైల్వే డిప్యూటీమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి ఇలా సమాధానమిచ్చారు:

"అవును. ఏడుఫిర్యాదులు ఇప్పటికి వచ్చాయి.

నీరుపోయేందుకు అదనంగా మార్గాలు ఏర్పరిచేందుకు, అవసరమైనచోట్ల ఉన్న వాటిని విస్తృతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి రైల్వేశాఖ తగినచర్యలు తీసుకుంటోంది.

1955 నుంచీ నార్తర్న్ రైల్వేలో రైల్వే లైనుకు అడ్డంగా 26 నీటిమార్గాలను అదనంగా ఏర్పాటుచేశారు. మునుపటినించీ వున్న నాలుగు నీటిమార్గాలను విస్తృతం చేశారు.

1958 సం॥ వర్షాలలో గుర్గావ్, మథురా జిల్లాలలో వచ్చిన విపరీతమైన వరదలవల్ల ఏర్పడ్డ సమస్యలను విచారించేందుకు నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి అధ్యక్షతన ఒకకమిటీ నియమింపబడింది. అలా మళ్ళీ వరదలు రాకుండా చేసేందుకు తీసుకోవలసిన చర్యలను గూర్చి ఆ కమిటీ ఇంకా తన నిర్ణయాలను వెలువరించలేదు.

భారతదేశపు ఇంజినీర్లను ఎప్పుడూ ప్రశంసించే ప్రధానమంత్రికి ఈ వార్త చాలా సంతోషకరమైనదవుతుంది. కాని ఈ ఫిర్యాదులను విచారించేందుకు కేవలం కమిటీని వేసినంతమాత్రాన చాలదు. రైల్వే లైనులవల్ల నీళ్ళు నిలిచిపోవటానికి, ముఖ్యంగా ఢిల్లీ ఆగ్రారోడ్డు నాశనమైపోవటానికి కారకులైన రైల్వే ఇంజినీర్లను సంజాయిషీ అడగాలి. లేక రోడ్డురవాణాను తగ్గించాలని చూస్తున్న రైల్వేశాఖే రోడ్లను చెడగొట్టటానికి వేస్తున్న ఎత్తుకాదుగదా ఇది ! ★

శరత్ చెప్పిన కథలు

తెనిగింపు—సాంబశివరావ్ బాబ్జీ



ఘాటుప్రేమ

[ఇష్టాగోష్టి కాలక్షేపాల్లో యిట్టే మిత్రుల్ని ఆకట్టుకోగల దిట్ట ప్రఖ్యాత రచయిత శరత్ బాబు. తన రచనల్లో యెంతటి గంభీరమైన సన్నివేశాల్ని సృష్టించగలడో, అంత చమత్కారంగా మాట్లాడగల మేధావంతుడతడు. మానవ జీవితంలోని విషాన్ని ఒక్క చుక్క కూడా మిగల్చకుండా త్రాగివేసే యీ గరళ కంఠుడిలో వివిధ రీతుల మానవసమాజం ఒక దర్పణంలాగ ప్రతీవారికీ కనిపిస్తుంది. ఆయన చర్చల్లో 'స్వాంతం' నుంచి 'అనంతం' వరకూ యెన్నెన్నో విషయాలు దొర్లిపోయేవి. ఈ చర్చలకు తోడు శరత్ తాలూకు వ్యక్తిగత అనుభూతులు కూడ జతపడితే, అవి సాహిత్యక్షేత్రంలో మరపురాని సువర్ణాధ్యాయాలుగా నిలిచిపోగలవు. అలాంటి యిష్టాగోష్ఠి కాలక్షేపాల్లో శరత్ బాబు చెప్పిన కథ లెంతో మనోరంజకంగా ఆహ్లాదకరంగా వుండేవి. వాటిల్లో ఇదొకటి.]

బాలీగంజ్ లోవుండే కవి దంపతులు నరేంద్రబాబూ, రాధారాణీదేవిగార్ల యింటికి శరత్ బాబు తరుచుగా వస్తూ పోతూ వుండేవాడు.

ఓనాడాయింట్లో, యెవరో నవసాగరికుడైన వ్యక్తి తాలూకు గంభీరప్రేమ ప్రసక్తి వొచ్చింది. అదే సమయమని శరత్ బాబు మాటలకు తలపడి, "చాల్లెండి బాబూ చాలు. అక్కడితో ఆపండి మీ సోది. మీ అందరి ప్రేమా యెంతెంతలోవుందో నాకూ తెలుసు. నాదగ్గిరమాత్రం ఆ గొప్ప లేవీ చెప్పకండి. 'ప్రేమ-ప్రేమ' అంటూ మహా కబుర్లు చెప్పేవాళ్ళని నేనూ యెందరెందర్నో చూశాను. అసలు ప్రేమంటే యేమిటో నే నెరుగుదును. ఇరవై నాలుగ్గంటలూ పెళ్ళామంటే పడి చచ్చిపోయే ఓ పత్నీభక్తుడి సంగతి చెప్తా వినండి," అంటూ కథ చెప్పగం ప్రారంభించాడు.

"అవి నేను రంగూనులో వుండేరోజులు. మా యింటి పక్కనే మా మిత్రుడొకతను వుంటూవుండేవాడు. అతనికి పెళ్ళయింది. చాలా అందమైన భార్య. చక్కని చుక్కలా వుండేది. ఇద్దరిదీ మిసమిసలాడే యౌవనం. హాయిగా—ఆనందంగా—కులాసాగా ఆ భార్యాభర్త లిద్దరూ చిలకా గోరువంకల్లాగ కాపురం చేస్తుండేవాళ్ళు. ఏ వొక్కరూ ఒకార్ని వదిలి మరొకారు ఒక్కక్షణం కూడా వుండలేకపోయేవారంటే నమ్మండి. అంత అనురాగం—అంత అన్యోన్యత, అంత ఆప్యాయం, ఆ దంపతుల్లో అలముకుని వాళ్ళ ప్రేమానుబంధం దినదినాభివృద్ధి పొందుతూవుండేది. అసలు వాళ్ళ శరీరాలు మాత్రం యేదో విడివిడిగా వున్నాయిగాని మనసులు రెండూ ఒక్కటేనని బల్లగుద్ది బహిరంగంగా చెప్పొచ్చు.

"అయితే యింతకూ యేమయిందీ?—ఈ మోస్తరుగా కొన్నాళ్ళపాటు షికార్లతోనూ, పోకుల్తోనూ, విలాసాలతోనూ, గబగబా గడిచిపోయింది. ఇలా వుండగా పాపం ఓనాడు హఠాత్తుగా ఆ మిత్రుడి భార్యకి జబ్బుచేసి మంచంపట్టింది. ఉన్నకొద్దీ, వున్నకొద్దీ ఆ జబ్బు ఆమెనంటి పెట్టుకొక్కుండేగాని ఒక్క గడియ కూడా పాపం ఆమెకి తెరిపినివ్వలేదు. మరి అదేం రోగమోగాని పసేమిరా తగ్గనని భీష్మించుకొక్కుంది. ఇహ ఆ మిత్రుడిపాట్లు యింకేమని చెప్పాలి!—పాపం అయోమయంలో పడిపోయాడు. భార్యకి సేవ చేసేందుకు ఆఫీసులో సెలవు పుచ్చుకున్నాడు. ఆ చుట్టుపక్కల అతనికి దగ్గరవాళ్ళుగానీ, అయినవాళ్ళుగానీ యెవ్వరూ లేనందువల్ల, అతని భార్యకి సేవ చెయ్యాల్సిన బరువూ, భారం నామీద కూడా కొంత పడింది. ఎన్నెన్నో రాత్రులు, వాళ్ళ యింట్లోనే పడిగాపులు పడి వుండాల్సొచ్చింది. వూళ్ళోని చిన్న పెద్ద పెద్ద డాక్టర్లూ—కవిరాజులూ, ఎందరెందరొచ్చినా ఫలితం మాత్రం శూన్యం. కాని జబ్బు ఓ పట్టాన ఆ యమ్మాయిని వొదిలి పెడ్తేగా!—పైగా అది తగ్గడానికిబదులు రోజురోజుకూ మరింత భయంకరంగా మారిపోసాగింది.

"ఈ పరిస్థితి అంతా చెప్పకుని ఆ మిత్రుడు పాపం నా దగ్గర చిన్నపిల్లాడిలా భోరుమని యేడుస్తుండేవాడు. నా రెండు చేతులూ పట్టుకుని యెంతో ప్రాధేయ పూర్వకంగా,— "అన్నగారూ, ఏ వుపాయం చేతనైనాసరే, యే ప్రయత్నం చేసి అయినాసరే, ఆమెని బ్రతికించాలి. మా ఆవిణ్ణి వొదిలి ఒక్క క్షణం కూడా బ్రతకలేను. ఆమె కనుమరుగయిందంటే యిక నా జీవితమంతా చీకటే. ఆమె మరణిస్తే, నేనూ ఆమెతో బాటుగానే ప్రాణాలొదిలేస్తాను. ఆమె ప్రాణానికీ నా ప్రాణానికీ లంకె. ఆమె లేకపోతే నేనూ వుండను," అంటూ తన యెదలోని వ్యథ నంతటిన్నీ ఒలకబోసుకున్నాడు.



"ఈ ప్రకారంగా ప్రతి రోజూ అతను తనదుఃఖమయ గాథను వినిపిస్తూండేవాడు. నేనూ యేదో వీలున్నంత వరకూ అతగాణ్ణి ఓదార్చేందుకు ప్రయత్నించేవాణ్ణి. కానీ యేం చేసినా మరేం లాభం లేకపోయింది. ఓనాడు, రాత్రి సుమారు పదకొండు గంటలకి నా మిత్రుడి భార్య తన ప్రాణనాథుణ్ణి వదిలిపెట్టి పరలోకానికి పయనమై పోయింది.

"నాకు మరింత విషమసమస్య వొచ్చిపడింది. నా మిత్రుడికి యెన్ని విధాలుగా ధైర్యం చెప్పినా లాభం లేకపోయింది. చచ్చిపోయిన భార్యను అంటిపెట్టుకుని, పొంగి పొరలివచ్చే వుద్వేగంతో, వ్యాకులపాటుతో వలవలా యేడుస్తూ అప్పుడతను యెన్నెన్ని మాటలన్నాడో చెప్పతరంకాదు. ఆపరానిదుఃఖంతో అతను నిజంగా పిచ్చివాడిలా మారిపోయాడంటే నమ్మండి.

అదంతా చూస్తూ, నాకూ కళ్లు చెమ్మగిల్లాయి. ఆహా! ఇంత లేతవయసులో యెంత ఘాటుప్రేమయో అనుకుని ఓ విధంగా లోపల అతగాణ్ణి మెచ్చుకున్నాను. అయినా యెంతసేపని అలా రాగాలు తీయిస్తూ వూరుకోగలం చెప్పండి. అందుకే బాగా ఆలోచించాను. వెయ్యి రాత్రులొచ్చి మీదపడ్డాసరే, యీ శవాన్ని కృణ్ణించి యే విధంగానైనా తీసుకుపోవల్సిందే. లేకపోతే అతగాణ్ణి ఆమె నుంచి విడదియ్యడంగానీ, కన్నీటి గంగా ప్రవాహాల్ని ఆపడంగానీ సాధ్యంకాదని తీర్మానించుకున్నాను.

"ఆ ఘళాన్న నేను లేచి మిత్రుణ్ణిపిలిచి "చూడు నాయనా! ఇలా బెంగపెట్టుకుని రాత్రీ పగలూ యేడిస్తే చచ్చినవాళ్లు మళ్ళీ తిరిగొస్తారా చెప్పు. నేనిప్పుడే కాస్త అలా ఊళ్ళోకి వెళ్ళొస్తాను. కొంతమంది మనుషులు కావాలిగామరి! ఒక్క గడియలో వెళ్ళి వాళ్ళని లాక్కొస్తాను. ఇక్కడే వుండు", అన్నాను.

"ఇది వినేసరికి నా మిత్రుడి యేడుపు ఎక్కడిదక్కడే మటాపంచలైంది. అతను కిక్కురుమనలేదు. అతని మొహంలో ఏదో మార్పు గోచరించింది. కొద్ది నిమిషాంక్రితం అతని మొహంలో విచారం తప్ప మరోకటేదీ కనిపించలేదు. ఇప్పుడదే మొహంపైనభయం ఆవరించుకుంది.

"గబుక్కున అతను నా రెండుచేతుల్నీ పట్టుకుని అమ్మయ్యో! మీకు పదివేల నమస్కారాలు. అంతపని చెయ్యకండి. ఇంత అర్ధరాత్రిగట్ల ఈ శవందగ్గర నన్నొంటరిగా వొదిలిపెట్టి వెళ్ళిపోకండి, బాబ్బాబూ, మీ పుణ్యమాయిరి! లేకపోతే నాగుండె లాగిపోయి నేను కూడా 'హరీ' అంటాను," అని బ్రతిమాలుకోవడం మొదలెట్టాడు.

అదిచూసి ఇహ నా విరక్తిభావం దాచుకోలేకపోయాను — "అదేవిటయ్యా అలా అంటావు. ఈమెని యేమయినాసరే వొదిలిపెట్టేందుకు కష్టమనీ, ఈమెని ఒదిలి ఒక్కగడియయినా బ్రతకలేననీ, ఈమెనెంతో ప్రేమిస్తున్నానని ఇప్పుడేగదయ్యా ఆపసోపాలు పడ్డావు. అదంతా ఇంతలోనే మాయమైపోయిందా? నేను లేకపోతే ఒక్క గడియకూడా ఈమెపక్కను ఉండలేవా?— ఇంత భయమెందుకు?" అని తెగేసి అడిగేశాను.

అప్పుడా మిత్రుడు,—"ఏం చెయ్యమంటారు మీరేచెప్పండి. ఇహ ఎవరిదారి వాళ్ళదే. నన్నొంటిగామాత్రం యిక్కడ వొదిలేసి పోదామనుకుంటున్నారేమో; అలా వీల్లేదు. నామాటకొట్టేసి మీరు వెళ్ళిపోయారంటే, మళ్ళీ మీరు తిరిగొచ్చేసరికి ఈ శవంతోబాటు నా శవంకూడా మీకంటబడుతుంది," అన్నాడు మరింత గాభరాపడుతూ.

శరత్ బాబు కాస్సేపాగి యింకా యిలా అన్నాడు: "ఇక్కడితో యీకథ అయిపోలేదు. తర్వాత రెణ్నెల్లయాక ఆ మహానుభావుడి రెండోపెళ్ళితాలూకు శుభలేఖ కూడా నాకందినట్టు బాగాగుర్తు..." ★



ద్వివాదుల సోమనాథశాస్త్రి

ఆమె కోళాయికి వెళ్లినపుడల్లా, వచ్చినపుడల్లా వాడు "అమ్మగారూ! నమస్కారం!" అనడం ఆమెకి దిగ్భ్రాంతి కలిగించింది మొదట్లో. ప్రక్క మరెవరికో చెపుతున్నాడు కాబోలు ననుకుంది గాని రోజూ యిదే వాటంకావటంచేత అనుమానించింది. అయినా తను చూస్తే యిరవై ఏళ్ళు నిండనిది అతడు చూస్తే 40 ఏళ్ళ మనిషి.

ఎందుకు చెప్మా యిలాగంటాడని అతని వైపు చూడాలని అనిపించక పోయినా యధాలాపంగా అనుకోకండా చూసేసరికి వాడు మీసాలకి రంగు రాసుకున్నట్టు, ఆ మీసాలు ఉడతతోకల్లా వున్నట్లు, మనిషి అంత మంచివాడుకానట్టు అనిపించింది ఆవిడకి. మాటాడకండా తనదారిని తాను పోతూంది, అటువయిపయినా చూడకండా.

విధవది ఆకోళాయికి అఘోరించడానికి అదొక్కటే దారాయె! తప్పదు! ఎలా? ఎవరి చాతనయినా పోయించుకుందికి ముసలి అత్తగారికి 'మడి' చెల్లదు. ఏందారి? అయినా



ఇంతలో ఏం పోయిందీ? వాడి ఉద్దేశ్యం ఏమయి వుంటుందీ...

అమ్మగారూ అంటున్నాడే! కాని ఆ అనడంలో సదుద్దేశ్యం ఉన్నట్టులేదు... అనుకోనీ-తనకేం తన మానాన్ని తను తనను కాదనుకొని పోతేసరి, నాలుగుసార్లు అనుకొని వాడే వూరుకుంటాడు అనుకుందామె.

ఇలా రోజులు గడుస్తున్నాయి. ఆ మీసాలరాయుడు రానురాను కోరచూపులు చూస్తోండడం, యీమె రాకకోసం యివతల దేవులాడడం ఎక్కువయింది. ఈమెకి ప్రాణ సంకటంగా మారింది.

ఈ విషయం భర్తతో చెప్పాలనుకుంది... కాని- "యీ పాటి దానికే ఎందుకు? మనకేం చేస్తాడేం? ... భర్తతోనే గాని తొందరపడి చెబితే. ఏమో? ఏమనుకుంటాడో. లేక- అతడితో తగువుకి దిగితే- ఇంకేమయినా వుందీ? అనవసరంగా వీధిలో పడాలి! అయినా యిలాటి విషయాలు ఏమని చెప్పాలి? చెబితే రచ్చకెక్కడం, తంటాలూ, అంతా అయేక ఋజువేదీ? వాడు దబాయిస్తే మనకే అవమానం. ఆడది ఎలా ఋజువు చేసుకోగలదూ తన నిర్దోషిత్వం? కాని పొరపాటు చేసిందంటే- దానంతటదే ఋజువయి పోతుంది.

అంతటితో అవునా? ఆ కోపాలుంచుకొని, ఒకదానికొకటేం జరుగుతుందో! వాడు మాస్తే కాడీ వెధవలా గున్నాడు. ఎటొచ్చి ఏంచేసినా, తనభర్తకి, తనకి- అక్కడ దిక్కెవ్వరు?

ఈ విధంగా ఆమె తనలో ఆలోచించుకొనే సరికి ఆమెకి- గొప్ప భయం ప్రవేశించింది- లోలోనే బాధపడసాగింది. పైకి ఎవరితో చెప్పడానికి ధైర్యం చాలలేదు.

ఒకనాడు.

ఆమె, ప్రక్కయింటివాళ్ళు కలిసి, ఎవరింటికో పేరంటానికి పోతుండగా, వాడు తిరిగి తగిలి,

"రండి...రండి.. యిలా కూర్చోండి... అలా వెళ్ళిపోతారేం...లోపలికి రండి!..." అని వెకిలినవ్వు- పోకిరీ నవ్వు- నవ్వుతూ ఆహ్వానించడం చూసి, వీళ్ళకి ముచ్చెమటలూ పోసేశాయి. కాళ్ళాడలేదు. కళ్ళు పచ్చబడి వెనక్కి తిరక్కుండా బిక్కమొహాలతో, యిళ్ళకొచ్చి పడ్డారు. ఇళ్ళలో క్షేమంగా చేరాక గుండెలు పట్టుగొని, ఒకళ్ళ మొహాలొకళ్ళు చూసుకొని "బ్రతికాం" అనుకొన్నారు-

"అవునే! ఎందుకలా అన్నాడు!"

"మన్నికాదేమో, భయపడ్డాం వుత్తినే!"

"కాకపోడం ఏమిటీ ఖచ్చితంగా మనవైపుచూసి పిలుస్తూంటేనూ? వాడికేం పోయేకాలమోను?"

"వాడు మంచివాడిలా కనబడలే... ఎప్పుడూ యింతే"

"అవునే...నన్ను చూసినా వాడలానే ఎప్పుడూ ఏదో ఒకటి అంటూంటే, నన్నొక్కర్తినే అనుకున్నా..."


"లేదమ్మా,...వాడి గుణమే అంతలాగుంది! అటువయిపు వెళ్ళడానికి భయం... తప్పదు ఖర్మ!"

"ఇలా వూరుకుంటే లాభంలేదు. అందరితోనూ ఒక్కలాగే వున్నాడు. ఇవాళ యిదయింది రేపు మరోటవుతుంది"

"ఏంచేస్తాం! వాడికి మనయీడుగల ఆడపిల్లలున్నారుకదా? వెధవకి! బుద్ధివుండక్కర్లా?"

"ఇలా పలకరించడం, ఎవరికంటయినా





★ అబద్ధంలో నిజం ★

పడితే—వీడికీ దానికీ, ఏ సంబంధం లేక పోతే, అంత ధైర్యంగా ఎలా పలకరించ గలడూ! అని" అనుకుంటారు,...ఆతర్వాత లేనిపోనివన్నీ వచ్చి, యిళ్ళదాకా తెలిసి ప్రాణంమీదికి వస్తుంది."

"అయితే ఏంచేద్దాం! ఏంచేయగలం?"

"—మొహంముందే—ఏమిటి సంగతి? నీ మనసులోకి ఏమనుకున్నావు! మర్యాదగా వుండు—లేకపోతే—మావాళ్ళకు చెబుతాం!"అని చెప్పుదీసి కొట్టినట్టు అడిగేద్దాం! అక్కడితో కుదురుతుంది!"

"అమ్మయ్యో! ఆదుర్మార్గుడితో మాట్లాడకే! అలామాటాడితే, అలుసయిపోతాం—అంచేత చల్లగా వాడిపెళ్లాంతో యీ సంగతి చెప్పి, నీ మొగుణ్ణి అగుపులో పెట్టు. లేకపోతే మొగాళ్ళవరకూ వెళుతుంది...అని చెబుతేనో!"

"అదోమో సరు బాగానేవుంది..."

"లేకపోతే మనవాళ్ళతోనే చెబుదాం!"

"వద్దొద్దు. యిల్లాంటివిగాని మొగాళ్లకి తెలిస్తే కొట్టుకోడంవరకూ వచ్చి, నానా అల్లరీఅవుతుంది. యీమాత్రం దాన్ని గోళ్లతో ఆపాలిగాని గొడ్డలితోనా!.."

"అంతగా ముదిరితే అప్పుడెలాగూ తప్పదు."

ఈరకంగా తలోవిధంగా అనుకొని, వాడి దృష్టిలో పడింది. తనొక్కర్తే కాక మిగత వారుకూడ వున్నారని కొస్త ధైర్యం పడ్డారు ఒక్కొక్కరు తమలో. కాని యిది ఎంతవరకు వెళుతుందో అని బెంగపడుతూనే వున్నారు...

'ఆమెకు' మాత్రం ఆదినం నిద్రపట్టలేదు, తిండి సహించలేదు; మనసులో యుద్ధం ప్రారంభం అయింది: ఏమంటే ఎన్నాళ్ళనుండో, భర్తతో యీ విషయం చెప్పాలనే ఆత్రుత ఆమెలోవుంది. ఇన్నాళ్ళవరకు, ఎంతో నిర్బంధం మీద అణిచి పెట్టుకుంది, హృదయం బరువెక్కిపోయి. ఆఖరికి ఏడ్చేసింది. ఉండలేక భర్తతో చెప్పే ధైర్యం చాలక అత్తగారితో చెప్పేసింది. అత్తగారు ఆలోచించి, కొడుకుతో యింత చిన్న విషయం చెప్పనవసరం లేదని సలహా యిచ్చింది. అక్కడనుండి కోడలిని కొళాయి దగ్గరికి పంపడం మాని, అతి కష్టంమీద తనే వెళుతూ వస్తుండేది. కాని ఎన్నాళ్ళు అలా తేగలదు? శక్తిలేదు. అంచేత, మళ్ళీ ఆమె వెళ్ళక తప్పలేదు.

కొన్నాళ్ళు ఆమె అటు వెళ్ళకపోయేసరికి మనవాడు నిరాశచెంది, ఊరుకున్నాడు. కాని అకస్మాత్తుగా తిరిగి యీమె దర్శనం అయేసరికి, వెకిలి చేష్టలు ప్రారంభించేడు...

ఇన్నాళ్ళు వీడు కనబడకపోడం నించి ఆమెకి గుండె దిట్టపడింది. గాని తిరిగి ఆ వాసన తగిలేసరికి, పిడుగునెత్తిమీద పడ్డటయి చికాకుగా వెళ్ళిపోయింది, మళ్ళీ ఆమెలో దిగులు, బెంగ, ఎక్కువైనాయి. తిరిగి మొగుడితో చెప్పడమా, వద్దా అని తర్కం ప్రవేశించింది, చెబితే, పర్యవసానం ఏమని ఒక బెంగ. చెప్పక వూరుకుంటె ఏది ఎలా వచ్చినా, తెలిసేక యింతవరకు ఎవరితోనూ ఎందుకు చెప్పలేదు? అని అంటారేమో...

సహనం, ఓర్పు అవసరమే గాని, అది చేటు తెచ్చే స్థితికి వచ్చేవరకూ ఉపేక్షిస్తే, కొంప ముల్గుతుంది. విషయాన్ని బట్టి, పరిస్థితిని, మనుష్యల్ని, వాతావరణాన్ని బట్టి అది వుండాలి. తప్పు చేసినదానికయితే భయంగాని, తనకేం? పౌరుషం పడి, యిలాటి స్వల్ప విషయం ఎత్తి, అనుమానం లేని తన భర్తకి అనుమానం కలిగించడం దేనికీ అని సందేహిస్తూంది.

మరోనాటి సంఘటన—

ఆమె కొళాయినుండి నీళ్లు తెస్తూంది. చంకలో బిందె పెట్టుకొని సూర్యుని లేత ఎండ వెలుగుల్లో, ఆమెను చూస్తోంటె ఏ అజంతా కన్యో నడిచి వస్తున్నట్టుంది. వస్తూ వస్తూ, యీ హోల్లు దగ్గరికి రాగానే, మన మీసాలరాయుడు అతివినయంగా వచ్చి—

"ఆ బిందెనీళ్లు కొస్తదింపుకొని మరీ వెళ్ళరాదూ? మరీ అలసినట్టున్నావు, దింపనా?" అని అన్నాడు.

అంత అమర్యాదగా అంటున్నవాడిని చూడగానే ఆమెకి అసహ్యంవేసింది ఇంక సహించలేకపోయింది. బాగా బుద్ధి చెప్ప దలచుకొని, ఒక్కసారిగా వెనక్కి తిరిగి, వాడిని ఉద్దేశించి "ఛీ-పో—నాతో మాటలేమిటి నీకు? ఎంగుకలా పలకరిస్తావు! బుద్ధి లేదూ! ఈసారి నావోలెత్తావా మర్యాద దక్కదు" అని అనేసి, గబగబా వెళ్ళిపోతూ, దూరంగా వస్తున్న తన భర్తని చూసి గతుక్కుమంది. తన భర్త చూశాడా? చూసేవుంటాడు. ఏమనుకున్నాడో? రోజూ ముఖం వంచుకుపోతున్నది. ఈనాడే ఎందుకు వాడికి జవాబు చెప్పాలి! ఆ చెప్పడం తన భర్త దూరంనించి చూసి ఏం మాట్లాడేనని అనుకున్నాడో? అనుమానిస్తాడో ఏమో? ఏమిటీ ఖర్మ!"

అని ఆ బెంగలో గాభరాలో, బిందె క్రింద పడిపోగా, వళ్ళంతా బురద తుళ్ళి పాడయింది; అక్కడనుండి చైతన్యం లేకుండా బిందె పట్టుకు, గబగబా యింటికి వచ్చేసి, మంచంమీదపడి ఏడ్వడం మొదలెట్టింది; మామూలుగా అయితే ఏమోగాని ఆమె ఆరుమాసాల కడుపుతోవుంది...

భర్తవస్తే జరిగిందంతా యింక దాచకండా చెప్పేసి క్షమించ మందామని అనుకుంది; కానీ భర్త అంత వేగిరం రాలేదు. ఆమెకి మరింత భయమైంది.

చాలా సేపయినాక భర్తవచ్చేడుగానీ, మామూలుగానే వున్నాడు, ఆమె నేమీ అనలేదు, అనుమానించినట్టయినా లేదు; అతనివైఖరి చూసేక ఆమెకి కొంచెం ధైర్యం కలిగింది బహుశా ఆయన చూడలేదేమో అని అనుకుంది.

చూస్తేమాత్రం ఏం? తనేం తప్పుచేసిందా? నిజం చెబుతుంది - దాచవలసిన ఖర్మ తనకేం? అప్పుడే అన్నీ బయటకొచ్చి, యీ లోలోపల కుళ్ళడం, తప్పుతుంది అని అనుకుంది. అయినా, అనవసరంగా, నిర్మలమయిన మనసు నెందుకు పాడుచేయడం? అంతా తన భయమేగాని, ఏం జరిగింది గనక అంత చెప్పే పాటి! అని తిరిగి ఆ వూసు ఎత్తకండా గుట్టుగా వూరుకుంది.

ఇలాటి పొరపాట్లే ఆడవాళ్లు చేస్తూంటూరు అమాయకంగా—

ఆమె గ్రహపాటో ఏమిటోగాని—ఆ మీసాల రాయుడు యీమెనిలా పలకరించడం కొందరి 'నారదుల' కంట పడనే పడింది; గుసగుస లెక్కువయి, చిలవలై పలవలై అన్నీ కలిసి మరోలా తయారయి, "ఆమెకి" కళంకం, తప్పలేదు. దానికితోడు, యీమెకి ఆగో నెల అవడం, మరీ-అనుమానానికి అనువయింది. చాటుగా అనుకొనే వాళ్ళు వినీ వినబడనట్టు అనడం, తర్వాత బహిరంగంగా చెప్పుకోడం, మొదలైంది.

"ఆ మీసాల రాయుడికీ, యీమెకీ, సంబంధం వున్నట్టు అపోహ ప్రసారాలు ఆరంభించేయి అందులో ఆశ్చర్యం ఏమిటంటే పూర్వం తనతో సహా పరాభవింపబడ్డ యిరుగుపొరుగు ఆడవాళ్లే, తెలిసివుండీ, బుగ్గలు సొట్లు పెట్టుగుంటున్నారంటే - యింకేముంది?

అయ్యో! ఎలా తిరగ్గలుస్తూందే! ఆ పాపం, మోసుగుంటూ నలుగుర్లోనూ ఏమీ ఎరగనట్టు-"

"అయినా అంగుకే అంటారు! 'బిడ్డ చాటు కంపు మొగుడు చాటు రంకు' అని అన్నీ చెల్లుతాయి, ఏం కాలం వచ్చిందమ్మా!"

"ఏ నాడో అనుకోలేదటె - వాడికీ దీనికీ వుందని! అదేగాని మంచిదయితే ఏనాడో పళ్లు రాల గొట్టించి, బుద్ధి చెప్పించి వుండును!"

"అయ్యో! నే చూస్తే నే....వాళ్ల పకపకలూ, అవీని—రోజూ ఏవో ఒకటి పాట్లాలు కొళాయికి రానూ పోనూ అంది

స్తూనే వుంటాడు.... ”

“ దాని మొగుడికి తెలియదంటావా ?”

“ తెలీకేం వాడొత్తి చవటగాక పోతే, దాన్ని నరికి పారెయ్యాక, యిలా వూరుకుంటాడా ?”

ఈ రకంగా – ఆమె నలుగురిలోనూ తలెత్తి తిరగలేనట్టుగా, దుమారం, దుష్ప్రచారం, ఆ వీధిలో లేగింది.– ఇంక ఆమె, కంటికీ, మింటికీ, ఏడుస్తూ యింటినుంచి పైకి రాలేక ఎలాగయినా, యీ దుర్గతినుండి తప్పించమని, భగవంతుణ్ణి ప్రార్థించడంతప్ప యింకేం చేయలేక పోయింది.

ఇది యిలా వుండగా, ఆమెకి, భర్త ప్రవర్తన వింతగా తోచింది. ఇంత గగ్గోలెత్తిపోతున్నా ఆయనకు తెలియకుండా వుంటుందా ? మరి తెలిస్తే ఏమీ వులకడు– పలకడు–, యింట్లో ఏమీ ఎవరినీ అనడు. కనీసం,అడగనయినా అడగడు; అనుమానించినట్టయినా అవుపడడు. ఏమిటీ మన స్తత్వం? ఏమని అనుకోడం ?...

కాని.. అంత నిశ్చలంగా, ఆమె మాత్రం వుండలేక పోయింది, రానురాను క్షీణించి పోతూంది; ఉత్సాహం చచ్చింది. మంచం ఎక్కడమే తరవాయి.

ఏం చెప్పగలదు మొగుడితో. ఏంచెప్పి, తన మనోవ్యాధిని మాన్పుకోగలదు ? సరి అయిన సమయంలో–అవకాశం దొరికినపుడు, చెప్పడం మాని–చేయిదాటాక, చెప్పి ఏం లాభం ? చెవితేమాత్రం వింటాడా ? అందరి మాటలూ విని, “యింక ఏం అంటే ఏం లాభం ” అని వూరుకున్నాడేమో?...ఛీ యింతకన్న భర్తేనయం–అని తలపోస్తూంది.

కాని ఎందుకు చావాలి ? తాను చేసిన పాపం ఏమిటి ?...భర్తే తనమీదనున్న యీ ఘోరాపవాదం, అలాగే వుండిపోదా !... ఏం జరిగినాసరే.. యిది అన్యాయమని–తను అమాయకురాలని, అందరికీ నిరూపించాలి... ఎలా ? దానికి దైవమే సహాయపడాలి ! అంతే. తనకేం స్వతంత్రంవుంది గనుక ఏమయినా చేయగలదు? ఒకరిచాటున బ్రతికే వాళ్ళకి యింకేం ఆధారం ?

ఒకనాడు తలవనితలంపుగా–తను యింటికి ఆ మీసాలరాయుడి పెళ్ళాం వచ్చేసరికి, ఆమెకి, ఆశ్చర్యం, మహాకోపం కలిగింది. ఒళ్ళు మండుతున్నా మర్యాదగానే ఆహ్వానించింది. కాని...ఆవిడ ఎలావచ్చిందీ, వచ్చీరావడంతోనే, జ్వాలలా లేచింది. వూరంత నోరుపెట్టి–అభినయంచేస్తూ...

“ఇదేమన్నా...బావుందా ? మేం ఎవరమనుకున్నారు, మీ యింట్లో ఆడపిల్లలేరా ? మీ ఆయనకి అప్పచెల్లెళ్ళులేరా ? ఆయనకొచ్చిన ఏళ్లు ఎవళ్ళకొచ్చేయి, ఏమో మర్యాదగలవాళ్ళనుకున్నాం. మా వంశం,

(53–వ పేజీ చూడండి)

★ అనుబంధాలు ★

వేదవతీదేవి

'ఆడపిల'
'ఆడపిల్లే!...'
'ఆడపిల్లా?...'
ఆలపిల్లా!...'

పుట్టి భూమిమీద పడుతూనే నేను అందుకున్న స్వాగత వాక్యాలు ఇవిట. కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరుగుతూ ఉండగా, ముఖం ఎవరికీ కనిపించకుండా అటువేపు తిప్పుకు కూర్చున్నాను.

పదమూడు సంవత్సరాలనాటి మాట ఎందుకో వచ్చి అమ్మ ఆనాటి కథలు చెపుతూ ఉన్నది.

అత్తారింట్లో వున్న పెద్దక్క మినహాయించి పట్నంలో చదువుకుంటున్న అన్నయ్య మినహాయించి-అక్కడ చిన్నక్కా, నేనూ, పక్కింటి పిన్నిగారూ ఉన్నాము.

అమ్మ అయితే పురిట్లో పనికందుకు ఒక రోజంతా ముఖమైనా చూడకుండా అటు వేపు తిరిగి పడుకున్నదట! తనతో ఆడుకుందుకు మరొక మగపిల వాడు కాకుండా పనికి మాలిన ఆడపిల్లను కలిగినందుకు అన్నయ్యకు కోపంట! నేను మగపిల్లవాణ్ణి అయిఉంటే కలిగే లాభాలూ, ఆడపిల్లనయినందువల్ల కలిగిన నష్టాలూ ఆట్టే తెలియకపోయినా, నాలుగేళ్ల చిన్నక్కకూడా 'ఆలపిల్లా...' అంటూ అందరితోపాటు తన అసంతృప్తిని కూడా వెలిబుచ్చి ఊరుకుందిట!

పదిహేనేళ్ళ ఆడపిల్లల ఉబలాటంతో, ఉత్సాహంతో నన్ను చేతుల్లోకి తీసుకుని ఆడించి, లాలించి నేను ఆడపిల్లనైనందుకు తిట్టకుండా మురిసిపడింది పెద్దక్క.

నాకు నాలుగేళ్లు వచ్చేవరకూ, తాను కాపరానికి వెళ్ళేవరకూ, నన్ను ఆడించినా, నీళ్ళుపోసినా, అన్నం తినిపించినా, అన్నిటికీ తానే అయి ఉబలాటంతో నా సంరక్షణ చేసేదిట...అందుకే నేమో నాకు పెద్దక్కపైన భయభక్తులూ గౌరవమూ మెండు.

నా పసితనంలోని నే నెరుగని ఈ ముచ్చటలు అమ్మ చెప్పుతుండగా విని నాలో చిత్రమైన భావాలు చెలరేగాయి. గుండెలో చెప్పలేని సంక్షోభం అలుముకుంటుండగా పెదవి కొరుక్కుంటూ కూర్చున్నాను.

ఇందుకే కాబోలు చిన్నక్క అస్తమానూ నాతో పోట్లాడుతుంది. అన్నయ్య నాతో మాట్లాడటమే తన హోదాకి లోపమన్నట్లుగా అదో మోస్తరుగా ఉంటాడు. అమ్మ సరేసరి, చిన్నక్క చేయనన్న పనులన్నీ నాకే వప్పజెపుతుంది. ఆమెకు అసలే ఇష్టంలేదుగా నేను ఆడపిల్లనై పుట్టటం!

మంచంమీద కూర్చుని మహాప్రజ్ఞావంతురాలిని నేనే నన్నట్లు పేపరు పేజీలు తిరగవేసే చిన్నక్కని చూచేసరికి నాకు ఈర్ష్య ముంచుకు వచ్చింది. కళ్ళనిండా నిండుకుపోయిన కన్నీళ్ళను ఎవరూ చూడకుండా కొనగోటితో చిమ్మివేసి అన్నాను.

'చిన్నక్క పుట్టినప్పుడుకూడా అందరికీ ఇట్లాగే కోపం వచ్చిందా అమ్మా?'

ఉహూ, రాలేదుట! అన్నయ్య తరవాత చాలా సంవత్సరాలకు పుట్టటం వలనా, రెండవ ఆడపిల్లే అయినందువలనా సంతోషపడి- పెపెమ్మ చాలా గారాబంగా పెంచేరుట! కాగా, తాను ఆడింది ఆటా, పాడింది పాటాగా- ఆ నాటినుంచి ఈ నాటి వరకూ చెల్లించుకుంటూఉంది చిన్నక్క.

పేపరులోంచి ముసిముసిగా నవ్వుకొంటు చిన్నక్క తల పైకెత్తి నావంక చూచింది. తానక్కడికి ఏదో ఘనతవహించినట్లు! ఈ సారి నాకు కళ్ళలో నీళ్ళు తిరగటంతో పాటు వళ్ళుకూడా మండుకొచ్చింది.

అవును. అంత గారాబంగా పెంచబట్టే చిన్నక్కకు మకురుతనం అబ్బింది. ఏపనీ చేయదుకదా! తను కావాలన్న వస్తువు కానీ, చీరలేకానీ, ఎంత ఇబ్బందిపడిఅయినా కొని తీరవలసిందే. పైగా, ఆమెకు జగడం పైన మక్కువ యెక్కువ. నాకలం తీశావనీ, నా పుస్తకాలు ఎందుకు సర్దావనీ గిల్లికజ్జాలు పెట్టుకుంటుంది.

నోరుపెట్టుకు జయించే ఈ చిన్నక్క ముందు నే నెంత? బ్రహ్మాస్త్రంముందు పిచ్చుకవంటి దాననంటే సామ్యం బాగుంటుందేమో! ఈ మెత్తని స్వభావం నాకు ఆట్టే లాభాలు తెచ్చిపెట్టలేకపోయినా, చిన్నక్కముందు నన్ను దద్దమ్మను మాత్రం చేసి ఊరుకుంది.

నా స్వభావం మృదువైనదే కావచ్చును. కాని నేను ఆ యింట్లోకి అవాంఛనీయంగా వచ్చానన్న సత్యం తెలిసినప్పుడు-నా హృదయం ఒక వికృతమైన రోషంతో- అది ఉడుకుమోతుతనమే కానివ్వండి- కోపావేశమే కానివ్వండి- జలజలా పొంగిపొరలిన మాట మాత్రం నిజం. పైగా చిన్నక్క ఒలకపోస్తున్న చిరునవ్వులు నా కోపాగ్నికి ఆజ్యమే అయినాయి.

'నేను పుట్టడం అయితే ఎవరికీ ఇష్టం లేదన్నమాట! అందుకే నేనంటే అందరికీ ఇంత కోపం!'...నాకు తెలియకుండానే మాటలు ఉద్రేకంతో వచ్చాయి.

అమ్మ వికాలున నవ్వింది. కోపావేశం ప్రస్ఫుటంగా నా ముఖంలో కనిపించింది కాబోలును.

'అలా కందగడ్డ అయినావేమే, మగపిల్లవాడు కలగలేదని ఒకటి రెండు రోజులు నిరాశపడామే అనుకో, అంతమాత్రంచేత ఎప్పుడూ ని మీద కోపంగా, కసిగా ఉంటామూ! ఏమి నిరాశపడ్డా, ఆ ఒకటి రెండురోజులే, మళ్లా మూడవ రోజునుంచీ బిడ్డమీద సహజమైన మమకారం ఎక్కడకు పోతుందీ? ఎక్కడ క్రిందనడిస్తే అరిగిపోతావో, కందిపోతావో అంటూ నే పెంచాం' అన్నది.

కాని అమ్మచెప్పిన ఈ మాటలు నన్ను అలరించలేదు క్రిందనడిస్తే కందిపోతావన్నట్లు నన్ను పెంచితే అమ్మ నాకు పనులెందుకు చెపుతుంది? అది చిన్నక్కకన్న నన్ను చిన్నచూపు చూడటం కాదా? పెద్దక్క ముందు పుట్టినపిల్ల అనీ, అన్నయ్య మగపిల్లవాడనీ, చిన్నక్క చాలా రోజులకు పుట్టిన రెండవ ఆడపిల్ల అనీ—వాళ్లమీద

ఉన్న ప్రేమా, వాత్సల్యమూ—అక్కర లేని ఆడపిల్లను నా పైన ఎట్లా ఉంటాయి?.. నా ఆలోచన ఈ రీతిగా తీగవలె సాగింది.

పెద్దక్క తరవాత నా పైన కోపం లేనిది ఒక్క నాన్నగారికే. ఆయన వేదాంతి. నేను పుట్టినప్పుడు అందరికి మల్లే ఆయన నన్ను నిరసించనూలేదు ఆతర్వాత ఆయన నన్ను ఏనాడూ కసురుకోనూ లేదు.

ఈభావం అతిక్రమమైనదో కాదో నాకు తెలియదు కాని-నాలో గాఢంగా నాటుకు పోవటానికి ఎక్కువకాలం పట్టలేదు. పరిపక్వత పొందని పసరుపిందెకు తీయదనం లేకపోయినా వగరుతనం ఎందుకు కలగాలి? వయసుదోషం కూడా ఇంచుమించు అటు వంటిదే. ఇది క్రమమైనదనీ ఇది ఉచితమనీ పదమూడేళ్ల ప్రాయంలో ఉన్న నాకు తెలియనిమాట నిజం. అందరిపైనా తెచ్చి పెట్టుకున్న ఈ నిరసనభావం బహుశా పసరుకాయలోని వగరుతనం వంటిదే కావచ్చును.

నాకు అమ్మపైన కోపంవచ్చింది. చిన్నక్క పైన ఈసుకలిగింది. కళ్ళు ఇంతింతలు చేసు కుని నా పైన మావాళ్లకు ఉన్న అసంతృప్తిని సంతృప్తిగా వింటున్న పక్కింటి పిన్నిగారి పైన కోపం తారాజువ్వలా వచ్చింది. వీటన్నిటిమధ్యా హృదయంలో ఏదో మూల లోంచి దుఃఖం గుబగుబలాడుతూ ముంచుకు వచ్చింది. అమ్మముందు ముఖ్యంగా చిన్నక్కముందు పక్కింటి పిన్నిగారి ముందు నా చేలతనం బయటపడటం ఇష్టం లేక ఒక్క విసురున అక్కడనుంచి లేచి ఇవతలకు వచ్చిపడ్డాను.

రాగ విరాగాలతో ఒక విచిత్ర భావా వేగంతో నాహృదయం ఊగి పోయింది. నేను ఈఇంట్లో అందరూ ఒకటి నేనొక్క త్తినీ ఒకటి.

నా భావానికి అనుగుణంగా నాప్రవర్తన కూడ క్రమంగా మారింది. నన్ను నేను వెలి వేసుకున్నట్లు ఒక నిర్ణీతపరిధిలోకి దాచు కున్నాను. నా చుట్టూ నేను గీచుకున్న గీటు రాయి లోపలకు ఎవరూ చొరలేకపోయి నారు. ఈ సంకుచిత పరిధిని దాటి నేనూ బయటకు తొంగి చూడలేకపోయినాను.

* * *

కానీ, ఎట్టి కావేషము కానీ, కాలగతిని అధిగమించగల శక్తివంతము కాదని నాకు ఆ తర్వాత కొంతకాలానికి గాని తెలిసిరాలేదు. నా దృష్టిలో ఇంట్లో ఉన్న శత్రువు లందరి మధ్యా నన్ను నేను సంరక్షించుకోవలసిన ఆవశ్యకత నాకు ఎక్కువకాలం ఉండలేదు.

మరొక ఏడాదికి చిన్నక్క వివాహమై వెళ్ళిపోయింది. ఆమె వెళుతూ ఉన్నప్పు డైతే, నాప్రత్యర్థి ఎవరో రంగంమీదనుంచి తప్పుకుపోయినట్లు మనసు తేలిక పడింది.

★ అనుబంధాలు ★

కాని చిత్రం. ఇంతవరకూ కళ్ళెంలేని గుర్రంలా పరుగుతీసిన నామనస్సు ఒక్కసారి స్తంభించినట్లు స్తబ్ధమై నిలచింది!

ఆమె వెళ్ళిన కొద్దిరోజులకే, ఆమె లేని ఇల్లు చిన్నబోయినట్లు ఏదో వెలితిగా తోచసాగింది. అది సాహచర్య దోషమేనేమో తెలియదు కాని, ఒకసారి నేను అతిగా నిరసించిన ఆమె కసుర్లూ, విసుర్లూ - లేకపోవటంకూడ ఒక లోపంగానే కనిపించసాగింది. సాయంసమయపు పశ్చిమాకాశంలా నా మనస్సు ఇన్ని రకాలుగా మారటం నాకే ఆశ్చర్యం వేసింది.

ఇకపోతే, ఇంకా పట్నంలో చదువుతో కుస్తీపడుతున్న అన్నయ్యా మినహాయించి అమ్మా, నేనూ ఒకరికొకరు మిగిలిపోయాము. తత్ఫలితంగా రోజురోజుకూ మేమిద్దరమూ ఒకరికొకరమూ అత్యంత సన్నిహితులమూ, స్నేహితులమూ అయినాము.

ఇప్పటి నామనఃస్థితి ప్రకారం ఆలోచిస్తే ఏ తల్లికైనా అంతరంగికులము కావాలని ఉంటే, ఆ తల్లికి కడసారి ఆడపిల్ల అయి పుట్టడం కన్నా గత్యంతరంలేదు! దూరాన ఉన్న అక్కయ్యలను నాలో చూచి సంతృప్తిపడేది అమ్మ. కాగా అక్కరలేని ఆడపిల్లను అనుకొన్న నేనే ఆమె మనుగడకు ఆధారమైనాను. అట్లే ఆమె నాకు ఏడుగడ అయినది.

చిరుపిందెలోని వగరుతనం ఎప్పుడు, ఏ క్షణాన ఎట్లా వదలిపోతుందో సృష్టికర్తకు తప్ప తెలియదు. నాలోని కార్పణ్యకావేశాలు ఏ విధంగా, ఏ ముహూర్తాన వదలిపోయినాయో నాకు తెలియదు కాని, నా చుట్టూ కట్టు దిట్టము చేసుకున్న సంకుచిత భావపటలి - దివ్యప్రభాద్యుతులకు వెలిచి పారిపోతున్న నల్లని చీకట్లవలె - విచ్చిపోవటం ఆరోజులలో జరిగింది.

సంధ్యాసమయం దాటిపోయి మసక చీకట్లు క్రమ్ముకొంటుండగా ఆవేళ స్కూలు నుంచి అలసటగా వచ్చి ఇంట్లో అడుగు పెడుగు పెడుతున్నాను. పక్కింటి పిన్నిగారితోనే కామోసు అమ్మ అంటున్నది.

‘ఈపిల్ల ఈవేళ ఇంత ఆలశ్యమైనా ఎందుకురాలేదో తోచటం లేదమ్మా!’ అని.

‘స్కూలులో ఏమీటింగో, టీపార్టీయో అయి ఉంటుందిలెండి. ఉత్తినే గాభరా పడుతున్నారు.’ పక్కింటి పిన్నిగారిస్వరం.

‘ఏమో తల్లీ, ఇప్పుడిదే నాకు పసిపిల్ల అయిపోయింది. క్షణం అదిలేకపోతే ఏమీ తోచదు. ఈ పసిపిల్లకూడా పెద్దవాళ్ళకు మల్లే నన్ను వదిలిపెట్టిపోతే...’ అంతే అమ్మకంఠం గద్గదమై మరేమీ మాట్లాడలేకపోయింది.

వాకిట్లో నించుని వింటున్న నా గొంతుక నిండా ఏదో నిండుకు వచ్చింది. ఏదో ఆర్ద్రత, ఏదో అనుబంధం-నన్ను నిలువునా ముంచివేసి పరిపూతం చేసినట్లయింది.

నేను చేసిన చిన్నతప్పుకైనా అమ్మనన్ను దండించింది. నాచేత పనులుకూడా చేయించింది, అది నా శ్రేయస్సుకోసం చేసిన పని కాని ఆమెకు నాపైన శత్రుత్వం ఉన్నదని అనుకోవటం ఎంతభ్రమ! నాలో సరళ స్వభావంకన్న పరుషత్వం ఒకపాలు ఎక్కువ ఉంది. అందుకే అమ్మనూ, చిన్నక్కనూ ఇన్నాళ్లు ద్వేషించాను. ఆడపిల్లలకు ఇంతపరుషత్వంకూడదుసుమా! అమ్మను ఈ అమ్మను—అక్కయ్యలకు మల్లే వదిలిపెట్టి నేను ఎక్కడికీ వెళ్ళనుగాక వెళ్లను-అని నిశ్చయానికి వచ్చాను.

కాలచక్రం గిర్రున తిరుగుతూ నన్ను సంస్కరించినట్లే చిన్నక్కనుకూడా అద్భుతంగా మార్చివేసింది. ఇప్పుడు చుట్టపుచూపుగా అప్పుడప్పుడు వచ్చే చిన్నక్కకు మన్ననా, మర్యాదా అబ్బినాయి! ఆమె ఇదివరకటిమల్లే నాతో గిల్లికజ్జాలు పెట్టుకోవటం లేదు సరికదా, ఎంతో పెద్దమనిషి తరహాగా మాట్లాడుతూ తనముందు నన్ను ఒక్క పసిపిల్లనుగా చేసింది!

ఈ చిన్నక్కా, నేనూ ఈ ఇంట్లోనే పుట్టి పెరిగాము. కాని ఆమె ఇప్పుడు మరొక ఇంటి సొత్తయిపోయింది. ఒకప్పోట

(62-వ పేజీ చూడండి)

రసాభాసం

మార్చి ఏడో తారీఖు. ఇంక పెద్దపరీక్షలు పదిరోజులున్నాయి. ప్రస్తుతం 'ప్రిపరేషను' సెలవులు—

యూనివర్సిటీ హాస్టల్లో ఒకగదిలో ఒంటరిగా రెండుజాములరాత్రి గుండెల మీద పుస్తకం పరుచుకుని రసప్రకరణం చర్వణం చేస్తూ చరమావస్థలో ప్రవేశించిన ఒక ఫైనలియర్ తెలుగానర్సు విద్యార్థినోటినుండి హఠాత్తుగా వెలువడిన వాఙ్మూలమిది:—

'ఏకత్రైవానురాగశ్చేత్ తిర్యఙ్మ్లేచ్ఛ
గతోపివా
యోషితో బహుసక్తిశ్చేత్ రసా
భాసస్త్రిధామతః॥'

ఆ సమాధ్యవస్థలోనే ఎవరో అతన్ని 'అర్థరాత్రి ఏమిటయ్యా యిలా పేలుతున్నావు?' అని ప్రశ్నించినట్లైంది—

'ఇదాఅండీ — రసాభాస లక్షణం!' అన్నాడు గంగాధరం.

'ఏమిటి దానర్థం?'

'అవధరింపుడు. నాయికా నాయకుల్లో అనురాగం ఏ ఒక్కరికి మాత్రమేవున్నా, శృంగారాదులు జంతువుల పరంగాగాని మ్లేచ్ఛుల పరంగాగాని వర్ణించబడినా, ఒక యువతి బహుగ్రంథ పారాయణచేసినా అంటే బహునాయకపరాయణ అయినా ఈ మూడు సందర్భాల్లోనూ దాన్ని రసాభాసమంటారు?'

'ఒకయువతి బహునాయక పరాయణ అయితే రసాభాస మన్నావు. మరి ద్రౌపది మాటేమిటి?'

'అవిడ సంగతి యిందుల కపవాదంబు (ఎక్సెప్షన్). ఆమెకొక పూర్వజన్మ సమయం (కన్సెషన్)వుంది. దానికంతా భారతమంత చారిత్రక పూర్వరంగం వుందిలెండి. అదీగాక ఆమె పంచపాండవులనూ అగ్నిసాక్షిగా పెళ్ళాడింది. "అనౌచిత్య ప్రవృత్తిత్వేతు ఆభాసో రసభావయోః" అని మరో సూత్రంవుంది. అనగా రసభావములనుచితంగా ప్రవర్తిల్లితే అవి తదాభాసములు మాత్రమే అవుతాయి. అనౌచిత్యమంటే లోకమర్యాదాతిక్రమణం అన్నారు పెద్దలు. బహుభర్తృత్వం అనే ఆచారం ఇప్పటికీ కొన్ని దేశాల్లోవుంది. అప్పుడూ అది ద్రౌపది పుట్టిన పాంచాలదేశంలో వుండేదికాబోలు! అంచేత అది లోకమర్యాదాతిక్రమణం కాదు—అనగా అనుచితంబు కాదు—అనగా రసాభాసంబు కాదని తాత్పర్యంబు' అని ఒక్క బిగినిపారం అప్పచెప్పినట్లు చెప్పాడు గంగాధరం.

యస్వీ జోగారావు

'ఇంతేనటోయ్. మరిలేవూ మార్గాంతరాలు ఆ విషయాన్ని సమర్థించడానికి?'

'లేకేమండి. శాస్త్రాల్ని ఎప్పుడూ దేశకాల పాత్రలనుబట్టి సమన్వయం చేసుకోవాలని శాస్త్రకారుడే చెప్పాడు'

'మరింకేం. కాని ఈ విజ్ఞానమర్మం, ఈ ధర్మసూక్ష్మం నీతోటి వాళ్ళం దరికీ చెప్పి పుణ్యం కట్టుకుని తరింపజెయ్యొద్దూ మరి నీలాంటివాడు!'

'ఆపుణ్యం నేను కట్టుకోలేదన్నమాట గాని, చాలామంది తరిస్తూనే వున్నారులెండి యథాశక్తి స్వయం పాకంగా.'

'మరి యోషితో బహుసక్తిశ్చేద్రసాభాసః' అన్నావుకదా—ఒక యువతికి కట్టుకొన్న భర్తమీదతప్ప మరొకాయనమీద ఒక్కగానొక్క ఆయనమీదే సక్తివుందనుకో. మరి అప్పుడేమంటావు?'

'అబ్బె మహ తెలివిగానే అడిగారుగానండి మరి శాస్త్రకారు డేమన్నాడో తెలుపాండీ—అది ఏకమాత్రసక్తి ఉభయతారకమూ అయినా ఉపనాయకరతి రసాభాసమే అవుతుందన్నాడు. ఆ సూత్రంచేత మీవాదం పరాస్తమవుతుంది. ఉదాహరణకు కావలిస్తే కేస్‌లా, ప్రొసీజరుకోడ్ కోట్ చెయ్యమంటే చేస్తాను'

'వద్దులే. అయితే ఆమాటే మరోలా అడుగుతాను. ఈసారి మీ శాస్త్రకారుడి చెవికోరకుండా సూటిగా సమాధానం చెబుతావా?'

'చిత్తం అడగండి'

'ఆ యువతికి చిన్నప్పుడే ఆమె యిష్టానిష్టాలతో ప్రమేయం లేకుండానే పెద్దలు బలవంతంగా ఒక కునికిష్టికురూపి ముసలా

★ రసాభాసం ★

డితో పెళ్ళి చేసేశారనుకో. ఆవిడ కొతని మీద ప్రేమ కలగలేదు. ఎలా వుంటుంది చెప్పు! అది రమ్మంటే వచ్చేదా? పొమ్మంటే పోయేదా? ఆవిడ తనకు తగిన ఒక యువకుడిని హృదయపూర్వకంగా నిష్కల్మషంగా ప్రేమించిందనుకో. పోనీ నీక ఎంత తెలుగానర్సు కుర్రాడివైనా ఉత్స్వ నవయువకుడివి గదా. వితంతు పునర్వివాహం ఒక సంస్కరణ అని ఒప్పుకుంటావు గదా. మరి ఒక బాల వితంతువు ఒక అబ్బాయిని ప్రేమించిందనుకో. ఆ అబ్బాయీ ఆమెను ప్రేమించాడు - వాళ్ల శృంగారం ఒక అభినవాభ్యుదయ కావ్యంలో వర్ణితమైందనుకో. అది చదివిన ఒక నవ భావుకుడికి ఆ పాత్రలతో సానుభూతో, సాధారణీకరణమో గలిగి అది అతని హృదయానికి రసంగానే భాసిస్తుందనుకో. అప్పుడేమంటావు? అసలు రసంగాని, రసాభాసంగాని ఆ అనుభూతి పాఠక సామాజిక నిష్ఠమనే కదా ఆలంకారిక సిద్ధాంతం'

'బాగా సెలవిచ్చారు మేష్టారూ! ఒక చక్కని పాఠం చెప్పినట్లు చెప్పారు...'...

'ఏమి టింతలో ఏదో ఆలోచనలో పడ్డట్లున్నావు!'

'అహాఁ! ఈ పాఠం రేపు మా పరీక్షలకుగాని పనికొస్తుందా అని చూస్తున్నాను.'

'నీకు పరీక్ష పాసవడమన్నది నిష్కామకర్మ అయితే నీ యిష్టం వచ్చినట్లు రాసుకో.'

'రాయనులెండి. అయితే మరి మేష్టారూ ఆ కావ్యం చదివే పాఠకుల్లో కొందరు ఛాదస్తులకు వాళ్ల విశ్వాసం అభిరుచినీ బట్టి వాళ్ళ మట్టుకది రసాభాసంగానే తోచవచ్చు కదండీ!'

'బాగా అన్నావు. ఇప్పుడిప్పుడే నీకు పాఠాలు బాగా వంటబడుతున్నట్లున్నాయి. అంచేతే మరి యీ మాట ఒప్పుకో! ఒకే కావ్యసందర్భం ఒక్కొకపుడు ఒక్కొక్కరికి వారి వారి సంస్కారాన్ని బట్టి ఒకరికి రసంగానూ, వేరొకరికి రసాభాసంగానూ భాసించవచ్చు. ఏం! అసలు సర్వ సాహిత్యమూ అభిరుచి సాపేక్షమే కదటోయ్'

'అవునండి. అసలు రసాభాసమన్నా. ఆలంకారికంగా అదేమీ విడ్డూరమైన మాట కాదండి. లోకంలో అందరూ అనుకునేటట్లు వట్టి 'అభాసు' కాదు. రసంలాగే భాసిస్తుంది కాని కేవలరసం కాదని మాత్రమే దాని అర్థం. ఇంతకూ ఏ ఆలంకారికులూ రసాభాసం కావ్యాల్లో ఉండకూడదని ఎట్టి ఆంక్షలూ పెట్టి వుండలేదు. మహాకవులెందరో రసాభాస ఘట్టాలు ప్రవేశపెట్టారు తమ కావ్యాల్లో. అసలు రస నిర్వహణం కంటె రసాభాస నిర్వహణం అసిధారావ్రతమంటారు పెద్దలు.'

'ఆ అసిధారావ్రతం నువ్వు నిర్వహించినట్లు కనిపిస్తుందే!'

గంగాధరం మౌనం వహించాడు.

'సరే గాని గంగాధరం! నీకు దశవిధ మన్మథావస్థలూ తెలుసును గదూ!'

మళ్లా హుషారుగా అంగుకున్నాడు గంగాధరం - 'దశవిధాలేమిటండీ! ద్వాదశ విధాలు తెలుసు'.

'ఓ రెండాకులెక్కువే చదువుకున్నావు! అనుభవశాలివి కూడా లాగున్నావు!'

'అట్టే అదేం లేదండి. కొంద రాలంకారికులు దశవిధాలే చెబితే మరొకాయన ద్వాదశవిధాలు చెప్పాడు. ఆ గ్రంథం కూడా నే నెరుగుదును సుమండీ అని మీతో గొప్ప చెప్పకోడానికి మాత్రమే అలా చెప్పాను.'

'అత నెవడో నీలాంటివాడే అయి వుంటాడు. ఇంతకీ చెట్టంత మనిషివి మన్మథావస్థలు తెలుసునా అంటే గ్రంథాల్లో చూచానంటావేమిటయ్యా స్వయంగా తెలుసునని ధీమాగా చెప్పక. షేమ్ ఇన్సల్టు నీకూనీ అలంకార శాస్త్రానికీ. తప్పు తప్పు. మరెప్పుడూ అలా అనకు నాయనా! పోస్టలు ఫోనుకూడా తెలుసుసుగదా మన్మథావస్థలంటే ఏమిటో?'

అట్టే నిజం చెబితే పెద్దవారు గురుస్వరూపులూ మీ రేమనుకుంటారోనని అలా అబద్ధమాడేనుగానీండి, వాటి తడాకా నాకు తెలీకనా! కావలిస్తే వాటి సంగతీ సందర్భమూ, పుట్టుపూర్వోత్తరాలూ ఆల్జీబ్రాపరంగా జామెట్రీపరంగా ఈక్వేషన్సూ, గ్రాపులూ వేసి ప్రూపులు చూపించగలను కాని ప్రస్తుతం మన పరిస్థితి స్వర్గాని కొక్కచీడీ తరవాయిగా వుంది గదా అని చూస్తున్నాను.'

'అంత పనొద్దులే యిప్పుడు. పాపం! నీతో సానుభూతి చూపించే యోగ్యత నాకు లేకపోయిందిగదా అని విచారిస్తున్నాను. నన్ను గురుస్వరూపుణ్ణని గుర్తించావు కూడా కదా మరి, ఆ తప్పుణ్యానికి నాతో అలా నిలువునా అబద్ధం ఆడేస్తావుటయ్యా! ఎంత ద్రోహం! గురుద్రోహం గురుద్రోహికి శిక్ష ఏమిటో తెలుసా?'

'చిత్తం తెలీదండీ'

'మీకు రసప్రకరణం చెప్పిన గురువుగారి యింట్లో వున్న పెంపుడు కుక్క పేరేమిటో తెలుసా?'

'సీజరు'

ఇది ఇటీవలి పేరోయ్! అసలు దాని బారసాల కాయన చేసిన నామకరణం?

'తెలీదండి'

'కేశవరావు!'

'అదేమిటండీ కుక్కకలాంటి పేరు పెట్టారు!'

'దాని కంతా చాలా గాథ వుందిలే. ఆ కేశవరావొకడు గొప్ప గురుద్రోహి. అంటే మీ రసప్రకరణం మేష్టారికీ తనకీ గురువైన ఆయనకు పెట్టాడు పెటకం కేశవరావు. అందుమీద ఆ ద్రోహం తనకే జరిగినట్లు భావించి మీ మేష్టారు వాడికి తగిన ప్రతీకారం చెయ్యాలని సంకల్పించి అదెం చేతగాక పోనీ చేతిలోని పనిగదా యిలాగన్నా తన కసి కొంత తీరుతుందని తన పెం

పుడుకుక్కకు వాడిపేరు పెట్టేశారు.'

'మంచిపని చేశారు గాని మరిప్పుడు దాన్నలా పిలవకుండా సీజర్ అని పిలుస్తారేమండీ?'

పాపం ఆయనంటే అదేదో కేశవరావును ఇన్‌సల్టు చేసిన ట్టవుతుందనుకున్నారు గాని ఆపేరు పెట్టిన ఉత్తరక్షణంనుంచీ ఆకుక్కమూడు రోజులు నిరశనవ్రతంపట్టింది-మీ మేష్టరుగారు సంగతి పోల్చుకున్నారు. కుక్క అసలు విశ్వాసానికి పేరుపడ్డ జంతువు. కేశవరావు పేరుపెట్టినందుకు తనకే నామోషీ అని కాబోలు సత్యాగ్రహం చేస్తోంది అని పోల్చుకుని వెంటనే పేరు ఖరాయించేశారు.'

'అదా సంగతి! అవునుగాని మీరిపుడు దాని ఊసెంగు కొత్తినట్టు.'

'మరి శాస్త్రిగారు ఏమన్నాడో తెలుసా! గురుద్రోహి అన్నవాడు జంతువుగానైనా కొంత విశ్వాసపరుడు కావాలని వాడికో కుక్కకునక పునర్జన్మ అనుగ్రహించాడు.

అయ్య బాబోయ్! నిజంగా ఇది శాస్త్రిగారుడి మాటేనాండి?'

'మరేమిటనుకున్నావు! కావలిస్తే బృహన్నారదీయానికి గిరీశంగారు వ్రాసిన వ్యాఖ్యానం చూసుకో.'

'నేనంత పాపం ఏమిటి చేశానండీ! అపచారం జరిగిపోయింది. క్షమించండి. ఇహ గురువులతో మరెప్పుడూ అబద్ధమాడను'

'అయితే ఒకమాటడుగుతాను నిజం చెబుతావూ!'

'చిత్తం ఏమిటి సెలవు?'

'నువ్వు ఒక్కసారి ఇద్దరమ్మాయిలను ప్రేమించావు అవునా!!

చిత్తం'

అది రసాభాసం కాదూ మరి!'

'ననేమి రా కాదు. శాస్త్రికారుడు 'యోషితో బహుసక్తిశ్చే ద్రసాభాస' మన్నాడు కానీండి పురుషుడిమాట కందులో ప్రసక్తిలేదండి'

'పైగా నీలాంటి బహురసిక పురుషాగ్రేసరులనే కాబోలు దక్షిణనాయకు లంటారు ఆలంకారికులు!'

'చిత్తం'—తంచనుగా ముక్తసరిగా అన్నాడు గంగాధరం కాలరు సవరించే పోజుపెట్టి.

'అబ్బో దేవాంతకుడిలా వున్నావే. అయితే వుండు నీపని చెప్తాను. మళ్ళా యిందాకటి ప్రశ్నే మరోలా అడుగుతాను.'

'అవశ్యము సెలవిండు'

'మరి ఆ దాక్షిణ్యమేదో స్త్రీలకే యొక్కవయితే వారిని దక్షిణనాయికలని యేల యనరాదు?'

'రామరామ! పాపము శాంతించునుగాక!



"ఏమండీ, నా స్వీయచరిత్ర ఎందాకా రాశారూ?"

అపచారం! అలంకార శాస్త్రానికే మహాపచారం! పవిత్ర భారతీయ పతివ్రతా సంప్రదాయానికే తీరని కళంకం అది!'

'ఆఁ అలారా దారికి. ఇక్కడే పక్షపాత ప్రత్యవాయంలో మెలిక తిరిగిన ఒక మహారహస్యం ఇమిడివుంది తెలుసా? అది విప్పబోతే ఒక మహాభాష్యం. ఇప్పుడా మెలిక విప్పి నిన్ను విసిగించను, కాని ఒకమాట — ఆమె మొదట నీ పెళ్లాంగానో కనీసం ప్రేయసిగానో పరిగణింపబడిన తరవాత ఆమెకు దక్షిణనాయికాత్వం సంక్రమిస్తే నువ్వే ఆమెను అవినీతిపరురాలుగా చూస్తావు. ఆమె దక్షిణనాయికాత్వం నిర్వహించిన పిమ్మట నీకు ప్రేయసి అవడం తటస్థిస్తే ఆవిడను మంచి రసికురాలుగా మాత్రమే పరిగణించి ఊరుకుంటావు. అవునా?'

'గిరీశంగారి వన్నారు-మీరే వ్యాఖ్యానం వెలిగిస్తున్నారే!'

'నాయనా! గ్రంథకర్తలతో గాఢ సంబంధం పెట్టుకోదలుచుకున్న నాలాంటి వాడికది తప్పతుండా మరి! అది సరేగాని ఖచ్చితంగా, ప్రమాణంచేసి, ఒక్కమాట చెప్పు. నువ్వు ఆ యిద్దరినీ ఒక్కలాగే మనస్ఫూర్తిగా ప్రేమించ గలుగుతున్నావా?'

'ఆఁ త్రికరణశుద్ధిగా! వాళ్ళతోడు!'

'వత్సా! మరి త్రికరణంబు లవగా నెయ్యవి?'

'మనోవాక్కాయంబులు'

'రైట్! అందే కరణం బత్యంత ముఖ్యంబు?'

'మనస్సు'

'రైట్! దానితో యథాశక్తినీ యిచ్చవచ్చిన మచ్చున ప్రేమించుకొనుము. దయచేసి మరా మీది కెగ్రబాకకు.'

'గట్టి చిక్కు తెచ్చిపెట్టారే!'

'నిజమైన ప్రేమ ప్రతిఫలము కోరదురా వత్సా!'

'అదేమిటండీ! నా ప్రేమ సెంటు పెరసంటు నిజం! అందులో ముఖ్యంగా సరోజనికోసం...' అని పరాకున నోరు జారినందుకు నాలిక కొరుక్కుని మళ్ళా—"కావలిస్తే ఇదుగో" అని అగ్గిపెట్టి పట్టుకుని ప్రమాణం చేసేశాడు. వెంటనే సిగరెట్టుకూడా ముట్టించాడు.

'వత్సా! అగ్నిసాక్షిగా ప్రమాణంబు చేసిన నీ ధైర్యధారం ధర్యమునకు మెచ్చితిని అదిమాత్రమెంత కాదు!'

'అదికాదండీ. ఆ సరోజనికోసం అమాంతం అగ్నిలో దూకమన్నా దూకుతాను.'

'దూకుము. దూకిచూడుము అదుగో చూచితివా! దూరముగా అప్పడే మెస్సులో నొక ప్రాయ్యి రాజుకొనుచున్నది! నాయనా నీ వన్నట్లనే కానిమ్ము. ఏదీ వెంటనే యొక్కసారి...'

'ఆఁ! మీరు చెప్పారని చేస్తే ఏంగొప్ప

(55-వ పేజీ చూడండి)



బంగారం సింగారం
బాపు బొమ్మలకథ 6
అరె! మన షిప్పు వెళ్ళి పోయిందే! లేటయ్యాం చూశావా
అరె! ఇప్పుడెలా- నేను ఎల్లుండి కల్లా జావాలో దిగాలె!-
జావా?!
చూడగా వీళ్ళు జావా యాత్రికులలా వున్నారే- మనకి తోడూ వుంటారు ఓడా తోల్తారు
వాట్ టూ డూ! ఏం చెయ్యాలి! మై లవంగాస్ బిజినెస్ నా లవంగాల వర్తకం- ఇక దిగే-
షటప్
మీరూ జావాకే వెళ్ళాలి గావోసు పాపం-
యస్ మై షిప్-
ఇందాకలే
రానవే- సాహారి పోయింది
అలాగైతే- పోన్లెండి- నాదో షిప్పుంది చూస్తే మీకు ఓడ తోలడం వచ్చి నట్టే అనిపిస్తోంది- తోబుట్టి ఎక్కండి కోపం వద్దు-
నో నో
ఇంకో త్రీహండ్రెడ్
ష్! మాటలు జాగ్రత్త- గుర్తు పడతాడు-


అబ్బే - రూపాయిందలెందుకూ నూటేభై ఇవ్వండి చాలు
ఏంకాదయ్యా ఇవ్వడం- నువ్వూ- యూ- యూ యూ త్రీ హండ్రెడ్-
బాబోయ్ బాబునోయ్ దోపిడీ! డబ్బుట డబ్బు మూండొందలు!
నే చెప్పలే- మీ మావకి డబ్బంటే శిరాకెత్తి దాన్ని బాగా చేస్తాడని - హో హ్హో
బాబూ - మీకూ మీ పెద్దలకో దండాలు- వెళ్లొండి- ఓడ వదలండి పోదాం-
అందరూ కలసి ఓడ ఎక్కి బయలు దేరారు -
పాత జన్మలో హెం ఓడ దిగి వచ్చిపోయినది ఏ ద్వీపమో! - ఛ- ఆ బైరాగాండి దగ్గర ఇంకాస్త అంజనమ్ముక్క తేసుకుని ఇంతోసేపు చూశానుగాను పాత జన్మని-
సింగారం- దాని జ్ఞాపకం వుందా?
గుర్తేలే- జావాకి పడమట వున్న మూడో ద్వీపంతే- దాని మీద ఓ పెద్ద సూది మొన కొండ వుంది

కందుకూరి లింగరాజు

సమర్పణ

18

రాజమండ్రి స్టేషన్లో దిగేటప్పటికే పొద్దు వాలింది. సోమయాజులు, పార్వతి, వదలకుండా గుడుపూజచేస్తున్న పేరయ్యావధానికూడా ముఖాలమీద దీర్ఘప్రయాణపు బడలికలను బాగా నింపుకున్నారు. అలసట కన్పించినా, అది తీరనట్టులుగానే, ఇంక ఒక్కరోజులోపుగా ఇళ్ళకు చేరిపోతామన్న ఉత్సాహం, తొందరా లోపల ముసురుకున్నాయి.

పెట్టెగదిలో కూర్చున్నప్పుడు, మనస్సు ఉద్రిక్తపడి ఇల్లూ, పరిసరాలు, ఊరూ, మారినగళ్ళల్లో దాని వూహలు నిండిపోయేయి. పొలపొంగులా అవి విజృంభించేయి.

నిజంగా ఆలోచిస్తే, సోమయాజులికి ఎందుకో తనే ఓడిపోయాడా అన్న తర్కం కల్గింది.

వెనువెంటనే, నెమ్మదిగా సద్దుకుంటున్న నాగేంద్రంలా పాములబుట్టలా ఒక్కొక్కటే, ఈ దీర్ఘప్రయాణాల అనుభూతులు జ్ఞాపకం వచ్చేయి.

అటు కాశీలో ఓవిధమైన మనశ్శాంతి లభిస్తుందని ఉరుకులురుక్కుంటూనే వెళ్ళేడు. విశ్వేశ్వరదర్శనం చేసుకున్నాడు. గంగామతల్లికి ప్రణామం ఆచరించేడు. అయినా మనస్సులో ఆరాటం తగ్గనేలేదు. సృష్టి, లయం అన్నవి స్వభావసిద్ధాలే అయినా, అదే ప్రకృతి అన్న విషయం సృష్టిసత్యంఅయినా, మానవ దౌర్బల్యం వలన శాంతిపొందలేక పోయాడు.

ఈ దక్షిణాదిలో శ్రీరంగం, కంచి కామాక్షి, మధురమీనాక్షి, చిదంబరం, రామేశ్వరం, తంజావూరు మొదలైన క్షేత్రాలు చూచినా ఒక్కొక్క మత సంప్రదాయంలో, ఒక్కొక్క ఉన్నతి, ఒక్కొక్క పతనం గోచరించేయి. శైవమతం, విష్ణుమతం, శాక్తేయం వీట్ల నిరంతర వైషమ్యంలో, సృష్టిసత్యం ఎంతగా నలిగిపోయిందో అన్నబాధ, ఆవేదనా కల్గింది. ఇవన్నీ ఎక్కడకు తీసుకువెళ్ళుతాయి ఈ మానవుల్ని అన్నదే అర్థంకాలేదు.

మతం, కట్టడులు, ఉగ్గుపాలతో పోసే ఈ హిందూసంప్రదాయాలు గమ్యస్థానం? వీట్లవల్ల జనాళిసాధించిన ఉత్కృష్టత ఏమిటి? ఇదీ సమస్యే అయ్యింది.

యుగయుగాల చరిత్రక్రింద మానవ విజయాలన్నీ కూడా సృష్టిమీద విజయపతాకాలనుకుని, మనస్సు సమాధానపరచుకుందామనుకున్నా, విద్యారణ్యగురువు క్రింద స్థాపనచేసిన విజయనగర సామ్రాజ్యం అంతా, శిథిలాలు, అటు మహమ్మదీయ సారథ్యంలో మిగిలిన గోరీలు, కాకతీయవంశ జీర్ణగేహాలు, బౌద్ధయుగ ప్రభావ ఫలితాలైన అజంతా, ఎల్లోరా, నాగార్జునకొండల భిద్రఫలకాలు, చిత్రాలు, బొబ్బిలిరాజుల యుద్ధాల బీడుపారినస్థలాలు, రెడ్డిరాజుల నియంతృత్వ శిథిలరాజ్యాల జీర్ణసౌందర్యం కూడా ఒక్కటే ఆలోచన కల్గించేయి.

ఆయాకాలాల్లో, వాళ్ళ ప్రాభవాల్లో ఆయామతాలన్నీ కూడా విరిసిన కలువలే అయినా, అవన్నీ కూడా ఈనాడు గుండెల్ని ఛేదించే స్మృతులే అయ్యేయి. ఆ వీరత్వం, పోషణా, ప్రాభవం, విస్తృతి, కళలు అన్నీ కూడా స్మృతి చిహ్నాలే అయ్యాయి. పర్యవసానం ఏమిటి? గుణపాఠం ఏది? అన్న సంశయమూ కల్గచేసేయి.

ఎంతవిశిష్టంగా వాళ్ళు, ఆయాకాలాల్లో రాజ్యాలు పెంపొందించినా, ఆ వేశాలు పెంచుకున్నా, ఆఖరుకు రుధిరాభిషేకంతో కలుషితమై జీర్ణించి, కరుగుకట్టుకు పోయిన రక్తాంకితల చరిత్ర జ్ఞాపకం చేస్తున్నాయి. అదే లయమా అన్న సందిగ్ధతా కల్గింది యాజులికి

సృష్టి ఓపెట్టె, లయం మరో పెట్టె పహారా కాస్తున్న మానవజీవితానికి లక్ష్యం ఏమిటి? ఆ పూర్వీకులనాటి శౌర్యధైర్యాలు లేవని చింతిస్తూ కాలం గడపడమా? క్షీణించిన మత ప్రాబల్యాల్లో, చరిత్రల్లోని పులుపూ కారం చచ్చిన ఈనాటి మానవ జాతి, వర్గప్రాబల్యాల ఓటుపునాదుల్లో సౌధనిర్మాణకార్యక్రమానికి నడుంకట్టడమే పరమావధా?

ఇగ అయితే మరి జీవి జీవితప్రమాణంలో సాధించిన ఉత్కృష్టత? అదీ అర్థంకావటంలేదు. సతమతమై పోయేడు.

లొల్లలాకు పడవదాటింది. దూరంగా కాలవగట్టుమీద త్రాడులాగే కళాసుదగ్గర లాంతరు మిణుకుమిణుకు మంటోంది. శుద్ధమైపోయిన కంఠాలు బరువుగా వినపడుతున్నాయి. చుట్టకాల్చుకుంటున్న చుక్కానికళాసు, నక్షత్రాల వెలుగులో కాలవ మలుపుల్ని చూస్తూ, చుక్కాని కర్ర త్రిప్పుతున్నాడు.

గదిగుమ్మం గడపమీద తలపెట్టుకుని, పార్వతి నిద్రలోనే "శచీ! నీవు కూడా గుళ్ళో చెంబుకొన్నానే," అని గొణిగింది.

ఓసారి తలెత్తి ఆ మసకవెల్తురులోనే ఆమెముఖం చూచేడు. అలసిపోయింది. ఆ ధాతుల్లోని ముగతల్లోనే సొలసింది. తనకు తెలియని ఆర్ద్రత, ప్రేమ, వాత్సల్యం, సాహచర్యాల్లో, ఉడిగిపోయేడు సోమయాజులు. హృదయస్పందనం హెచ్చే అయ్యింది. నలభైఏండ్ల సాహచర్యంలో, నీకోసం, సర్వస్వం సమర్పించిన సహధర్మచారిణి అది. జవసత్వాలు, సుఖదుఃఖాలు,

ఆగ్రహా అనుగ్రహాలు పొందుతుని, నీకోరకే అని సర్వార్పణ చేసిన ఆమెకు ఏం ఇవ్వగలిగేవు సోమయాజులూ ?" అన్నటో కాయింపు నిలదీసింది.

మనస్సు వికలం అయ్యింది...గజిబిజిపడి పోయేడు..."ఏమీ ఇవ్వనేలేదు..." ఎందు కో ఆ సమాధానం అంతరాళాల్లోంచి ఘంటానాదమై వినిపిస్తే క్రుంగిపోయేడు. కుమిలిన్ని పోయేడు.

"అంతా నీస్వార్థం కాదు సోమయాజులూ?" అంది ఆత్మ! క్షుభితుడై "ఏమిటిది? దేవా?" అనే అనుకున్నాడు.

పెద్దిగా పుక్కగా ప్రశాంతప్రవాహాన్ని చీల్చిన అలలు కన్పడ్డాయి. అక్కడక్కడ పైకిలేచి క్రిందపడిన చేపలశబ్దం. తలెత్తేడు. తలుపుల కిరుప్రక్కలా కాంగ్రెస్ జండాలు. మధ్యలో అశోక చక్రం.

అశోకచక్రం!

దాన్నే చూచేడు. చూడాలన్న కుతూహలంలో దృష్టి మార్చుకోనే లేకపోయేడు. అశోకుడు, కళింగయుద్ధం, బౌద్ధమత స్వీకారం, అహింస, శాంతి సిద్ధాంతాలమీద రాజ్యపాలన, మొదలయినవన్నీ మనస్సులో ఓసారి మసలి మరుగైయేయి. అన్నీ దేశం కోసం, ప్రజలకోసం.

తాకున ‘మరి నువ్వేంచేసేవు?' అన్న ప్రశ్న ఊపిరి ఆడనంతగా గోలపెట్టేసింది. దాంతో అశాంతి, గజిబిజి, కుమిలింపు కల్గేయి.

ఆత్మ ఎగిరిపడ్డట్టు "నువ్వూ చదివేవు. వేదాంత, ఉపనిషత్తులు. చేసేవు యజ్ఞాలు, ఆచరించేవు నియమాలు. ప్రజ్ఞ సంపాదించేవు శాస్త్రాల్లో. పేరు ప్రతిష్ఠలు పొందేవు. గొప్పవాడివే.

కాని.

నీవూరు, నీ చుట్టూరా వున్న ప్రజ, హితులు, అహితులు, సన్నిహితులు, రక్త సంబంధీకులూ, ఆఖరుకు దేశంకోరకు ఏం చేసేవు? టోకాయించి నిలబెట్టేసింది.

మెల్లగా, కళ్ళు చెమరిస్తే "ఏమీ చెయ్యలేదు." అని గొణుక్కున్నాడు.

దాంతో గొంగళీ కప్పుకున్నట్టయ్యింది. "ఔను రేపు నువ్వూ వెళ్ళిపోతావు. వెళ్ళిపోయినవారిలో జ్ఞ అయిన్నీ పోతావ్. అంతే, ఒకళ్ళూ నీపేరు మననం చెయ్యరు. అంతే సోమయాజులూ!

నీ వేదపఠనం, శాస్త్రాల ప్రజ్ఞ, గణించిన పాండిత్యం ఇవన్నీ కూడా..." ఇంక తలచుకోలేక పోయేడు.

వేడిగా కన్నీళ్ళు కారేయి.

"అదీ! అంతే! నాకంటె నిర్భాగ్యురాలు," అనే తలపు వచ్చేటప్పటికి వణికిన్ని పోయేడు.

ఇప్పుడు ఈ గతించిన వత్సరాలు జ్ఞప్తికి రాకుండా జీవించడం ఎలాగో తెలియలేదు. కాంగ్రెస్,కమ్యూనిస్టు, సోషలిస్టు, వగైరా రాజకీయ వర్గాలంటే ఏమిటో తెలియదుకూడాను. అడిగి తెలుసుకుని ఇప్పుడు చేరుతామనుకోవడం ఒట్టిమూర్ఖత్వం కూడా అవుతుంది. ఎంత మూర్ఖప్రదర్శనవు బొమ్మవతో తన జీవితం! అని అనుకున్నాడు.

ఎగిరిన చేపలు నాలుగైదు నీళ్ళలో ఒకే సారి స్వరమేళం చేసేయి. కళాసులు తాడు చేదుకున్నారు హడావిడిగా, "పలివెలలాకు వచ్చింది" అనుకుంటూనే.

పార్వతి ఉలిక్కిపడుతూనే "ముక్కామల వచ్చేమా?" అంటూ లేచింది.

"లేదు."

నిరాశపడ్డాయి చూపులు. ఎంత త్వరగా వెళ్ళి శచిని చూస్తామా అన్న ఆత్రుత కళ్ళల్లో మెరిసింది.

"ఏమే!" స్వరభేదం.

కల కరగిపోతుందన్నట్లే చూచింది.

"శచికి మళ్ళీ పెళ్ళిచేస్తే."

పూర్తిగా తెల్లబోయింది. ఒకేసారి ఏ మెరుపోకొట్టినట్లు,నరాలన్నీ స్వాధీనాలు తప్పినట్లు కళ్ళప్పగించింది.

"సూర్పరాజు, చినరెడ్డి, మాలవెంకటం, రంగాచారిని పిలిపించి...వెళ్ళగానే..." అన్నాడేకాని తర్వాత ఏం అనాలో తెలియక ఆగిపోయేడు.

పార్వతికి ఓ పెద్ద సంతోషం పొంగిపోయింది. "ఆయనే అడిగేరు శచి విషయంలో." ఇన్నాళ్లు ఆనాడు అవధాని మనస్సులో బీజం నాటినప్పటినుండీ, ఏ సమయంలోనైనా చెప్పాలని అనుకోవడం దానికి ధైర్యంలేక ఆగిపోవడం జరిగి, సతమతమైంది.

"అవధాని, శ్యామల, కాంతమ్మ కూడా అదే బావుంటుంది అనీ అన్నారు" అంది.

"ఆ!"

"అవును. మనం బయలేరకపూర్వమే ఓసారి అబ్బాయి పట్టుపట్టేడు, మీతో చెప్పమని. కాని చెప్పలేకపోయేను...నాకూ..." ఇంక ఓపికంగా సిగ్గుపడిపోయినట్లయ్యింది.

సోమయాజులు మాట్లాడలేక పోయేడు. ‘నీసంతతి, నీవాళ్ళే నీకంటె పురోగమనంలో వున్నారు' అన్న తలంపు ఛురికలా తగిలింది.

పేరావధాని వస్తూనే "ఇంకో అరఘడియలో..." అనీ మాటలు సద్దడం ప్రారంభించేడు.



శ్రమ జీవులు

దివి సుబ్బారావు—భట్టిప్రోలు.

★ సమర్పణ ★

బండి ఊరు పొలిమేరల్లోకి వచ్చేసరికే ఏదో మహోత్సవం జరిగిన, చిహ్నాలు గోచరమయ్యేసరికి, అదేమిటో ఎంతగా ఆలోచించినా అంతు చిక్కలేదు యాజులికి. కాగితాల తోరణాలు, అరటిచెట్లు పహారాలు, కొబ్బరి ఆకుల చుట్టడాలు, మామిడాకుల కల్యాణగీతాలు,...ఏమిటివి? ఏం జరిగింది" తెలుసుకోవాలన్న ఆత్రుత, కుతూహలం హెచ్చయ్యింది.

పార్వతీ ఆశ్చర్యపడిపోయింది.

"కలిదిండి రాజుగారు పిల్ల పెళ్ళిచేసేరేమో!"

నమ్మదగినదిగావున్నా, అవునన లేకపోయేడు. 'ఏ ముఖ్యనాయకుడైనా వచ్చేరా' అన్నది. ఇలాంటి పల్లెటూరికి వస్తారా అనే సంశయంలో తుడుచుకుపోయింది.

బండి ప్రక్కగా పోతున్న కొత్తవాళ్ళు "భలేగా వుంది భామకలాపం. ఆ రంగనాయిక ఏం విజృంభించేసింది" అనీ అనుకుంటూనే వెళ్ళేరు.

'రంగమ్మ భామకలాపం!' అర్థం కాలేదు.. అంత పెద్ద ఉత్సవం ఏమిటో.

ఇంకొంచెం దూరం బండి సాగేటప్పటికి "తారురోడ్డు వేయిస్తారట. పెద్దబడి తెరుస్తారుట. ఎలక్ట్రిక్ లైట్లే పెడతారుట" అని వినిపించేయి!

తలక్రిందులే అయ్యాయి ఊహలన్నీ. తనే పూర్వీకంలో ఉండిపోయేడు. తను చేయలేని పనులన్నీ కూడా ఊరే చేసుకుందా? అదిన్నీ కల్యాణప్రదంగా!

ఆశ్చర్యం ముములుకుంది. కనుపాటలు విడలేని నలుపుల్లోని అలసటలో ఇల్లు దూరంగా కన్పించింది. ఒక్కసారిగా పార్వతి, సోమయాజులకు కళ్ళు చెమర్చేయి. శచి, శ్రీపతి, శ్యామల, కాంతమ్మ, వెంకటస్వామి, చలపతి.. వసుపతి......ఆకారాలు ఎదురుగా ప్రతిమల్లాగే తిరిగేయి.

దిగేరు.

మెట్లూ ఎక్కేరు.

యజ్ఞోపవీతాలు ఒడుకుతున్న శ్రీపతి 'ఎవరో' అని తలెత్తి, ఈ అనుకోలేని ఆగమనంలో ఒక్కగంతేసి 'నాన్నగారు, అమ్మగారు వచ్చేరు' అని ఒక్క కేకపెట్టేసేడు.

అంతే!

ఎవళ్ళ పనులు వాళ్ళు అక్కడే ఒదిలేసి ఒకే ఉరుకులో సావిట్లోకి రానే వచ్చేసేరు.

ఒక్కసారి ఆనందం, ఆ సంయోగవియోగాల్లోని గుబాళింపు నింపుకుంది.

భయం, ఆవేదనల్తో కేక విని రాలేకపోయింది ఇటు శచి, అటు సీతమ్మను అయ్యేరు. ఆగడిచిన రాత్రి విశేషాలు మననంలో విహంగాలే అయిపోయినా ఇప్పుడు మాత్రం ఎండుటాకులా అల్లాడిపోయేరు. ఏమవుతుంది? తీర్పు ఎల్లా వుంటుంది? ఈ పంచలో కాస్త చోటువుందా? లేదా? అన్న దిగులు పెనుమిత్తే అయితే చేష్టలుడిగిన జీవాలే అయి గదుల్లోనే కూలబడిపోయేరు.

"శచి ఏదరా?" అంది పార్వతి, ఓ పెద ఆనందంలో బాష్పాలు రాలుతుంటే.

దాంతో సోమయాజులు "చలపతి కనబడడేం?" అనీ వెతుక్కున్నాడు.

వెనుగా వచ్చిన వెంకట్రామయ్య నెమ్మదిగా, ధైర్యం వల్లెవేసుకుని "రమణమూర్తి! శచీ! ఓసారి ఇల్లారండి" అని పిలిచేడు.

రక్తపుచుక్కలేని మొఖంలో కుంకుమ నివాళిపడుతుంటే శచిముంగు రమణమూర్తి అడుగుల్లో అడుగులు వేసుకుంటూనే, సప్తపదం జ్ఞప్తికితెస్తూ, వంగి నమస్కారాలు పెట్టేసేడు.

పార్వతీ, యాజులుకుకూడా తేరుకోలేని

(63 వ పేజి చూడండి)

జానకి విజయం

మద్దంశెట్టి హనుమంతరావు

సాయంత్రం అయిదు దాటింది. చల్లని గాలి నరాల్ని కొరికేస్తోంది. మిస్ జానకి చేతుల మీదుగా చీర చెంగు కప్పుకుని వయ్యారంగా నడుస్తోంది. ఆ నడకలో నవ నాగరికత ప్రస్ఫుట మౌతోంది.

"నమస్తే జానకిగారూ" వెనుక నుండి యెవరో పలుకరించినట్లయ్యింది.

వెనుదిరిగి చూసింది జానకి.

సైకిలు దిగుతూ శేఖరం ప్రత్యక్షం.

అతణ్ణి చూశాక ఆమెలో యే విధమైన మార్పూ రాలేదు.

"నమస్తే" నిర్లక్ష్యంగా అనేసి మళ్ళీ ముంగుకు సాగిపోయింది.

అంత సులువుగా వదిలిపెట్టే వ్యక్తి కాడు శేఖరం. ఆమెతో సరిసమంగా నడక సాగించాడు.

తనకి సమానాంతరంగా అతను నడుస్తూ వుండటం జానకికి చిరుకోపం కలిగించింది. ఓమారు అతని వేపు తీక్షంగా చూసింది. అబ్బే! అతను చలించలేదు.

"మీకు యెన్నిసార్లు చెప్పినా, బుద్ధిలేదేమండీ?" అంది విసుగ్గా.

"అంటే, మీ వుద్దేశం?" తెల్లబోయాడు శేఖరం.

"నా వెంటపడొద్దని మీకు యెన్నోసార్లు చెప్పాను. మంచి మనిషికి ఒక మాటచాలును గాని, మీకు..."అని పూర్తి చేయటం యిష్టంలేక గొణిగేసింది.

"పూర్తి చెయ్యండి. నా బలహీనతకు మీరేమన్నా ఒప్పుకు తీరాల్సిందే," అన్నాడు శేఖరం.

లెంపకాయ కొట్టినవాడికి, రెండో చెంప అందించితే, అతను యే విధమైన అనుభూతి పొందుతాడు? అలా వుంది జానకి పరిస్థితి అతని అమాయకత్వం చూసి జాలిపడింది.

"మిమ్మల్ని చూస్తే నాకు జాలివేస్తుందండీ! కాని, యిలా మీరు వృధాగా నా కోసం పరితపించడం యెందుకు చెప్పండి?" అంది.

ఆమె ఒక దోవన పడుతున్నట్టనిపించి మురిసిపోయాడు శేఖరం.

"మీకు మాత్రం తెలీదా? మీ దివ్యసుందర విగ్రహాన్ని యేనాడో నామనఃఫలకంపై చిత్రించుకున్నాను. మీ హృదయంలో నాకు కొస్త చోటు యివ్వమని యెన్నాళ్ళనుంచో అర్థిస్తున్నాను. అలాంటి మిమ్మల్ని మర్చిపోవడమెలా చెప్పండి?" అన్నాడు.

"మీ కంటికి, నేనంత అందంగా అగుపిస్తున్నానా?"

"దివి నుండి భువికి దిగివచ్చిన అప్సరసలా అగుపిస్తున్నారు. నాకలల్ని యథార్థం చేసే భారం మీదే, నా ప్రేమనుత్సృణీకరించకండి"

నలుగురూ సంచరించే రోడ్డు మీద యీ ప్రణయ వేదన వినటం జానకికి సుతరామూ యిష్టం లేదు.

"చూడండీ! ఇది నిర్జన ప్రదేశం కాదు. నలుగురూ తిరిగే బాట. ఇక్కడ ప్రణయం గురించి మీరు వల్లెవేయటం సభ్యతగా లేదు. అదీగాక, వున్న విషయం చెపుతున్నాను... పెళ్లి చేసుకోవటంలో నాకు కొన్ని ఆదర్శాలున్నాయి..." అంది జానకి.

"మీ ఆదర్శాలేవిటో చెప్పండి. మీ ఆదర్శాలకు అనుగుణంగా సంచరిస్తాను..." అన్నాడు శేఖరం వుత్సాహంగా.

జానకి చిన్నగా నవ్వింది.

"కాస్త మెల్లిగా మాట్లాడండి...నిజంగా మీరు చాలా అమాయకుల్లా వున్నారు. చూడండీ, నా ఆశయం ఒకే ఒక్కటే...ఏమిటీ అంటే, నేను పెళ్ళాడబోయే వ్యక్తి ధనికుడై వుండాలి" అంది అతని మొహంలోకి చూస్తు.

శేఖరం స్తంభించి పోయాడు. ఆమె ఆశయం ప్రకారం చూస్తే, ఆమెను వివాహం చేసుకుందుకు తనకు అర్హత లేదు. తను ధనికుడు కాదు...కేవలం సామాన్యుడు!

"ఏవిటలా ఆలోచిస్తున్నారు?" అందామె చిలిపిగా నవ్వుతూ.

"ఏంవి లేదు లెండి. మీరీ ఆశయం పెట్టుకోవటంలో అర్థం లేదనుకుంటూను. మీకు యే లోటూ కలిగించకుండా చూసే వ్యక్తి లభిస్తే చాలదూ? నాకు 'నా' అన్నవాళ్ళెవరూ లేరు. బాధ్యతలంటూ యేమీ లేవు. మిమ్మల్ని పువ్వుల్లో పెట్టి పూజిస్తాను...నా మాట నమ్మండి," అన్నాడు.

"మీకు యే మాత్రం ఆస్తిపాస్తులున్నాయి?" ప్రాసిక్యూటరు ప్రశ్నలావేసింది.

"ఒక యిల్లు తప్పించి మరేవీ లేగు. కాని, మంచి వుద్యోగం నెలకి నూటయాభై రూపాయిలు సంపాదించుకుంటున్నాను. పోస్టలు సేవింగ్సులో ఓ వేయిరూపాయిల వరకూ వుంటుంది"

"ఇంతేనా!" తేలిగ్గా అనేసి "అవుతే, నా ఆశ విడిచిపెట్టుకోండి" ఖచ్చితంగా చెప్పేసింది జానకి.

ఆమె ధోరణి శేఖరానికి చెప్పలేని వుద్రేకం కలిగించింది. ఆమె హృదయంలో మార్దవం అసలువుందా? అనిపించింది. కోపాన్ని ఆపుకోలేక పోయాడు.

"ధనికుణ్నే పెళ్ళాడాలని పట్టుబట్టారు కదా, మీరు ధనవంతులేనా?" కసిగా అనేశాడు.

హఠాత్తుగా వచ్చిన యీ ప్రశ్నకి జానకి చిరుకోపంతో అతని వేపు చూసింది.

"ఈ ప్రశ్న అడిగేందుకు మీకు అధికారం లేదు. అయినాసరే, చెప్తాను. నేను పేదదాన్నే! అవుతేనేం–నాలో యౌవనం, అందం, ఆకర్షణ, వున్నయ్. నాకున్న ఆస్తిపాస్తులు అవేను. ఇంతవరకూ ఆర్థికంగా నేనెంత యిక్కట్లుపడ్డానో, భవిష్యత్తులో అంతగా సుఖపడాలని నా వాంఛితం. నా భావం యిప్పటికైనా అర్థం చేసుకొని వుంటారనుకుంటూను..." అంది.

"చూడండీ, మీ అభిప్రాయం బాగానే వుంది. భవిష్యత్తులో సుఖాన్ని ఆశించడం మానవసహజం. నేను మిమ్మల్ని సుఖపెట్టగలననే నమ్మకం నాకుంది. మీకు యే లోటూ రానివ్వను..."

"ఎందుకు వృథాప్రయాస శేఖరంగారూ! నా కోరికలు మీరందుకోలేరు" అంది చిన్నగా నవ్వుతూ.

"అవేవిటో చెప్పండి..." మహా ధైర్యంగా అడిగాడు.

"చెప్పనా!...నాకో కారు వుండాలి. ఎప్పుడూ కారుమీద తిరగాలని అభిలాష. ఉండే యిల్లు సామాన్యమైనది కాకూడదు. కనిసం రెండంతస్తులమేడ అయివుండాలి. నౌకర్లూ, చాకర్లూ, విరివిగా వుండాలి. అన్నీ నేను వల్లించడమెందుకూ? ఈ వాదాలో వుండాలంటే, తిలిమ్మాలవన్నీ

జానకి విజయం

ఎలావుండాలో ఊహించుకోండి..." అంది మెల్లగా.

శేఖరం నిరుత్తరుడై పోయాడు. ఆమెపై అంతులేని కోపం ముంచుకొచ్చింది. క్షణం క్రితంవరకూ అతనిలోవున్న ప్రేమంతా తుడుచుకుపోయింది. ధనవ్యామోహంలోవున్న వ్యక్తిలో ప్రేమ యెలావుంటుంది? అసలు ప్రేమంటే వారికి అర్థంకూడా తెలీకపోవచ్చు...అనుకున్నాడు.

"మీరు కేవలం ధనాన్నే జీవిత సర్వస్వంగా భావిస్తున్నారు.. అందుకే, మీకు ప్రేమతత్వం బోధపడలేదు. నేను యెంత గాఢంగా మిమ్మల్ని ప్రేమిస్తున్నానో, మీకు తెలీదు. ధనవ్యామోహంలోపడిన వాళ్ళను ప్రేమించడంకూడా తప్పే నేమో! కాని, ఒక్కటిమాత్రం జ్ఞాపకముంచుకోండి. మీరు ఆకాశహర్మ్యాలు నిర్మిస్తున్నారు. అవన్నీ నిజమౌతాయో, లేదో ఆలోచించుకోండి." అన్నాడు శేఖరం ఆవేశంతో.

"మీరే చూస్తారుగా!" నిర్లక్ష్యంగా, ముక్తసరిగా అంది జానకి.

"కాని మీరు సుఖపడలేరు." శేఖరంలో వుడుకుమోత్తనం ఒకపాలు పెరిగింది.

"అది మీ భ్రమ. సుఖాన్ని ధనంతో కొనేస్తాను. నేనేం తెలివిమాలినదాన్ని కాదు" నవ్వుతూ అంది.

"ఇదే మీ ఆఖరి నిశ్చయమా?"

"ఔను...ఇకనైనా మీరు నన్ను విసిగించకండా వెళ్ళండి" అంది జానకి.

"అబ్బే, మిమ్మల్ని నేనెందుకు విసిగిస్తాను? అసలు నాకా అధికారమే లేదుగా! మీరు నన్ను తృణీకరిస్తున్నందుకు నాకేమీ విచారంలేదుగానీ, మీ ఆశయం యెంతవరకు నెరవేరుతుందో చూడాలనివుంది" కసిగా అనేశాడు శేఖరం.

జానకి గర్వంగా నవ్వింది.

"అలాగే చూడొచ్చు" అంది ముక్తసరిగా.

తను ఓడిపోయినట్టుగా బాధపడాడు శేఖరం. మారుమాటాడకుండా సైకిలెక్కిపోయాడు. జానకి నవ్వుకుంది.

* * *

క్యాలండర్ల పుటలు యెన్నో మారాయి. అప్పుడప్పుడు శేఖరం, జానకి ఒకరికొకరు తారసపడినా మాట్లాడేవారు కాదు. జానకిమాత్రం చిన్నగా నవ్వేది. ఆ నవ్వు శేఖరం గుండెల్ని చీల్చుకుపోయేది. నవ్వలేకపోయేవాడు.

ఇటీవల శేఖరానికి జానకి అగుపించడంలేదు. ఉద్యోగం మానివేసిందేమో ననుకొన్నాడు.

ఒకరోజు స్నేహితుడొస్తున్నాడని స్టేషనుకి వెళ్ళాడు శేఖరం. ఆ స్నేహితుడు రాలేదు. కాని, చాలరోజుల్నుండి కనిపించని జానకి అప్సరసలా అగుపించింది. ఆమెను చూసి చాలా ఆశ్చర్యపోయాడు శేఖరం.

ఆమెలో యెంతో మార్పువచ్చింది. ఆమె ధరించిన దుస్తులు మంచి ఖరీదైనవి. చేతికి రిస్టువాచీ, చేతిలో వానిటీబాగ్, ఒహ్ ఏమిటి...చాలా నవనాగరికంగా అగుపించింది. తదేకంగా ఆమెవేపు చూశాడు. ఆమె జానకేనా? లేక ఆమెనుపోలిన మరో స్త్రీయా? అన్న సందిగ్ధతలో పడిపోయాడు...సరిగ్గా అదేసమయానికి, "హల్లో మిస్టర్ శేఖరం" అందామె చిరునవ్వుచిందిస్తూ.

ఆమె జానకేనని నిర్ధారణ చేసుకుందుకు శేఖరానికి అట్టేసేపు పట్టలేదు. ఆమెవేపు వింతగా చూడ్డం ప్రారంభించాడు. జానకి అతనికి కాస్త దగ్గరగా వచ్చింది. ఆమె వెంట ఓ కూలివాడు సామానుతో వున్నాడు.

"నన్ను చూస్తుంటే మీకు ఆశ్చర్యమేస్తుంది కదూ! నిజమే మరి ఇప్పుడు నేను ఒక లక్షాధికారి భార్యను. పెద్ద మూడంతస్తుల మేడ. రెండు కొత్తకార్లు, అడుగడుగునా నౌకర్లూ, క్లబ్బులూ, పార్టీలూ...ఓహ్ ఒక టేమిటి? ఆ రోజు మీరన్నారు జ్ఞాపకముందా, నేను గాలిమేడలు కడుతున్నానని ఇప్పుడేమంటారు?" ముసిముసి నవ్వులు ఒలకబోసింది. పెదాలకు పూసుకున్న లిప్‌స్టిక్ తళుక్కుమంటోంది.

శేఖరం నిజంగా నీరైపోయాడు.

"ఆ లక్షాధికారి యెవరో తెలుసుకోవచ్చునాండి?" అన్నాడు మెల్లగా.

"అదిగోండి అక్కడ యెవరితోనో మాట్లాడుతున్నారు. చూడండి. మీకు తెలిసే వుంటుంది. కామరాజుగారని పెద్ద వ్యాపారస్తులు" అంటూ వెనక్కి తిరిగి చూపించింది.

శేఖరం కామరాజుని చూశాడు. అతని ఆశ్చర్యానికి అంతులేకపోయింది. అతను యెట్లా యీమె వలలో యిరుక్కున్నాడా అని నివ్వెఱపోయాడు.

"నిజంగా మీరు అదృష్టవంతులండీ! అన్నట్టుగానే సాధించారు. ఇంతకీ మీ యిరువురికీ పరిచయం యెలా యేర్పడిందో తెలుసుకోవచ్చునా? ఇది నా తలకుమించిన ప్రశ్న అనుకోండి. అయినా తెలుసుకోవాలని వుంది."

జానకి నవ్వింది.

"చూశారా నా అంతస్తు పెరిగే సరికి మీరు అంతరం తెలుసుకొని మాట్లాడ్డం ప్రారంభించారు. అసలు విషయానికివద్దాం. నేను మిస్ట్రెస్‌గా పనిచేస్తుంటేదాన్నని మీకు తెలుసుగా. మా స్కూల్లో ఫంక్షను జరుగుతున్న సందర్భంలో, ఆయన దగ్గరికి విరాళంకోసం వెళ్ళాం. అధిక విరాళం ఆయనే యివ్వటంవల్ల, ఆయన చేతనే ప్రారంభోత్సవం జరిపించాం. ఇదీ మా పరిచయానికి నాంది. తొలిచూపులు వేళావిశేష మేమోగానీ, ఆయన నన్ను మర్చిపోలేకపోయారు. అందుకే తన పిల్లలకు ప్రయివేటు చెప్పేందుకు నన్నే నియమించారు. నేనూ కాదనలేకపోయాను. అతని చూపుల్లో చేష్టల్లో, అసలు విషయం గ్రహించగలిగిన నేను అదను జారవిడుచుకోకూడదనుకొని యిలా ఒప్పుకొన్నాను. అంతే! కొద్దిరోజులు గడిచాక ఆయింటి యిల్లాలినై కూర్చున్నాను" వుత్సాహంగా నవ్వుతూ చెప్పింది జానకి. ఆమె ప్రతీమాటలోనూ గర్వం తొణికిసలాడుతోంది.

"అతనికి భార్యలేదా అప్పటికి?"

"చనిపోయిందట"

"బాగానే వుంది కాని, ఒక్కటిమాత్రం ఆలోచించారా?"

"ఏమిటి?"

"అందచందాల్లో, వయస్సులో, యెందులో చూసినా అతను మీకు తగిన భర్త కాడు. అది మీరు ఒప్పుకోవాలి. ఏమంటారు?"

జానకి బాధపడలేదు. కోపం తెచ్చుకోలేదు.

ఈ భేదాలన్నీ పుస్తకాల్లో రాయడానికే వుపకరిస్తాయండీ! నిత్యజీవితంలో వీటికోసం చూశామా, ఓటమి తప్పదు. అవకాశం చిక్కిందంటే చాలు, అన్నీ అనుభవించడానికే ప్రయత్నించాలి. అన్నింటికి మించింది డబ్బు! డబ్బుంటే అన్నీ సర్దుకుపోతాయి. హోదా, గౌరవం, పరపతి, యివన్నీ డబ్బుతోనే వస్తాయి. మీరలా అనాలని అంటున్నారేగానీ, నాకు ఆ విచారమే లేదు. జీవితం, మూడు పువ్వులూ, ఆరు కాయలుగా సాగిపోతోంది...ఆ అదిగోండి ఆయనా వచ్చేస్తున్నారు.. పరిచయం చేస్తానుండండి..." అంది జానకి.

ఆమె ధోరణిచూసి తనని అవమాన పర్చేందుకే ఆమె అలా ప్రవర్తిస్తోందనుకున్నాడు శేఖరం.

"అబ్బే గొప్పవారితో పరిచయాలు మాలాంటి సామాన్యుల కెందుకు లెండి. వస్తా" అంటూ ముందుకి సాగిపోయాడు శేఖరం.

జానకి గర్వంగా నవ్వుకుంది. అప్పుడే కామరాజువస్తూ,

"అతనెవరు జానీ?" అన్నాడు.

"మా స్నేహితుడులెండి. ఓ మారు అతనికీ, నాకూ వివాదం వచ్చింది. నేను డబ్బున్న వ్యక్తినే వివాహం చేసుకుంటానని చెప్తే, పరిహాసంగా నవ్వేశాడు. అందుకే యిప్పుడతనలా వెళ్ళిపోతూవుంటే, పిల్చి మరీ చెప్పాను. ఇక చూసుకోండి. అతని అసూయ..." నవ్వుతూ అంది.

"సింపుల్!"

మంత్రిగారు: నేనో బ్రహ్మాండమయిన ట్రిక్కు నేర్చుకున్నా: అమాంతం గాలిలోంచా అన్నట్టు 200 చుట్టలు చేతిలోకి తెప్పిస్తా. అన్నీ ఒకే మారు చిటికివేసి వెలిగించి ప్రతీ ఒక్క చుట్టనీ ఒకోదమ్ములాగి మొత్తం రెండొందలు చుట్టల్నీ మింగేస్తా.

స్నేహితుడు: హోరి మీ! ఎలా చేస్తారండీ! ఆశ్చర్యం!

మంత్రిగారు: సింపుల్! మా మేనమామకి చుట్టల వ్యాపారం వుందిలెండి. అక్కడనుంచి టోకుగా తెప్పించుకుంటా చుట్టలు.

"అందమైన అమ్మాయిల్ని చూస్తే యిప్పటి యువకులు పళ్ళికలిస్తారు. కాని డబ్బు తోడుగా లేనిదే అందానికి శోభ రాదని వాళ్ళకి తెలీదు పాపం: మాట వరసకు నిన్నే తీసుకుందాం. ఒక సామాన్యుని భార్యవైతే నువ్విలా వుంటావా? వంటగదిలో వూపిరి తిరగనివ్వని పొగలో వుక్కిరిబిక్కిరవుతుండే దానివి. ఇప్పుడు మాకు— అచ్చంగా అప్సరసలానే వున్నావు"? అని నవ్వుతూ ఆమె భుజమ్మీద చేయివేశాడు.

"మీరు మరీను" సిగ్గుపడిపోయింది జానకి.

ఇద్దరూ గేటుదాటి బైటపడ్డారు. కారు రెడీగా వుంది. సామానువెనక వేయించి యిరువురూ కారులో కూచున్నారు. కారు బుర్రుమంటూ సాగిపోయింది. కాస్త దూరంలో నిల్చుని సిగరెట్ ముట్టిస్తున్న శేఖరం కసిగా గొణుక్కున్నాడు.

"ఛీ! ధన వ్యామోహం ఎంతయినా చేయిస్తుంది."

★

మామగారి సైకిలు

సాయంత్రం నాలుగున్నరగంటలు కావొస్తూంది. మేడగదిలో కూర్చుని పక్కపాడి సములుడూ ఆ దినమే వచ్చిన కొత్తపత్రిక తిరగవేస్తున్నా. సన్న సన్నగా రేడియో సిలోన్‌నుంచి తెలుగుపాటలు వినవస్తున్నాయి. శ్రీమతిమాత్రం కాలుకాలిన పిల్లిలా, మాటి మాటికి మేడ వరండాలోకి వెళ్లి కృష్ణ వస్తున్నాడేమోనని ఆశగా చూస్తూంది. కొంతసేపటికి చిన్నబుచ్చుకున్న ముఖంతో లోనికివచ్చి "వాడు ఎప్పుడూ ఇంతే. అసలు మనం సినీమాకు వెళ్తాం ఎడ్వాన్స్‌టిక్కట్లు తేవాలి అన్న మాటే మరచిపోయిఉంటాడు" అంది నిరుత్సాహంగా. ఆమె ముఖంచూస్తే చెడ్డ జాలి వేసింది.

"బాగా నేఉంది. అయితే నన్నేం చెయ్యమంటావు?" అన్నా.

"పోనీ మీరె వెళ్ళి అడ్వాన్సుటిక్కట్లు కొనుక్కునిరండి. ఆ తరువాత ఇద్దరంకలిసి వెళ్దాం" అంది.

మా వివాహమై ఇంకా మూడు నెలలైనా కాలేదు. కొత్తమోజు. దానికితోడు ఒకరిని ఒకరు అర్థంచేసుకుని ఎంతో అన్యోన్యంగా రోజులు గడుపుతున్నాం. పైగా ఉద్యోగ రీత్యా తెలుగుదేశానికి దూరంగా ఉండడం నుంచి తెలుగుదేశంలో ఉన్న ఈ వారం రోజులలోనైనా వీలైనన్ని తెలుగు సినీమాలు చూడకపోతే ఆ తరువాత ఎంతో కాలం దాకా ఎలాగూ వీలుపడదు. అంచేత కొస్త బద్ధకంగా ఉన్నా లేని ఓపిక తెచ్చుకుని, శ్రీమతి సలహాను పాటించి బట్టలువేసుకుని, ఎడ్వాన్సు టిక్కట్లు కొనడానికై బయలుదేరా.

తీరా బయలుదేరేముందు "ఇదుగో చూడండి. మా నాన్నగారి సైకిలు తీసుకుని వెళ్లండి, ఇట్టే వచ్చేద్దురుగాని" అంది.

ఇదీ బాగానే ఉందనుకొని మా మామగారి సైకిలుని ఒక్కసారి పరీక్షగాచూశా.

అంతవరకూ నిజానికి నా దృష్టి ఆ సైకిలుమీద ఎన్నడూ పడలేదనే చెప్పాలి. బహుశా హెర్క్యులెస్‌సంస్థ స్థాపించినపుడు మొదటి సారిగా తయారుచేసిన సైకిలు మామగారి పూర్వీకు లెవ్వరికో ఇచ్చిఉంటారు, (డబ్బుకే అనుకోండి.) ఆ తరువాత అది వంశపారంపర్యంగా ఒకరి తరువాత ఒకరికి, తండ్రీకొడుకుల మధ్య వెలలేని కానుకగాను చేతులుమారుతూ కొన్నితరాల వ్యక్తులకు తన శాయశక్తులా సేవ చేసి చేసి కొసకు తన యావచ్ఛక్తినీ, సౌందర్యాన్నీ పోగొట్టుకుని, అవయవలోపంతో అస్థిపంజరంలా ఉండి కూడా, విశ్వాసాన్ని కోల్పోకుండా ప్రస్తుతం మా మామగారి కాళ్లక్రింద నలుగుతూంది. నిజానికి ఇలాంటిసైకిలు తొక్కడానికి నాకు అర్హత లేదనిపించి, పైగా

పి. నరసింగరావు

తొక్కడం నావల్ల కాదేమోనని భయపడి ఇక సైకిలు బాగులేదనీ, పాతదనీ శ్రీమతి మనస్సు నొప్పించడం ఇష్టంలేక "లక్ష్మీ ఇప్పుడేగా వద్దంటున్నా వినకుండా బలవంతంగా కడుపునిండా ఫలహారంపెట్టేవు? ఈ మధ్య బాగా అలవాటు తప్పడంనుంచి వెంటనే సైకిలుతొక్కితే ఆయాసం వస్తుందేమో? అంచేత రిక్షాలోనే వెళ్లివస్తా. అదే రిక్షాలో తిరిగి మనంఇద్దరం వెళ్లిపోవచ్చు ఏం? అన్నా.

అప్పటికే వ్యవధి దాటిపోతూ ఉండడంనుంచి "సరే వేగం వెళ్ళిరండి. ఈ లోగా నేనూ సిద్ధంగా ఉంటా" అంది.

బ్రతుకు జీవుడా అనుకుని బయలుదేరా.

* * *

ఆ మర్నాడు ఉదయం తొమ్మిది గంటలకల్లా నిత్యకృత్యాలన్నీ పూర్తిచేసుకుని టిప్‌టాప్‌గా తయారై ఎగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరుగా పనిచేస్తున్న నా స్నేహితుడు వెంకట్రావు వద్దకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నా.

శ్రీమతి రెండోసారి ఒకకప్పుడు వేడివేడి కాఫీ ఇచ్చి, "ఎగ్రికల్చరల్ ఫారం సుమారు మూడుమైళ్ళుంటుంది. ఎలా వెళ్దామనుకుంటున్నారు?" అంది నా ముఖంలోకి చూస్తూ.

"సిటీబస్‌లో వెళ్తా" అన్నా ధీమాగా.

"ఆ పక్క సిటీబస్సులు వెళ్ళవు. రూటు బస్సులుకూడా ఏ రెండు మూడు గంటలకో గాని ఒకసారి దొరకవు", అంది.

"సరే అలా అయితే ఒక రిక్షా మాట్లాడుకొని వెళ్ళివస్తా" అన్నా.

"మాటిమాటికి రిక్షాలకు తెగఖర్చుపెడుతున్నారు. ఎంత మూటగట్టుకు వచ్చారేం? అందుకే నెలకు నూటఏభై రూపాయిలు వస్తున్నా మీకు సరిపోవడంలేదు" అంది.

"అయితే నన్నేం చెయ్యమంటావు?" అన్నా ఏ ఆలోచనాపాలుపోక.

"చక్కగా మా నాన్నగారి సైకిలు తీసుకునివెళ్ళి పదకొండు గంటలకల్లా తిరిగి వచ్చెయ్యండి. కానీ ఖర్చుండదు", అంది.

"మరి మీ నాన్నగారు ఆఫీసుకువెళ్లరా?" అన్నా.

"నిన్ననూ ఈ వేళా, ఏదో కోర్టుపని ఉందిట. అంచేత సైకిలు తీసుకువెళ్ళడం లేదు".

"అదికాదు లక్ష్మీ. అది మీ ముత్తాతల సొత్తు. దాన్ని చూస్తేనే భయమేస్తుంది. అసలు నడుస్తుందా?" అన్నా నవ్వుతూ.

ఆమె ముఖం కొస్త చిన్నది చేసుకుని, "కొస్త పాతదైందని మీకన్నీ వేళాకోళాలే. మరీ అంతపనికి రాకపోతే మా నాన్నగారు రోజూ దానిమీద ఎలాగు వెళ్తున్నారో?" అంది.

ఇంకా ఏదో సర్ది చెప్దామని ప్రయత్నిస్తున్న నన్ను చెప్పనియ్యకుండా, "ఆ బంట్రోతు ఉన్నాడన్నమాటే గాని ఎంత చెప్పినా ఒక్కనాడైనా ఆ సైకిలు తుడవడు. ఇక కిష్టిగాడి సంగతి అసలే చెప్పక్కరలేదు. రాత్రి పగలూ సందుదొరికినప్పుడల్లా దానిమీదే సవారి. అంచేతే అలా పాతదానిలా తయారయిందికాని, దానికేం బంగారం లాంటిది! నిర్భయంగా మీరు తీసుకు వెళ్ళండి", అంది గుక్కతిప్పుకోకుండా.

ఇది స్వల్ప విషయం. దీనికోసం పోనని, కాదనీ, వాదన లెందుకని "సరేలే దీనిమీదే వెళ్ళివస్తా" అని సైకిలు తీసుకుని బయలుదేర బోతున్నా.

"ఉండండి ఉండండి" అని శ్రీమతి ఒక పాతగుడ్డ తీసుకువచ్చి హేండిల్‌బారు, సీటు, వగైరాలు కొస్త తుడిచి 'ఇక వెళ్ళండి' అని నవ్వుముఖంతో వీడ్కోలు ఇచ్చింది.

తీవ్రమైన మశూచికం పడ్డవాడి ముఖంలా హేండిల్ బారు రూపురేఖలు లేకుండా గంట్లతోనూ, సొట్టలతోనూ నిండిపోయింది. ఒక పెడల్ కఱ్ఱది. మరొక పెడల్ అసలే లేదు. కేవలం ఇనుప ఊసమాత్రం ఆధారం చేసుకుని తొక్కాలి. ముందు చక్రం బ్రేకు పూర్తిగా తీసివేయబడి ఉంది. ఇక ఒకొక్క టైరుకు ఎన్నెన్ని అతుకులు ఉన్నాయో ఆ భగవంతుడికే తెలియాలి. ఇక ఇలా సైకిలుకున్న లోపాలన్ని ఎంచుతూ కూర్చుంటే మరింత నిరుత్సాహంగా ఉంటుందనుకుని, ఆలస్యం చెయ్యకుండా సైకిలు వీధిలోకి తీసుకువెళ్ళి ఆసీనుణ్ణి అయ్యా.

మా మామగారి ఇల్లు బాగా ఎత్తయిన ప్రదేశంలో ఉండడంనుంచి రెండు మూడు ఫర్లాంగులు తొక్కనక్కర లేకుండానే సదుపాయంగా వెళ్ళిపోయా...

ఇక బాధలేదు. తేలిగ్గా వెళ్ళి రావచ్చు అనుకుని ధీమాగా తొక్కుతున్నా. ఇంతలో ఎగుబాటు, గతుకులరోడ్డు వచ్చింది. దాంతో బెల్ కొట్టక్కరలేకుండానే ఫైరింజన్ గంటలా మ్రోగనారంభించింది. దీనికితోడు వెనక మడ్ గార్డు బోల్టు ఊడిపోవడం నుంచి కాబోలు ఒకటే బడబడ చప్పుడు. అలా సుమారు పది గజాలు వెళ్ళేనో లేదో పటపట పళ్ళుకొఱికి చైను కాస్తా జారిపోయింది. 'చచ్చాంరా భగవంతుడా' అనుకుని క్రిందకు దిగి చైను ఎక్కించి మళ్ళీ కూర్చున్నా. సైకిలు తొక్కుతున్నానన్నమాటే గాని ప్రతీపదిగజాలకు ఒకసారి చైనుజారిపోతూనే ఉంది. దిగి చైను ఎక్కిస్తున్నా. పంట్లానికి పిన్నులుగాని క్లిప్పులుగాని పెట్టుకోకపోవడం నుంచి అడుగున నల్లగా తయారైంది. ఇక చేతుల మాట చెప్పక్కరలేదు. వేళ్ళన్ని నల్లగా జిడ్డుతో నిండిపోయాయి. పోనీ ఏదైనా సైకిలుషాపు కనిపిస్తే తాత్కాలికంగానైనా బాగుచేయిద్దామంటే ఎక్కడా కనబడలేదు. సరే, 'రోట్లో తలపెట్టిన తర్వాత రోకలిపోటుకు వెరచేదేముం'దని 'ఏమయితే అది ఔతుంది. అంతగా నడవకపోతే నడిపించుకుని వెళ్ళవచ్చును కదా' అనుకుని ముందుకు పడుతూ లేస్తూ సాగిపోతున్నా. ఎలాగయితేనేం ఎగుబాటంతా దాటి ఊరవతల ఉన్న నాలుగురోడ్ల కూడలికి వచ్చా. ఎలా పసిగట్టేడో గాని, నాపాలిటి యమధర్మరాజులా, ఆమడదూరం ఉండగానే, ఆమధ్య నిలబడ్డ పోలీసు "ఏమండోయ్ సార్ మిమ్మల్నే. ఇలారండి", ఒక్క గావుకేక వేశాడు. తప్పని సరిగా దగ్గరకు వెళ్ళా...

ఒక్కసారి ఎగాదిగా సైకిలునూ, నన్నూ పరీక్షించి, "ఏదండీ ముందుచక్రం బ్రేకు ఏదీ? ఏది బెల్ మ్రోగదేం?" మీ పేరూ వగైరాలు చెప్పండి అని ఆరంభించాడు.

అదేం ఖర్మమోగాని అంతవరకూ ఫైరింజనులా మ్రోగుతున్న బెల్ ఆ కానిస్టేబుల్ చెయ్యి పడేసరికి పక్షవాతంవచ్చి నోరు పడిపోయినట్టుగా ఊరుకుంది.

కాస్త ధైర్యం కూడగట్టుకుని "అదేమిటయ్యా వెనుక బ్రేకు ఉంది చాలదూ?" అన్నా.

"అబ్బే ఈఊర్లో అది పనికిరాదు. రెండు బ్రేకులూ ఉండి తీరాలి. అదిగాక మీ బెల్ పనికిరాదు. పైగా రాంగ్ సైడునవస్తున్నారు" అని దబాయించాడు.

"ఈ వేళ ఉండి రేపు వెళ్ళిపోవలసిన వాణ్ణి నన్ను పట్టుకుని బాధిస్తే నీకేంవస్తుందయ్యా" అన్నా ఎలాగైనా ఈ పీడ వదిలించుకుదామని.

ఇంతలో ఆ ప్రక్కనే ఉన్న హెడ్ కానిస్టేబుల్ కాస్త దగ్గరగా వచ్చి, "అబ్బ ప్రొద్దుటనుంచీ కాఫీతాగలేదయ్యా"అంటూ కానిస్టేబులుతో తన కష్టసుఖాలు చెప్పుకున్నాడు.

ఇక వీళ్ళతో పేచీలుపడి లాభంలేదు. ఆ తరువాత కోర్టులవెంట ఎవడు తిరుగుతాడనుకొని పర్సులోనుంచి ఓ అర్ధరూపాయి తీసి చదివించుకున్నా.

చిరునవ్వు ముఖంతో ఆ అర్ధరూపాయి అందుకుని "చూడండిసార్. ఈ సైకిలుకు లైసెన్సుకూడా ఉన్నట్లు లేదు. ఇలా తిన్నగా వెళ్ళేరంటే అక్కడ మ్యునిసిపాలిటీవాళ్ళు కాచుకుని కూర్చున్నారు. అంచేత ఈ పక్క సందులో నుంచి వెళ్ళిపొండి" అని సలహా యిచ్చేడు.

సరేనని పక్కసందులోంచి బయలుదేరా. రోడ్డుకూడా బాగానే ఉంది. ఓ ఫర్లాంగు వెళ్ళేనో లేదో ఏవరో మంత్రించినట్లు ఫ్రీవీలు పని చెయ్యడం మానివేసింది. క్రిందకు దిగేసరికి, సీటుకూడా నాతోబాటే లేచి క్రిందపడింది. అర్ధాంగిని మనస్సులోనే తిట్టుకుంటూ కిందపడ్డ సీటుతీసి ధూళిదులిపి మళ్ళీ యథాతథంగా అమర్చేను. కాని ఎంత ప్రయత్నించినా పనిచెయ్యక కూర్చున్న ఫ్రీవీలును ఏంచెయ్యాలో తోచక దిక్కులు చూస్తున్నా. ఇంతలో ఆ తోవనే సైకిలుమీద వెళ్తున్న ఆసామి నన్ను చూచి

"ఏమయిందండీ?" అన్నాడు.

"ఫ్రీవీలు పని చెయ్యడంలేదు" అన్నా. అతను తన సైకిలుకు స్టేండువేసి, నా సైకిలును పుచ్చుకుని రెండుమూడు సార్లుమీదకు ఎత్తి నేలను పడేశాడు. దాంతో ఫ్రీవీలు సర్దుకుంది.

"చూడండి. పెడల్సు వెనక్కు తొక్కారంటే మళ్లీ ఫ్రీవీలు జారిపోవచ్చు" అని సలహాయిచ్చి అతను తన సైకిలు ఎక్కేడు.

ఆయనకు థేంక్సుచెప్పి మళ్ళీ బయలుదేరా...

ఎలాగయితేనేం అష్టకష్టాలూ పడి సుమారు పదకొండు గంటలకల్లా ఫారం చేరుకున్నా—

తలనొప్పితో, మనస్సు ఎంతో చికాకుగా ఉన్నా, వెంకట్రావు ఆదరణతోనూ, తియ్యటి కబుర్లతోనూ కొద్దిసేపట్లోనే మళ్లీ మామూలు మనిషిని అయ్యాను. ఎక్స్పెరిమెంటల్ బేసిస్ క్రింద, ఫారంలో పెంచుతున్న రకరకాల పళ్ళచెట్లు, పువ్వులచెట్లు, చూపించాడు. ప్రత్యేకమైన శ్రద్ధతో, ఆధునికమైన పద్ధతులతో పెంచిన, చెట్ల, మొక్కల, కాయలు, పువ్వులు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించాయి. ఎంతగానో ఆకర్షించాయి.

తీరా నేను బయలుదేరి వచ్చేముందు, 'నీ మామగారి సైకిలు వదిలివెయ్యి. మా బంట్రోతు తెచ్చి మీ ఇంటికి ఇస్తాడు. నువ్వు మా ఆఫీసు సైకిలుమీద వెళ్ళిపో" అన్నాడు.

'అలాగే' అన్నా.

"అయితే శ్రీమతితో కూడా కొత్తకాపురానికై ఎల్లుండి బయలుదేరడం ఖాయం అన్నమాట" అన్నాడు నవ్వుతూ...

"లేకపోతే ఇంకా ఎంతకాలం అలా ఉండికూడా వంటరిజీవితం గడపమంటావు?" అన్నా.

ఇద్దరం నవ్వుకున్నాం. శెలవు తీసుకుని ఇంటిముఖం పట్టేను...

* * *

సైకిలు కొత్తదేమో సునాయాసంగా ఇరవై నిముషాలలో ఇలు చేరుకున్నా. అప్పటికి పన్నెండున్నర కావొస్తూంది.

(55-వ పేజీ చూడండి)



ఆంధ్ర మహాభారతము

ఆదిపర్వము - సప్తమాశ్వాసము

క. మునినాథ నాకు సత్సుత,జననం బగునట్టి క్రతువు సద్విధిఁ గావిం
చినఁ గృతకృత్యుఁడ నగుదుం, గొను మిచ్చెద నీకు లక్ష గోధేనువులన్.

వ. అనిన నుపయాజుం డే నిట్టిఫలంబు నపేక్షింప నెవ్వరేని ఫలార్థులగుదు రందుల కేఁగు మనిన ద్రుపదుండు వాని వెండియు నొక్కసంవత్సరం బారాధించిన నమ్ముని వాని కిట్లనియె.

తే. అనఘచరితుఁడు మాయన్న వనములోనఁ
జనుచు నొక్కనాఁ డొక్కపం డొనరఁ గాంచి
కొనియె శుచి యగు శుచియుఁ గా దని యెఱుంగఁ
బడని భూమితలంబుపైఁ బడినదాని.

వ ఫలార్థి యయినవాఁడు తత్ఫలానుబంధంబులయిన దోషంబులు పరికింపండు గావున నమ్మునివరుండు నీయభిమతంబు సేయుం బొమ్మనిన ద్రుపదుం డరిగి సంహితాధ్యయనాదు లయిన పంచమహాయజ్ఞంబులు సేయుచు శిలోంఛవృత్తి భైక్ష సంధారిత కుటుంబభారుండై ఘోరతపోవృత్తినున్న యాజుంగని నమస్కరించి యిట్లనియె

క. మునినాథ నాకు సత్సుత,జననం బగునట్టి క్రతువు సద్విధిఁ గావిం
చినఁ గృతకృత్యుఁడ నగుదుం, గొను మిచ్చెద నీకు లక్ష గోధేనువులన్.

క. భారతవంశాచార్యుఁడ, భారద్వాజుండు నా కపాయము సేసెఁ
ఘోరాజి నతని నోర్చున,పారపరాక్రము సుపుత్త్రుఁ బడయగవలయున్.

క. షడరత్నిధనుర్ధరుఁ డై,య్యెడ నజితుఁడు గాన వాని హీనుంగాఁ జే
యుడు నాకుఁ జతుర్వర్గము,వడయుట యని వృషతసుతుఁడు ప్రార్థించె మునిన్.

వ. యాజుండును యాజకత్వంబున కొడంబడి నీకోర్కికిం దగినయట్టి కొడుకునుం గూఁతురుం బుట్టుదు రొడకుండు మనిన యజ్ఞోపకరణద్రవ్యంబులు సమకట్టికొని యథావిధి నుపయాజుండు సహాయుండుగా సౌత్రామణి యయిన కోకిలాదేవి పత్నిగా ద్రుపదుండు పుత్త్రకామేష్టి సేసిన నందు మంత్రాహుతులం దృప్తుండయిన యగ్నిదేవువలన.

క. జ్వాలాభీలాంగుఁడు శర,వాలబృహచ్చాపధరుఁడు వరవర్మకిరీ
టాలంకారుఁడు వహ్నియ,పోలె రథారూఢుఁ డొక్క పుత్త్రుఁడు పుట్టెన్.

వ. మఱియు.

తరలము. కులపవిత్ర సితేతరోత్పల కోమలామలవర్ణ యు
త్పలసుగంధి లసన్మహోత్పలపత్త్రనేత్ర యరాళకుం
తలవిభాసిని దివ్యతేజముఁ దాల్చి యొక్క కుమారి త
జ్జ్వలనకుండమునందుఁ బుట్టెఁ బ్రసన్నమూర్తి ముదంబుతోన్.

వ. ఇట్లు పుట్టిన కొడుకునకుం గూఁతునకు ధృష్టద్యుమ్నుండును గృష్ణయు నను నామంబు లాకాశవాణి జనవినుతంబుగా నుచ్చరించె నట్లు ద్రుపదుండు లబ్ధసంతానుం డయి సంతసిల్లి యాజునకు యథోక్తదక్షిణ లిచ్చి బ్రాహ్మణులం బూజించి ధృష్టద్యుమ్నుని ధనుర్వేదపారగుం జేయించి యున్నంత నక్కన్య యిపుడు వివాహప్రాప్త యయిన.

ద్రౌపదీవివాహ ప్రయత్నము

ఉ. మానితులైన పాండవకుమారులుఁ గుంతియు లక్కయింట ను
గ్రానలదగ్ధులై రని ధరామరముఖ్యు లెఱింగి చెప్పఁగా
నానరనాయకుండు విని యాతతశోకమహానలజ్వల
న్మానసుఁ డయ్యె బంధుజన మంత్రిపురోహితవిప్రసన్నిధిన్.

వ మఱియును.

సీ. ఇంద్రసమానున కిందీవరశ్యాము,సుందరాంగున కింద్ర నందనునకు
దేవిఁగాఁ బ్రీతితో దీని నీ గాంచితిఁ నని యున్నచో విధాతృనకు నిట్లు
పాడియె విఘ్న మూ పాదింప నిమ్మహా,ధ్వరమునఁ బుట్టిన సరసిజాక్షి
నే నెట్టు లొరులకు నీనేర్తు నని దుఃఖ,పరవశుఁ డయి యున్న ధరణిపతికిఁ

ఆ. దత్పురోహితుండు దా నిట్టు లనియె న,ప్పాండవులనుగుఱిఁచి బహువిధంబు
లగునిమిత్తములు నయంబునఁ జూచితి, నెగ్గు లేదు వారి కెల్ల లగ్గు.

వ. తొల్లి దేవేంద్రుండు గొండొకకాలం బదృశ్యుండై యుండిన నతనిం గానక శచీదేవి శోకింపఁబోయిన నుపశ్రుతిం జేసి బృహస్పతి దానికి దేవేంద్రాగమనంబు సెప్పెనని వేదవచనంబుల వినంబడుం గావున నేను నుపశ్రుతిం జూచితి నిది దప్పదు పాండవులు పరలోకగతులుగారు పరమానందంబున నున్నవారు వార లెందుండియు నిందులకు వత్తురు నీవును నుచిత్తుండవయి స్వయంవరం బిప్పురంబున ఘోషింపం బంపు మిది కన్యాదానంబునందు రాజులకు శాస్త్రచోదితం బనినం బురోహితువచనంబునం జేసి యాఱడి ద్రుపదుండు నేఁటికి దెబ్బదియేనగుదివసంబునం బౌషమాసంబున శుక్లపక్షంబున నష్టమియు రోహిణినాఁడు స్వయంవరం బని ఘోషింపం బంచి.

క. ఎవ్వరికిని మోపెట్టను, దివ్వను శక్యంబు గాని దృఢకార్ముకముం
చవ్వె దివమునఁ దిరిగెడు,నవ్విలసత్కనకమత్స్య యంత్రముఁ జేసెన్.

క. ధరణిఁ గల రాజు లెల్లను, బురుడునఁ గాంపిల్యనగరమున కరిగెద రొం
డొరులం గడవఁగ నని భూ,సురవరుఁ డెఱిగించెఁ బృషతసుతుకథయెల్లన్.

వ దాని విని పాండునందను లందులకుం బోవనున్నఁ గొడుకులయభిప్రాయం బెఱింగి కుంతీదేవి యిట్లనియె.

క. కడుఁ బెద్దకాల ముండితి, మొడఁబడి యిం దెంతకాల మున్నను మన క
య్యెడులాభ మేమి మఱి యె,ప్పుడు నుచితమె యొరులయిండ్ల పొత్తున నుండన్.

వ దక్షిణపాంచాలంబు గరంబు రమ్యం బనియును బాంచాలపతి పరమధార్మికుం డనియును వింటిమి మఱి యట్లుంగాక.

క. అడుగకయు విప్రవరులకు, నడరఁగ నద్దేశమున గృహస్థులు భక్తిం
గుడువఁగఁ బెట్టుదు రెప్పుడుఁ, గడుహృద్యము లయిన మోదకంబులతోడన్.

వ. అందులకుం బోవుద మనినం గొడుకులెల్ల నట్లె యని మీపంచినవిధంబ చేయంకలవార మని యొడంబడి తమయున్న యింటి బ్రాహ్మణునకుం జెప్పి వీడ్కొని.

పాండవులు ద్రుపదుపురంబున కరుగుచు వ్యాసమహర్షిం గనుట


చ. ఉరుసరసీవనంబులు మహోగ్రనగంబులు నేఱులుఁ సుదు
స్తరవిపినంబులుం గడిచి ధన్యులు పాండుకుమారకుల్ నిరం
తరగతి నేఁగుచుం గనిరి ధర్మసమేతుఁ బితామహుం దమో
హరు హరిమూర్తి నార్తిహరు నాదిమునీంద్రుఁ బరాశరాత్మజున్.

వ. కని వినయమ్మున నమ్మునీంద్రునకు నందఱు నమస్కారంబు సేసిన వారలం జూచి కరుణారసపూరితాంతఃకరణుం డయి వ్యాసభట్టారకుం డిట్లనియె.

క. ధర్మసుతుఁ డున్నచోటను, ధర్మువునకు హాని గలదె ధారుణి నైనం
ధర్మువ తాత్పర్యముగా, నిర్మలమతి నెగడు నది వినీతాత్ముల రై.

మూషికా భూషణ్

"ఒరేయ్ సత్యంగారూ"



(కథాకాలం 1920-24)

"ఏరోయ్ సత్యంగారూ." బయటినుంచి పొలికేక వినిపించింది."

సరసమ్మగారికి అరికాలిమంట నసాళానికి అంటింది. భోజనంచేస్తూఉన్న భర్తవైపు చురచురా చూచారు. ఆయన అపరబుద్ధుడులా వంచినతల పైకిఎత్తకుండా సెమరువేస్తూ ఉన్నాడు.

"ఒరేయ్ ఇన్‌స్పెక్టర్ గారూ, భోజనం చేస్తున్నావేమిట్రా పంతులుగారూ" బయటినుంచి తిరిగి పొలికేక వినిపించింది.

భర్త ఉలకలేదు. పలకాలేదు. సరసమ్మగారు కోపంతో వణికిపోయారు. చేతిలో నేయిగిన్నె క్రిందపడింది. సరసమ్మగారు ఊరక ఉండలేకపోయారు. భర్తను ఉద్దేశించి కోపంతో సాధింపు ప్రారంభించారు.

"ఏమండీ, అతగాడు గౌరవం మర్యాద లేకుండా అలా పిలుస్తూఉంటే ఎన్నాళ్ళని మాట్లాడక ఊరుకుంటారు? బుద్ధివచ్చేలా ఇంతగడ్డి పెట్టరాదుటండీ? పైగా వీధిలోంచి ఏమిటా కేకలు? ఎవరుఅయినా వింటే ఏం బాగుంటుంది? చాలా అసహ్యంగా ఉందండీ. నేనైతే మొగం తగలేద్దును" అన్నారు ఆమె.

రెవెన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ తంగెళ్ళ వీర వెంకట సుబ్రహ్మణ్య సత్యనారాయణరావు పంతులుగారు భార్యకు వినిపించకుండా లోపలే ఒక నిట్టూర్పు విడిచారు. ఆవతలి మనిషి సంగతి పాపం! భార్యకు తెలియగు. పెద్దమనిషితరహా అని, గౌరవమర్యాదలు అని ఏవో మడిగట్లు పెట్టుకొని సామాన్యులు జీవితాలు గడుపుతారు. బయటినుంచి పొలికేకలు పెట్టే మనిషి, అలాంటివాటికి అతీతుడు. ఏమైనా అంటే కథ మరింత చెడుతుంది. బ్రతుకు ఇంకా దుర్భరం అవుతుంది. ఇప్పటి మట్టుకు ఈ పీడ సహించడంకన్న మార్గం లేదు. సరసమ్మగారి మాటలు వింటే చివరికి పీక తెగకోసుకోనవలసినగతి పట్టుతుంది.

భార్యమాటకు సమాధానం చెప్పటానికి సత్యంగారు ప్రయత్నించలేదు.

"నెయ్యి ఒలికింది. ఎత్తు" అని నీరసంగా అని భోజనం ముగించుకొని వీధిగదిలోనికి వెళ్ళిపోయారు ఇన్‌స్పెక్టరుగారు.

కోపం సంబాళించుకొనలేక సరసమ్మగారు భర్తవెళ్ళినవైపు శూన్యంగా చూస్తూ అలానే నిల్చుండిపోయారు.

* * *

అది అమలాపురంతాలూకా - సబ్‌డివిజన్‌లో-గ్రామం. సత్యంగారు ఆగ్రామానికి వచ్చి రెండేళ్లు కావచ్చింది. ఏడాదిన్నర పాటు జీవితం ప్రశాంతంగా గడిచిపోయింది.

వెంకటరాజు ఆ ఊరు ఎప్పుడువచ్చాడో తెలియదు. ఆతనితో పరిచయం ఏర్పడడంతో సత్యంగారి జీవితం తారుమారు అయింది.

రెవెన్యూ ఇన్‌స్పెక్టరు ఉద్యోగం వస్తుతః చాలాచిన్నది. అయితే ఏం? అంత చిన్న ఉద్యోగికూడా తన ఫిర్కాలో కలెక్టరులా బ్రతుకుతున్న రోజులు అవి. కానీకి రూపాయి విలువ ఉన్న పుణ్యకాలం అది. బస్తాధాన్యం రెండుం పావలాకు ఇస్తాను నాయనా తీసుకొంటావా అని బ్రతిమాలినా "తరువాత వస్తాలెండి" అంటూ షాహుకార్లు దాటవేస్తున్న యుగం అది.

రెవెన్యూ ఇన్‌స్పెక్టరుగారికి కొదవ ఏమీ లేదు. ఏమీ కొనవలసిన అవసరమూ లేదు. అవసరాలుగురించి చెప్పనక్కరలేదు. అవే తీరిపోతూ ఉంటాయి. కోరికలు ఏమైనా ఉంటే ఊదడం తరువాయి నెరవేరిపోతాయి. ఇన్‌స్పెక్టరు కలెక్టరు అయితే ఇన్‌స్పెక్టర్ సతీమణి జమీందారిణి. గ్రామంలో ఎక్కడ అయినా ఆమెదే అగ్రతాంబూలం. ఇన్‌స్పెక్టర్ గారి బిడ్డడు చిన్న జమీందారు. కాలుక్రింద పెట్టనివ్వరు. దేవుడు ఇచ్చిన కాళ్ళకు పని ఉండదు, స్వారీకి అలవాటుపడితే చాలు.

సత్యంగారు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గా పనిచేసిన మొదటి ఫిర్కా అది. ఇన్‌స్పెక్టర్

అంటే ఇలా ఉండాలి, అలా మాట్లాడాలి, దర్జా చూపాలి, తేలికగా నవ్వరాదు అని గిరి గీసుకొని వచ్చాడాయన ఊరిలో రాజులు అధికం పెద్దకుటుంబాలు, సంపన్నమైన కుటుంబాలు అన్నీ క్షత్రియుల కుటుంబాలే కనుక సత్యంగారి అంచనా ప్రకారం జీవితం సాగిపోవడానికి ఏలాంటి ఆటంకమూ లేకుండా పోయింది

ఇన్‌స్పెక్టరుగారి భార్య సరసమ్మగారు కూడా దర్జాగా బ్రతకడానికి అలవాటు పడ్డారు ఇన్‌స్పెక్టరుగారి ఏకైక కుమారుడు రామం ప్రభుత్వనౌకర్ల భుజాల మీద స్వారీకి అలవాటుపడ్డాడు ప్రభుత్వనౌకర్లు ఇన్‌స్పెక్టరుగారి స్వంతనౌకర్లే కాదంటే వారి బ్రతుకు కడతేరదు కదా!

ఇదంతా మధురమైన స్వప్నం ఈ స్వప్నాన్ని పీడకలగా మార్చిన రాక్షసుడు వెంకటరాజు

* * *

గౌరవమర్యాదలు క్షత్రియుల సొమ్ము వారిలో ఒక సంప్రదాయం ఉంది సాధారణంగా ఒక గ్రామంలో ఉండే క్షత్రియులు అందరూ ఒకేవంశంవారు అయి ఉంటారు కనీసం సన్నిహితమైన బంధుత్వం అయినా ఉంటుంది ఒకరి ఇంటికి గ్రామాంతరంనుంచి బంధువు ఎవరు వచ్చినా అతడు వరుసగా గ్రామంలో అన్ని కుటుంబాల ఆతిథ్యము పుడిసిపుచ్చుకొంటేతప్ప ఆ గ్రామంనుంచి బయటపడడానికి వీలు ఉండదు అందుచేత చుట్టపుచూపుగా వచ్చేవారు అర్థసంవత్సరమో కాదంటే సంవత్సరమో గ్రామం పొలిమేరకూడా దాటరు

అది పూర్వకాలమేమో బంధువులు వస్తే సంతోషించేవారే కాని రోదించేవారు అరుదుగా కాని కనిపించేవారు కారు

వెంకటరాజుగారు తుని తాలూకా — గ్రామంనుంచి వచ్చారు సంపన్న కుటుంబానికి చెందిన సోమరాజుగారికి కడుగొట్టు బావమరది కనుక గ్రామంలో కావలసినవారందరూ బావా అనే ఆయనను సంబోధించేవారు దానికితోడు వెంకటరాజుగారికి ఒక ప్రత్యేకత ఉంది అయన ఎవరినీ ఎప్పుడూ గౌరవించి ఎరుగరు, దేనిమీదా శ్రద్ధ లేదు కావలసినది లేదు అక్కర్లేనిది లేదు ఎప్పుడూ వెడనవ్వునవ్వుతూ ఉండడం తెలియక ఎవరు అయినా కోపం చూపించితే కొట్లాటకు సిద్ధం ముష్కరులలో ముష్కరుడు

వెంకటరాజుగారు గ్రామంలో ఉంటే ఉబుసుపోకకు ఆటంకం ఉండేదిగాదు విశేషాలు అన్నీ ఆయనతో పుట్టేవి ఆయన వచ్చినప్పుడల్లా కనీసం ఒక ఏడాదిఅయినా ఉండనిదే బంధువులు ఆయనను కదలనిచ్చేవారు కారు ఉన్నమాట ఏమంటే ఆ గ్రామంలోనే ఆయన స్థిరనివాసం ఏ కొన్నాడు



★ 'ఒరేయ్ సత్యంగారూ' ★

వెంకటరాజుగారి బావగారు సోమరాజుగారు సరసులు. ఆయనలో స్వల్పమైన చిలిపితనంకూడా ఉంది.

సోమరాజుగారు ఎవరి విషయంలో అయినా విశేషమైన గౌరవ మర్యాదలు చూపేవారు. ఇది ఆయనకు సహజమైన ప్రవృత్తి. వయసులోకూడా పెద్దలు.

రెవిన్యూ ఇన్‌స్పెక్టరు సత్యంగారు గ్రామానికి వచ్చినప్పుడు ఆయనను ఆదరించి ఉండడానికి చక్కటి వసతి కల్పించినది సోమరాజుగారు. ఈ యువకుడు మొదట్లో ఎలా నడుచుకోవాలో తెలియక తికమక పడినప్పుడు వెంటబెట్టుకొని అడుగులు వేయడం నేర్పినది సోమరాజుగారు. కాని తరువాత తరువాత సత్యంగారు అధికారానికి మించిన దర్జా చూపించినప్పుడు సోమరాజుగారు నవ్వుకొన్నారు.

ఒకనాడు సత్యంగారితో పనిఉండి వారి గృహానికి సోమరాజుగారు వెళ్ళారు. సత్యంగారుమర్యాద చూపారు. కాని కుర్చీలోంచి లేవలేదు. సోమరాజుగారు ఔదాసీన్యం చూపలేదు.

వెంకటరాజుగారు వచ్చారు. వెంకటరాజుగారికి ప్రపంచంలో ఎవరన్నా భక్తి శ్రద్ధలు ఉన్నాయో లేవో కాని సోమరాజుగారి మీద మాత్రం అఖండమైన భక్తి గౌరవం వున్నాయి. కారణం ఒక్కటే. తాను బావగారిని ఎప్పుడూ ఏమీ అనేవాడు కాడు. ఎవరు అయినా బావగారి ప్రసక్తి తెచ్చినా సహించేవాడూ కాడు.

*　　*　　*

ఊళ్ళో బాడ్మింటన్ కోర్టు వుంది. సుర్రకారు ఖాళీ సమయాలలో బాడ్మింటన్ కోర్టులోనే మకాంపెట్టేవారు. పెద్దలు కూడా ఆడుతూ వుండేవారు.

సోమరాజుగారు గ్రామంలోకెల్లా నిపుణులు అయిన ఆటవాడుగా పేరు పొందారు. సోమరాజుగారితో పాటు రెవిన్యూ ఇన్‌స్పెక్టరు సత్యంగారు కూడా అప్పుడప్పుడు బాట్ పట్టుకొనేవారు.

వెంకటరాజుగారు గ్రామానికి వచ్చిన రెండుమూడు నెలలకు కాబోలు ఒకనాడు సోమరాజుగారు, సత్యంగారు ఆటకు వచ్చారు. వెంకటరాజుగారు అంతకు ముందునుంచి ఆటలో ఉన్నారు. సోమరాజుగారు బావమరదిని సత్యంగారికి పరిచయం చేశారు.

బావమరది వైపు తిరిగి "ఇన్‌స్పెక్టరుగారు దర్జాపురుషులు, అధికారులు, మర్యాద తెలిసినవారు, వారి విషయంలో మర్యాద తప్పకు సుమా" అని బావమరదిని హెచ్చరిస్తూ చిరునవ్వు విసిరారు సోమరాజుగారు.

ఎన్నడూ లేనిది బావగారు తనను అవిధంగా హెచ్చరించడం, చిరునవ్వు నవ్వడం గమనించాడు వెంకటరాజు. సత్యంగారి వైఖరికూడా పరిశీలించాడు. బావగారి ఇంగితం అర్థంచేసుకొన్నాడు.

సోమరాజుగారి బావమరది కదా అని వెంకటరాజును తమగృహానికి ఆహ్వానించారు ఇన్‌స్పెక్టరు సత్యంగారు. వెంకటరాజుగారు రాకపోకలు ప్రారంభించారు. దానిలో సత్యంగారికి రంపపుకోత ప్రారంభం అయింది.

*　　*　　*

వెంకటరాజు సంబోధన "పంతులుగారూ"తో ప్రారంభమై, "పంతులూ" లోకి దిగి "ఒరేయ్ పంతులూ" అయింది. "ఇన్‌స్పెక్టర్ గారూ" లోంచి "ఇన్‌స్పెక్టరూ" గామారి "ఒరేయి ఇన్‌స్పెక్టరూ" అయింది. లేకపోతే మర్యాద అమర్యాద అన్నీ కలిసేవి.

బాడ్మింటన్ కోర్టులో ఆటవేడిలో వచ్చిన ఈ పరిణామం ఊరివారు ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు. అలా కాకపోతే అందరు ఆశ్చర్యపడి ఉండేవారు. వెంకటరాజు మారిపోయాడేమోనని బెంగపడి ఉండేవారు.

కాని సత్యంగారు ఈ అవమానం సహించలేకపోయారు. బాడ్మింటన్ కోర్టులో ఎప్పుడుఅయినా చిరాకు పడితే "ఊరుకొంటారేమండీ ఇన్‌స్పెక్టరుగారూ, వెధవకి చీవాట్లు పెట్టండి" అని తోడి ఆటగాళ్ళు సలహా చెప్పేవారు. వెంకటరాజును మాత్రం ఏమీ అనేవారు కారు.

ఒకరోజు సోమరాజుగారు ఉండగానే ఈ భాగవతం నడిచింది. సత్యంగారు చిరాకుపడ్డారు.

"ఈ సుర్రకారుతో చేరితే అంతేనండి. మర్యాదకూడా దక్కదు" అన్నారు సోమరాజుగారు. బాడ్మింటన్ మానివేస్తే నీ బాగా ఉంటుందేమోనని సూచించారు. సత్యంగారు బాడ్మింటన్‌కోర్టుకు వెళ్ళడం మానుకొన్నారు. సోమరాజుగారు మాత్రం ఎప్పటివలె ఆట కాలక్షేపం సాగిస్తూనే ఉన్నారు.

అయితేమాత్రం ఏమి ప్రయోజనం? ఇప్పుడు పీడ సరాసరి సత్యంగారి ఇంట్లోనే మకాం పెట్టింది.

*　　*　　*

తెల్లవారడం తరువాయి. వెంకటరాజు చక్కా వచ్చేవాడు.

"ఏరోయ్ ఇన్‌స్పెక్టరూ, చుట్టలపెట్టె ఎక్కడ దాచారండీ" అంటూ వీధిగదిలో అడుగుపెట్టేవాడు.

ఒక చుట్టఇస్తే దండకమండలంలో నీళ్ళు ప్రోక్షిస్తాడని సత్యంగారికి అనుభవంవల్ల తెలుసు.

చుట్టలపెట్టె అందజేస్తే కాల్చినన్ని కాల్చి, ఇన్ని జేబులో వేసుకొని వెళ్ళిపోయేవాడు వెంకటరాజు.

చుట్టలు తక్కువగా ఉంటే ఉన్నవన్నీ స్వంతంచేసుకొని, "మధ్యాహ్నం వస్తాను, అప్పటికి చుట్టించి పెట్టరా సత్యంగారూ" అని చెప్పి వెళ్ళేవాడు.

చుట్టలపెట్టె ఖాళీగా ఉంటే నిజంగా ప్రమాదం వచ్చినట్టే. నౌకర్ని పిలిచి "ఇన్‌స్పెక్టరుగారికి చుట్టలు పట్రాపోయ్" అని పురమాయించే వారు రూపాయో రెండో వదిలించేవాడు. అందుకని సత్యంగారు ఏమరకుండా ఎల్లవేళలా చుట్టలు పుష్కలంగా అమారుగా ఉంచేవారు.

వెంకటరాజు ఆవేళ ఈవేళ అనకుండా ఎప్పుడుపడితే అప్పుడు వచ్చేవాడు. వచ్చాడంటే సత్యంగారి పని సాగేదికాదు. వెంకటరాజు ఆయన్ను పనిచేయనిస్తే గదా!


వెంకటరాజు సర్వస్వతంత్రుడు. సత్యంగారు ఇంట్లో ఉన్నా లేకపోయినా వెంకటరాజుకు ఆటంకం ఏమీ లేదు. సరాసరి వీధిగదిలోకి వెళ్లేవారు. నౌకర్ని పిలిచి చుట్టలపెట్టె తెప్పించేవాడు. యథేచ్ఛగా పొగ త్రాగేవాడు. చుట్టలు అయిపోతే నౌకర్ని పంపి ఇన్‌స్పెక్టరుగారి పేరుమీద నాణ్యమైన పొగాకు తెప్పించి చుట్టలు చుట్టుకొనేవాడు. ఇన్‌స్పెక్టరుగారికి ప్రతిసారీ అదొక పద్దు.

సత్యంగారికి ఇది ఒక్కటే తలనొప్పి అయితే బాధలేకపోను. వెంకటరాజు అడపా తడపా "ఒరేయి ఇన్‌స్పెక్టరూ! ఐదు రూపాయలు ఇవ్వరా, పది యివ్వండీ" అని అడిగి పట్టుకుపోయేవాడు.

కాదు కూడదు అనడానికి సత్యంగారు ఏనాడూ సాహసించలేకపోయారు. సోమరాజుగారి బావమరది వెంకటరాజు. సోమరాజుగారు ఊళ్లోకల్లా మోతుబరి రైతు. సోమరాజుగారివల్ల సత్యంగారు ఉపకారంపొంది ఉన్నారు. ప్రత్యుపకారంచేసే ప్రసక్తి ఏనాడూ లేదు. అలాంటప్పుడు వెధవ మట్టముక్కలకో ముష్టి మూడురూపాయలకో రెవెన్యూ ఇన్‌స్పెక్టరుగారు ముఖం చూచుకొన్నారనే అపప్రథ తప్ప సాధించేదేమి ఉంది?

ఏదో ఒకటి అవుతుంది తెగించి మనిషిని ఏదో అనేసి ఈ పీడ వదలించుకోవాలని కూడా సత్యంగారు ఆలోచించకపోలేదు. కాని మనిషి ముష్కరుడు. చేయిచేసుకొన్నా చేసుకోగలడు. ముష్కరులని గ్రామంలో పేరుపడినవాళ్ళే అతని సమక్షంలోను పరోక్షంలోను కూడా మనిషి పేరుచెబితే నోరు మెదపరు. పట్టణవాసంలో నాటివరకు జీవించిన సత్యంగారికి కొట్లాటలంటే తగని భయం. పైగా సోమరాజుగారితో కోరి శత్రుత్వం తెచ్చుకొనడం అవుతుంది. అంటే గ్రామంతోనే వైరుధ్యం. ఇంక అక్కడ బ్రతకడం సాధ్యమా? ఈ సంగతి అంతా పై అధికారుల చెవినిపడితే ఉద్యోగంలో ఏలాంటి బాధలు వస్తాయో!

పోనీ తాను ఇంటిలో లేనప్పుడు అయినా తన నౌకర్లను పంపి తన పేరుమీద పొగాకు



పార్వతి

చిత్రకారిణి : వజ్రాలశారద
మంతెన.

కొనకుండా కట్టడిచేస్తే బాగా ఉంటుందేమోనని ఆలోచించారు సత్యంగారు. అది సాధ్యంకాదు. నౌకర్లు వెంకటరాజు గులాములు. వాళ్ళకు సత్యంగారు ఇచ్చేది స్వల్పం. కాని వెంకటరాజు ఉదారంగా చాలా తరచుగా అడగకుండానే వాళ్ళకు రూపాయి అర్ధముట్టజెబుతూ ఉంటాడు. అందులో ప్రతి పైసా సత్యంగారిదగ్గర ఆర్జించినదే. అయితే ఏమి? సత్యంగారు చూచి చూచి ఇవ్వలేకపోయిన డబ్బు ఆయనదే అయినా వెంకటరాజుద్వారా ముట్టుతూ ఉన్నందుకు ఆ ప్రభుత్వ నౌకర్లు బాహాటంగానే వెంకటరాజు అడుగులకు మడుగులు ఒత్తుతూ ఉంటున్నారు. అలాంటి వాళ్ళతో వెంకటరాజుకు విరుద్ధంగా ఏమైనా చెప్పడం తద్దినం కొనితెచ్చుకోవడం.

ఇదంతా చనువు, అభిమానం, మైత్రి అనుకుందామా వెంకటరాజు పదిమందిలో మరీ రెచ్చిపోతూ ఉంటాడు.

"మన సత్యంగారికి ఇన్‌స్పెక్టరుకూడా తగనిదర్జా ఉందండి. అసలు తహసీల్దారుగా ఉండవలసిన మనిషి. కలెక్టరుగా పుట్టినా బాగుండేది. ఏది ఒరేయ్, ఓచుట్ట ఇలాపారేయి" అంటూ ఉంటాడు.

ఎక్కడికి అయినా బదిలీచేయించుకొందామనికూడా సత్యంగారు అనుకొన్నారు. పైఅధికారులతో అన్యాపదేశంగా మనవిచేశాడు. మరొక ఏడాది ఇక్కడేఉంటే బాగాఉంటుంది. అని వారు సలహాచెప్పారు. దరఖాస్తుపెట్టుకొనడానికి సత్యంగారే సాహసించలేకపోయారు. ఇదే మొదటి ఛార్జి. అడుగులోనే హంసపాదు అన్నట్లు మొదటి ఛార్జిలోనే బదిలీకోరుతూ అర్జీయా? పైగా ఊళ్ళో జీవితం అన్నివిధాలా బాగాఉంది. మరొకచోటకూడా ఇంత అనుకూలంగానూ ఉంటుందనుకొనడం అవివేకంకాదా? ఎవరు చెప్పగలరు?

వెంకటరాజుపీడ తప్పించి మరొకబాధ ఏమీ లేదు. ఊళ్ళో గౌరవమర్యాదలకు ఏలాంటి లోటూలేదు. ఒక్క వెంకటరాజు మూలంగా బదిలీచేయించుకొని వెళ్ళడం పిరికితనంకాదా? అని ఆ సంకల్పం విరమించుకొన్నారు సత్యంగారు.

* * *

ఇదీ సత్యంగారి నిస్సహాయతకు, నరసమ్మగారి కోపానికి వెనుక దాగిఉన్న చరిత్ర.

ఇది ఇలాఉండగా...

* * *

మానవ విరచితమైన నాటకం జగన్నాటకంలో భాగం. నాటకం సాగేటప్పుడు ఆ యాపాత్రలు నిర్ణీతమై పద్ధతి ననుసరించి ప్రవేశం, నిష్క్రమణం సాగిస్తూ ఉంటాయి. కొంత చెబుతాయి. చాలా చెప్పవు. మనం కొంత అర్థంచేసుకొంటాము. నేపథ్యంలోంచి కొంత వినిపిస్తుంది కొంత ఊహించుకొంటాము. మొత్తంమీద సమగ్రమైన రూపం కల్పించుకొంటాము. దానితో సంతృప్తిచెందుతాము.

ప్రస్తుత సందర్భంలో జరిగినదికూడా అదే...

* * *

రెవెన్యూ ఇన్‌స్పెక్టరు సత్యంగారు గ్రామంలో లేరు. తహసీల్‌దారు సమ్మన్లు అందుకొని అమలాపురం వెళ్ళారు.

ఇంటిలో నరసమ్మగారు, రాము ఉన్నారు. ఒక నౌకరు ఇన్‌స్పెక్టరుగారి వెంట వెళ్ళాడు. రెండవ నౌకరు పాపాసాహేబు తోడుగా ఇంటివద్దనే ఉన్నాడు.

రాత్రి పదిగంటలవేళ నిద్రపోతూఉన్న

★ 'ఓరేయ్, సత్యంగారూ' ★

రామం—నాలుగేళ్ళవాడు—కడుపు నొప్పి అంటూ ఏడుస్తూ లేచాడు. సముదాయించినా ఊరుకోలేదు. జ్వరంకూడా ఉంది. నరసమ్మ గారు కంగారుపడ్డారు.

ఆ గ్రామంలో డిస్పెన్సరీ ఉంది. డాక్టర్ శేషాచార్యులుగారి నివాసంకూడా డిస్పెన్సరీలోనే. నరసమ్మగారు పాపాసాహేబును పంపి డాక్టరును రప్పించారు. డాక్టర్ శేషాచార్యులుపిల్లవాడిని పరీక్షించి వెంటనే —గ్రామానికి పంపమని సలహా ఇచ్చారు. పిల్లవాడిని ఒక్క క్షణమైనా ఆలస్యం చేయకుండా కుదుపులేకుండా — గ్రామంలో అస్పత్రికి పంపాలని, లేకపోతే ప్రాణానికే ముప్పమని డాక్టరుగారు హెచ్చరించారు. "అపెండిసైటిస్" అని, శస్త్రం కూడా ప్రయోగించాలని ఆయన అన్నారు—గ్రామం అక్కడికి సుమారు ఆరుమైళ్ళ దూరంలో ఉంది.

నరసమ్మగారికి అదేమీ అర్థంకాలేదు. పిల్లవాడి ప్రాణానికి అపాయమనీమాత్రం ఆ మాతృహృదయం అర్థంచేసుకొంది. భయం ఆవహించింది. దుఃఖం ఆపుకోలేకపోయింది. పిల్లవాడిని ఒడిలోపెట్టుకొని విలపించసాగింది.

పాపాసాహేబుకు మార్గం కనుపించలేదు. ఒక్క అంగలో సోమరాజుగారి ఇల్లు చేరుకొన్నాడు. సోమరాజుగారితో సంగతి అంతా చెప్పాడు.

అది నిజంగా పుణ్యకాలం. ఆ ప్రాంతంలో ఇంకా గుర్రపుబండ్లే లేవు. ఒంటెద్దు, రెండెడ్ల బళ్ళు, మేనాలుమాత్రమే భూచరులకు ఆధారం. వాటివేగం అందరికి తెలిసినదే. డాక్టరుగారేమో ఒక్క క్షణం ఆలస్యం జరిగినా ప్రమాదమేనని మరీ మరీ హెచ్చరించారు. ఇంక ఉన్న దిక్కు అల్లా సైకిలు. గ్రామంలో సైకిళ్లు వేళ్ళమీద లెక్క పెట్టవచ్చు. ఉన్న సైకిళ్లు అన్నీ ప్రభల తీర్థం దర్శించగోరిన యాత్రికులు పట్టుకొని పోయారు. సైకిలు తొక్కగలిగిన కుర్రకారు ప్రభలతీర్థంలో ఉన్నారు. ఒకవేళ ఎవరు అయినా సైకిలు తొక్కగలిగినా నమ్మి పిల్లవాడిబాధ్యత అప్పగించడం సాధ్యమూ కాదు.

సోమరాజుగారు ఇరుకున పడ్డారు. ఊరక ఉండడం అసంభవం. ఉన్న దిక్కు అల్లా వెంకటరాజు. నాలుగురోజులుఅయి మూసిన కన్ను తెరవకుండా జ్వరంలో ఉన్నాడు. ఆవేళే జ్వరం మళ్ళింది. బహు నీరసంగా ఉన్నాడు. మరో రెండురోజులకు పథ్యానికి రావచ్చునని డాక్టరుగారు అన్నారు కాని విషజ్వరం, కదిలితే తిరగబెట్టుతుంది, ప్రాణాపాయం అని చెప్పారు.

సోమరాజుగారు సాహసించారు. వెంకటరాజును ఉన్నపళంగా రమ్మని పాపాసాహేబుచేత కబురు పంపి, సత్యంగారి ఇంటికివెళ్ళి అక్కడేఉన్న డాక్టరు శేషాచార్యులుగారితో మాట్లాడారు. అదృష్టవశాత్తు డాకరుగారివద్ద సైకిలుఉంది. సోమరాజుగారు అడగకుండానే ఆయన సైకిలు తీసుకొని వెళ్ళమన్నారు.

వెంకటరాజు రాగానే సోమరాజుగారు అడిగారు.

"బావగారూ, పిల్లవాడిని ఆస్పత్రిలో చేర్చుతాను. ప్రాణంపోయినా ఆపనిచేసి మరీచస్తాను. నా సంగతి మీకు తెలుసు. చెప్పక్కరలేదు. నా ప్రాణం పోతుందే అనుకోండి. దాచుకొంటే లాభం ఏమిటి? స్నేహితులమని నమ్మకొన్న సత్యంగారు ఊళ్ళో లేనప్పుడు. అడ్డుపడడం మనవిధి. మీ హృదయం నాకు తెలుసు. సైకిల్ తొక్కడంచేతకాగు గానీ మీకే వెడుగురుగదా! మీరు అయినా నేను అయినా ఒకటే. అనుమానించకండి. వెళ్లనివ్వండి" అన్నాడు వెంకటరాజు.

లోపలికి వెళ్ళి నరసమ్మగారితో "అమ్మా, వయసులో చిన్న అయినా మీరు నాతల్లి వంటివారు. మీ అబ్బాయిని భద్రంగా ఆస్పత్రికి చేరుస్తాను. నా ప్రాణం ఒడ్డుతాను. ఇవ్వండి" అన్నాడు.

వెంకటరాజు జీవితంలో చొరవచేసి పరస్త్రీల ఎదుటపడడం అదే మొదటిసారి. సుక్షత్రియుల అభిజాత్యం అలాంటిది. అంతటి అవసరమేగనుక లేకపోతే పరస్త్రీల ఎదుట

(46-వ పేజీ చూడండి)

నక్షత్రఫలితాలు

[13-5-59 మొదలు 19 5-59 వరకు]

గ్రహ స్థితి.

<table>
<tr><td>కే</td><td>ర
బు</td><td></td><td>కు
శు</td></tr>
<tr><td></td><td colspan="2" rowspan="2">14 తేదీని రవి వృషభములో ప్రవేశించును. 19 తేదీని కుజుడు కర్కాటకములో ప్రవేశించును ములలో చంద్రుడు. మిథున, కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడు</td><td></td></tr>
<tr><td></td><td></td></tr>
<tr><td>శ</td><td>గు</td><td></td><td>రా</td></tr>
</table>

* అశ్విని [చూ, చే, చో, లా] *

ఈ వారము మీకు యోగప్రదము. అవకుండా నిలిచిపోయిన కార్యములు ఈ వారము సుముఖమవుతాయి. అధికారముతో పాటు ధనాదాయము కూడా పెరుగుతుంది. బిరుదులు పొందుట, సన్మానమువంటి శుభ యోగములు కలవు. పండితగోష్ఠి, నూతన గ్రంథములు చదువుటచే విజ్ఞానాభివృద్ధి కలుగుతవి. పిల్లల మేలుకొరకు మీరు కొన్ని యేర్పాట్లు చేస్తారు. వర్తకులకు లాభ యోగము. న్యాయ వాదులకు, న్యాయస్థాన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పండితులకు మేలు కాలము.

* భరణి [లీ, లూ, లే, లో] *

ఈ వారము లౌకిక వ్యవహార రంగములో మీకు చాలా జయప్రదముగా వుంటుంది. ఆదాయము ఎక్కువ అవుతుంది. నీటిమీద ప్రయాణము చేయవలసి వుంటుంది. కవితా గోష్ఠి, గాన సభలు మున్నగు వినోదములలో బంధుమిత్రులతో కలిసి శుభ కార్యములలో పాల్గొని మృష్టాన్న భోజనము చేస్తారు. బియ్యము, వెండి, నూలు, బట్టలు, వ్యాపారస్తులకు లాభము. కవులు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము. వారమంతా శుభయోగములతో కూడివున్నా మానసికాందోళన కలుగుతూ వుంటుంది.

* కృత్తిక [ఆ, ఈ, ఊ, ఏ] *

ఈ వారము మీకు ఇష్టకార్యసిద్ధి, ధన ధాన్య వృద్ధి, వివాహాది శుభకార్యములలో పాల్గొనుట, యత్నకార్యానుకూలత, పరోపకారమువల్ల కీర్తి వాహన యోగము వంటి రాజయోగములు కలుగుతాయి. విలువ గల వస్తువుల క్రయ విక్రయములలో వర్తకులకు లాభము. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము. ఇంట్లో వారికి అలంకార ప్రాప్తి.

* రోహిణి [ఓ, వా, వీ, వూ] *

ఈ వారము మీకు కార్యభారము ఎక్కువ. రాబడి తక్కువ. గృహావసరములు తీరక కలతలు. అకాలభోజనము వల్ల ఆరోగ్యము చెడుచున్న సూచనలు కనబడగానే ఔషధ చికిత్సపొందడమే కాకుండా గ్రహరాజైన రవికి శాంతిచేయించుట మేలు. ఉద్యోగస్తులకు కొత్తసమస్యలు. వర్తకులకు ఆందోళన.

బి. నరసింగరావు

రాజకీయవాదులకు అశాంతి. 13 కార్యభారము, త్రిప్పట. 14, 15, 16 పితృవర్గ సహాయము, ధనలాభము, ప్రయాణము. 18, 19 అనారోగ్యసూచనలు.

* మృగశిర [వే, వో, కా, కీ] *

ఈ వారము మీకు మిశ్రమయోగము. మొదట్లో మీకు నిరాశగావున్నా మిత్ర సహాయమువల్ల కార్యలాభము పొందుతారు. ధనలోపమువల్ల ఆందోళన. ఉద్యోగస్తులకు ఏమంత బాగుండదు విద్యార్థులకు బద్ధకమువల్ల చదువుబాగా సాగదు. ఆప్తుల ఆరోగ్యము ఆందోళన కలిగిస్తుంది. వారములో అవయోగములున్నా మిత్రసహాయము, కార్యసిద్ధి, విదేశీయుల పరిచయము, విచిత్రవస్తువుల సంపాదనవంటి మంచియోగాలు కూడా వుంటాయి.

* ఆరుద్ర [కూ, ఖ, జ, ఛ] *

ఈ వారము మీరు సహాయము పొందదలచుకున్న వ్యక్తిమూలముగా కార్యహాని పొందుతారు ధనాభావముకూడా ఎక్కువ. ఇంట్లోవారి ఆరోగ్యము సరిగా ఉండనందున చింత కలుగుతుంది. అయినా ఆధ్యాత్మిక భావము కలవారగుటచేను, దైవముపైభారం వేసి కార్యలాభము పొందుతారు. ఉద్యోగస్తులకు ఒత్తిడి, వర్తకులకు నిరాశ, విద్యార్థులకు మంచిరోజులు కావు. పుణ్యక్షేత్ర సంచారము, దేవతాదర్శనము, విచిత్రములను చూచుట, నష్టద్రవ్యలాభము కలుగును. వారమంతా అవయోగ శుభయోగ మిశ్రమముగా వుంటుంది.

* పునర్వసు [కే, కో, హా, హీ] *

ఈవారము మీకు అనుకూలతకన్న ప్రతికూలత ఎక్కువ. ప్రయత్నించినకార్యములు ఎక్కువ శ్రమతో ఫలిస్తాయి. కోర్టు దావాలు అనుకూలిస్తవి. ఇతరులకు చేయదలుచుకున్న సహాయము చేయలేక పోవుటచేతను నిందలు పొందుతారు. ఉద్యోగస్తులకు అధికారుల అనాదరణ, తోటివారి సహకారము కలుగుతాయి. వర్తకులకు వారమంతా నిరాశగా వున్నా వారాంతమున మేలు పొందుతారు. విద్యార్థులకు చదువు బాగా సాగదు. 13 న భార్యకు అనారోగ్యము కలుగుటచే ఆందోళన.

* పుష్యమి [హూ, హే, హో, డా] *

ఈ వారము ఎన్ని ఆటంకములు వచ్చినా పట్టువిడవకుండా ప్రయత్నించి కార్యలాభము పొందుతారు. అనుకున్న సొమ్ము సమయానికి రాక అప్పుచేస్తారు. దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. రసాయనిక శాస్త్రజ్ఞులకు. లోహ, ఖనిజ, వ్యాపారస్తులకు కష్టముతోకూడిన లాభము. గనుల యజమానులకు, యంత్రములు నడుపు నిపుణులకు, ఇంజనీరింగు శాఖ ఉద్యోగులకు మేలుకాలము. 19, 20 న ప్రమాద సూచన.

* ఆశ్రేష [డీ, డూ, డే, డో] *

గత రెండువారములనుండి కలుగుచుండిన కష్టములు గడిచి అధికారుల సహాయముచేతను, మీ నేర్పరితనముచేతను కార్యసిద్ధిని పొందుతారు, ఆర్థిక స్థితి బాగుపడుతుంది. వారమంతా యోగప్రదముగా వుంటుంది. ప్రయాణము, అధికారుల ఆదరణ, బంధుసహాయము కలుగుతవి. విద్యార్థులకు మేలుగావుంటుంది. డాక్టర్లకు, గణిత శాస్త్రజ్ఞులకు కవులకు, చిత్రకారులకు, శిల్పులకు, నటనటులకు యోగకాలము. 18, 19 అధికఖర్చులు.

* మఖ [మా, మీ, మూ, మే.]

ఈ వారము అన్ని ఇబ్బందులు తీరుతవి. అనుకున్న సొమ్ము చేతికివస్తుంది. కోర్టు దావాలు అనుకూలముగా తీర్పు అవుతవి. పిల్లల మేలుకొరకు కొన్ని యేర్పాట్లు చేస్తారు. నూతన కార్యారంభము చేస్తారు. ప్రభుత్వ సన్మానము కలుగుతుంది. పండితులతో శాస్త్రగోష్ఠి జరిపి జ్ఞానము వృద్ధిచేసు

★ నక్షత్రఫలితాలు ★

కుంటారు. విద్యార్థులు శ్రద్ధతో కొత్తవిషయాలు నేర్చుకుంటారు. వారమంతా యోగదాయకము. 18 న ఆందోళన కలుగుతుంది. ఇంట్లోవారి ఆరోగ్యము బాగుపడుతుంది. పండితులకు, ఉపాధ్యాయులకు, న్యాయవాదులకు న్యాయస్థాన ఉద్యోగస్తులకు మేలు కాలము.

* పూర్వఫల్గుణి (పుబ్బ) *
(మో, టా, టీ, టూ)

ఈ వారము మీకు యోగదాయకమైనను మానసికాందోళన కలుగుతుంది. నీటిమీద ప్రయాణముచేస్తారు. బంధుమిత్రులతోకలిసి కవితాగోష్ఠి, గానసభలవంటి వినోదాలలో పాల్గొంటారు. దూరమంగున్న ఆప్తుల క్షేమవార్త తెలిసి సంతోష పొంగుతారు. నూలు, బట్టలు, బియ్యము, వెండి వ్యాపారస్తులకు వారమంతా లాభదాయకముగా వుంటుంది. విద్యార్థులకు చదువు బాగా సాగుతుంది. శుభ కార్యాలలో పాల్గొంటారు.

* ఉత్తరఫల్గుణి (ఉత్తర) *
(టే, టో, పా, పీ)

గతవారము పూర్తికాకుండా ఉండిపోయినపనులు ఈవారము లాభకరముగా చేయగలుగుతారు. ధనయోగము అనుకున్న దానికన్నా ఎక్కువగా కలుగుతుంది, పుణ్యకార్యాచరణలో పాల్గొంటారు. విలువగల వస్తువుల క్రయవిక్రయములలో వర్తకులకు లాభము కలుగుతుంది. ఉద్యోగసులకు అధికారము పెరుగుతుంది. స్త్రీలతోనూ, బంధువులతోనూ కలిసి విందు వినోదములతో ఆనందిస్తారు. కవులకు, గాయకులకు. కళాకారులకు, నటీనటులకు మేలు కాలము:

* హస్త [పూ, ష, ణ, ఠ] *

ఈవారం యత్న కార్యములకు ఆటంకములు. కార్యభారము ఎక్కువ. తీరుబడిలేని కార్యక్రమమువల్ల, అకాలభోజనము చేయుటచే ఉష్ణాధిక్యము, కడుపునొప్పివంటి అనారోగ్యసూచనలు కనపడగానే ఔషధ చికిత్స పొంగుటమేలు. వర్తకులకు శ్రమ ఎక్కువ. ఉద్యోగస్తులకు అధికారుల ఒత్తిడిచే శలవుపెట్టవలసి వస్తుంది. రాజకీయవాదులకు మేలుగావుంటుంది. పిత్రువర్గము నుండి సహాయముచేసినలోపము కొంత తీరుతుంది.

చిత్త [పే, పో, రా, రీ]

ఈవారము నిరాశగా వుంటుంది గాని మిత్రసహాయంవల్ల క్రమేణా కార్యలాభము పొందుతారు. రహస్యములను కనిపెట్టుటకు ప్రభుత్వముచే నియోగించబడుతారు. ధనలోపమువల్ల ఆందోళన. ఉద్యోగసులకు బదిలీఅయే యోగము లున్నవి. వర్తకులకు మాంద్యము. విద్యార్థులకు శ్రద్ధ తక్కువ. ప్రయాణము, విదేశీయులతో పరిచయము, వింత

ఈవారపు ధరలు:

నూలు, వస్త్రములు.- మార్పులేదు.
నూనెదినుసులు:- సమస్థాయిలో వుండును.
ఆహారధాన్యములు :- మార్పులేదు.
బెల్లము, పంచదార:- చింతపండు:- నిలకడగా వుండును.
పప్పుదినుసులు :- స్వల్పముగా తగ్గును.
వెండి, బంగారము.- మార్పులేదు.

జన్మనక్షత్రమును బట్టిగాని, జన్మనక్షత్రము నెరుగనివారు నామనక్షత్రము (వారివారి పేర్ల ననుసరించి పేరు మొదటియక్షరము)ను బట్టిగాని ఫలితాలు తెలుసుకోనునది. కృష్ణ అను పేరునకుమృగశిరానక్షత్రమును, హ్యాష్టాను పేరునకు స్వాతియు, శ్రీధరు అను పేరునకు చిత్తయును, క్షేత్రపాలకు అను పేరునకు హస్తయును, భీముడు, భైరవుడు అనే పేర్లకు పూర్వాషాఢయునూ చూచుకోనునది.

వస్తువుల సంపాదన, కార్యసిద్ధి కలుగుతాయి. ఇంట్లో వున్న వృద్ధుల ఆరోగ్యము చెడుటచే ఆందోళన కలుగుతుంది.

* స్వాతి [రూ, రే, రో, తా] *

ఈవారము మీరు అనుకున్నట్లు పనులు జరుగవు. ధనాభావముచే ఇబ్బంది ఎక్కువ ఏవ్యక్తి సహాయమువల్ల పనులుచేయుదలుచుకున్నారో అతనే ఆటంకములను కలుగజేస్తాడు. ఆధ్యాత్మిక చింతకలవారగుటచే ఈశ్వర కృపవల్ల కష్టములను గడచి కార్యసిద్ధి పొందుతారు. ఇంట్లో వారి ఆరోగ్యము ఆందోళన కలిగించుతుంది. ఉద్యోగస్తులకు ఒత్తిడి. వ్యాపారస్తులకు నిరాశకలిగినా నష్టద్రవ్యలాభము కలిగిస్తుంది. సాధు సజ్జన సాంగత్యముచే ఆత్మవికాసము కలుగుతుంది.

* విశాఖ [తి, తూ, తే, తో] *

ఈ వారము మీకు అనుకూలతకన్న ప్రతికూలత ఎక్కువ. రావలసినడబ్బు చేతికందక అశాంతి. బంధువుల రాకపోకలవల్ల ఖర్చులు ఎక్కువ. కోర్టు వ్యవహారములు కొంతవరకూ అనుకూలిస్తవి. పరులకు చేయదలిచే సహాయము చేసేందుకు అవకాశములేక మాటపడతారు. ఉద్యోగస్తులకు కొత్త సమస్యలవల్ల కార్యభారము ఎక్కువ. వర్తకులకు వ్యవహారముపట్ల పేచీలు 18 న భార్య అనారోగ్యమువల్ల మనోవ్యథ. విద్యార్థులకు బద్ధకముచే చదువు బాగా సాగదు.

* అనూరాధ [నా, నీ, నూ, నే] *

మీ ఆలోచనలు కార్యరూపమునకు వచ్చేందుకు కలిగే ఆటంకములకు నిరుత్సాహపడకుండా పట్టుదలతో ప్రయ

స్వించి తుదకు కార్యసిద్ధి పొందుతారు. సమయానికి సొమ్ము అందక అప్పు చేయవలసి వస్తుంది. కాని వారాంతమునకు తీరుస్తారు. 13 న యంత్రములవల్ల గాని, అగ్నివల్ల గాని, ఎత్తయిన స్థలమునుండి పడుటవల్ల గాని కలిగే గాయాలు జాగ్రత్తవల్ల తప్పవచ్చును: రసాయనిక శాస్త్రజ్ఞులకు, లోహపు సామానులు, రంగుల వ్యాపారస్థులకు, గనుల యజమానులకు కష్టముతోకూడిన యోగము. ఇంజనీరింగు శాఖ ఉద్యోగులకు, యంత్రముల నడుపు నిపుణులకు యోగకాలము.

* జ్యేష్ఠ [నో, యా, యీ, యూ.] *

ఈ వారము మీకు ధనయోగము. వ్యవహారాలలో జయము. శుభ కార్యాలలో పాల్గొంటారు. బంధుదర్శనము విద్యాప్రాప్తి, నూతన కార్యలాభము. ఈశాన్య దిక్కునుండి శుభవార్తతో వుత్తరములు వచ్చుట, జ్ఞానమార్గ ప్రసంగములు, యుక్తిగా ప్రసంగించుట, గణిత జ్యోతిష శాస్త్ర చర్చలు, సుఖభోజనము వంటి మంచి ఫలితలు కలుగుతాయి. ప్రత్తి, దూది, నూలు, వస్త్రములు ఇత్తడి, కంచు మొదలగు సరుకుల వ్యాపారస్థులకు లాభము. కవులకు, చిత్రకారులకు, శిల్పులకు, నటీనటులకు మేలుకాలము. విద్యార్థులకు చదువు సరిగా సాగుతుంది.

* మూల [యే, యో, బా, బీ] *

ఈ వారము శుభకార్యములలో పాల్గొనుట, పుత్రప్రాప్తి సూచనలు, ధనలాభము. భాగ్యవృద్ధి, బిరుగులు పొందుట, ప్రభు సన్మానము, ఘనకార్యాచరణ, పుణ్యకార్యములు చేయుట, పుణ్యక్షేత్ర సంచారము వైద్య జ్యోతిషశాస్త్ర ప్రసంగముల వంటి మంచి యోగములు కలుగును. విద్యార్థులకు, పండితులకు, న్యాయవాదులకు, న్యాయస్థాన ఉద్యోగులకు మంచికాలము.

* పూర్వాషాఢ [బూ, ధ, భా డా] *

ఈ వారము మీరు వినోదాలలో పాల్గొంటారు. బంధుమిత్రులతో కలిసి వెండిపాత్రలలో దధి, క్షీర, మధురపదార్థ యుక్త సుఖభోజనము చేస్తారు. నీటిమీద ప్రయాణము, తలపెట్టిన కార్యములలో జయము, తెల్లటి వస్తువులు కొనుటవంటి మంచియోగములు కలుగును. ప్రత్తి, దూది, నూలు, బట్టలు, బియ్యము, వెండి, ద్రవపదార్థముల క్రయవిక్రయములలో వర్తకులకు లాభము. ఈ వారము మానసికాందోళన వున్నా అలంకారప్రాప్తి, విందు వినోదము కలుగును. కవులకు, గాయకులకు, నటీనటులకు మేలుకాలము. విద్యార్థులు బాగా చదువుకొంటారు.

* ఉత్తరాషాఢ [బే, బో, జా, జీ] *

ఈ వారము ధనధాన్యవృద్ధి, పశువృద్ధి కలుగును. కష్టము ఫలించును. వివాహాది శుభకార్యములలో పాల్గొనుట, ఇష్టవస్తు లాభం, పరోపకారమువల్ల కీర్తి మొదలగు రాజయోగములు కలుగును. విద్యార్థులు వినోదాల్లో పాల్గొన్నా చదువు బాగా సాగుతుంది. వర్తకులకు బంగారము నవరత్నములువంటి విలువగల వస్తువుల క్రయవిక్రయములలో లాభము. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము.

* [శ్రవణము జూ, జే, జో, ఖా] *

ఈ వారము మీకు కార్యభారము ఎక్కువ. ఆరోగ్యము సరిగాలేని సూచనలు కనపడగానే గ్రహరాజైన రవికి శాంతి చేయుట మేలు కలిగించును. ఔషధచికిత్సకూడా పొందుట మంచిది. ఉద్యోగస్థులకు కొత్త సమస్యలు, వర్తలకు ఆందోళన, విద్యార్థులకు సరిగా చదువు సాగదు. పితృవర్గమునుండి సహాయము, ప్రయాణము. కార్యభారము కలుగుతవి. 13 న ఆరోగ్యభంగము. రాజకీయవాదులకు ఆందోళన, అధిక ఖర్చులు.

* ధనిష్ఠ [గా, గీ, గూ, గే] *

ఈ వారము అనుకున్న సొమ్ము సకాలములో చేతికిరాదు. కార్యాచరణకు పాలుపోని అనిశ్చితస్థితిలో వుంటారు. చేదామనుకున్న పనులకు ఆటంకములు కలిగినా వారాంతమునకు మిత్రసహాయమువల్ల కార్యలాభము కలుగుతుంది. ఉద్యోగస్థులకు వనపర్వత ప్రాంతములకు బదిలీఅయ్యే సూచనలున్నవి. ప్రయాణము, విదేశీయుల పరిచయము. విచిత్రవస్తు సంపాదన, మిత్రసహాయము కలుగును. 18 న అప్తుల ఆరోగ్యము గురించి చింత. విద్యార్థులకు చదువు బాగాసాగదు.

* శతభిషం [గో, సా, సి, సూ] *

ఈ వారము మీకు మిశ్రమయోగము. అనుకున్నట్టుగా పనులు జరగవు. కోరిన సహాయము సకాలమునకు లభించదు. అవసరములు తీరక ఆందోళన కలుగుతుంది. దైవముపై భారమువేసి కార్యసాధనకు ప్రయత్నించి ఫలము పొందుతారు. వర్తకులకు చాలాకాలమునుండీ నిలిచిపోయిన బాకీలు వసూలవుతవి. వ్యర్థప్రసంగములవల్ల ఉద్యోగస్థులు అధికారుల ఆగ్రహమునకు లోనౌతారు. పుణ్యపురుషుల సాంగత్యము, ఆత్మవికాసము, శాంతి, పుణ్యక్షేత్ర సంచారము, దేవతాదర్శనము, నష్టద్రవ్య లాభము కలుగును. 18 న ఇంట్లోవారి అనారోగ్యముచే చింత.

* పూర్వాభాద్ర [సే, సో, దా, దీ] *

మీ ఆలోచన ప్రకారము కార్యక్రమాలు నెరవేరడానికి కొందరు అడ్డువస్తూంటారు. కొన్ని సందర్భములలో అశాంతి, బంధువిరోధము వచ్చును. కోర్టుదావాలు అనుకూలముగా తీర్పుఅయినా మరికొన్ని కొత్తచిక్కులు కలుగుతవి. కొర్రలు, రాగులవంటి అపర దినుసులు, మినుములు, ఉప్పు, నువ్వులు, నూనె సంబంధమగు వస్తువుల వర్తకులకు లాభము. అన్యజాతివారివల్ల గౌరవము కలుగుతుంది. 13 న భార్యకు అనారోగ్యము, అధిక ఖర్చులు.

* ఉత్తరాభాద్ర [దూ, శం, ఛా, ధా] *

ఈవారము ఎంతప్రయత్నించినా అనేక ఆటంకములు కలుగుతవి. సాహసము పట్టుదల కలవారగుటచే నిరాశచెందక ప్రయత్నించి కలిగిన చిక్కులను విప్పుకొని మేలుపొందుతారు. సోదర సహాయమువల్ల ఒడిదుడుకులు సర్దుకుంటాయి. జాగ్రత్తగా వుండడంవల్ల అవయవములకు దెబ్బలుతగిలే ప్రమాదము తప్పవచ్చును. గనుల యజమానులకు, భూగర్భశాస్త్రజ్ఞులకు, లోహ, ఖనిజ వ్యాపారస్థులకు పోలీసుశాఖ ఉద్యోగులకు కష్టముతోకూడిన యోగము.

* రేవతి [దే, దో, చా, చీ] *

మీరు ధైర్యముతో వృత్తి ఉద్యోగాలలో ముందంజవేసి, హోదా ఆదాయము పెంచుకుంటారు. క్రొత్త అనుకూలతలు ఏర్పడతవి. మీ బుద్ధికుశలతవల్ల ఉపద్రవాలు సాధించుతారు. మీరు వేసుకున్న పథకము ప్రకారము అన్నివిధాలా డబ్బు చేతికి అందుతుంది. మనుష్య సహాయముకూడా కలుగుతుంది. మాట పలుకుబడితో పరిస్థితులలో అనుకూలమైన మార్పులు తెచ్చుకొనగలుగుతారు. ఈశాన్య దిక్కునుండి బంధువుల కుశలవార్త తెలుస్తుంది. గణితశాస్త్రజ్ఞులకు, కవులకు, శిల్పులకు, చిత్రకారులకు, నటీనటులకు యోగకాలము. ★



వనితా లోకం



సంగీతం నేర్చుకోవాలంటే

ఒకసారి మాకు తెలిసినవాళ్ళింటికి పేరంటానికి వెళ్ళాం. అక్కడ పాటలువచ్చిన వాళ్ళందరిచేతా పాటలు పాడించారువాళ్ళు. నేను వెళ్ళినతర్వాత, ఒకమ్మాయి చాలా బెట్టుసరిచేసి, తర్వాత వయొలెన్ వాయించి పాడడం మొదలు పెట్టింది. ముందర ఒక త్యాగరాజకీర్తనపాడింది. ఆ అమ్మాయి పాట వినిపించింది, కమాను కదలిక, కనిపించింది, కాని వాద్యధ్వనిమాత్రం ఎంత జాగ్రత్తగావిన్నా వినిపించలేదు. ఇంక పాటెలా వుందంటే, శ్రుతి లయకు బొత్తిగా దూరమై, ఎంత తెలియనివాళ్ళకైనా పట్టరానినవ్వు తెప్పించేవిధంగా వుంది. ఇంక మంద్రస్థాయిలో పాడవలసింది మధ్యస్థాయిలోను, తారస్థాయిలో పాడవలసినచోట్ల, తన గాత్రానికి సులువు చూసుకుని మరో స్థాయిలోను, తన ఇష్టానుసారంగా పాడింది. సామాన్యంగా, నలుగురిలో నవ్వువచ్చినా త్వరగా నవ్వడం అభ్యాసంలేని నేనుకూడా నవ్వకుండా ఉండలేక, ఆనాడు పాపను తొట్లో పెట్టే పేరంటం కనుక అక్కడ్నుంచి లేచి, పాపనుచూచే నెపంతో, ఉయ్యాల దగ్గిరికి వెళ్ళాను. పాట పూర్తయాక ఆ అమ్మాయిని అడిగాను ఎవరిదగ్గిర నేర్చుకున్నారు? ఏమిటీ అని.

'అజ్ఞానులు!'

ఫలానా సుబ్బారావుగారిదగ్గిర నేర్చుకున్నాను అనిచెప్పి, నాతో ఇంకా చాలా సేపు మాట్లాడింది. వాళ్ళతండ్రి పెద్ద ఉద్యోగస్థుడు. ఆ అమ్మాయి ఎస్. ఎస్. ఎల్. సి. పాసయింది. సంగీత మంటే అభిలాషవుంది. డబ్బుకి కొరతలేదు. కనుక మంచిమేష్టర్ని పెట్టి చెప్పిస్తున్నారు. కాని ఆ అమ్మాయికి సంగీతం అబ్బలేదు. అసలు సంగీతమన్నది ఎలా వుంటే బాగో తెలియదు కనుక నేను ఆ అమ్మాయిపాట నచ్చి, మెచ్చుకునే ఈ వివరాలన్నీ అడిగాననుకుని, "ఎక్కడో మీలాంటివారుతప్ప సామాన్యంగా సంగీతం పాడితే అర్థం చేసుకోరండీ, ఎంతసేపూ సినీమా పాటలు పాడితే వింటారు. అందుచేతే నేను సాధారణంగా ఎక్కడా పాడనండీ" అంది. ఈ జవాబుకి నవ్వాలో, మరేం చెయ్యాలో నాకు బోధపడక, తెల్లబోయి కాసేపటికి తెప్పరిల్లాను.

వెలిదండ్ల లక్ష్మీనరసమ్మ

ఇంతకీ చెప్పేదేమిటంటే సామాన్యంగా కొంత ఆర్థిక స్తోమత, సంస్కారం, ఇంతో అంతో అభిరుచి వున్న వాళ్ళంతా తమ పిల్లలకి (ముఖ్యంగా ఆడపిల్లలకి) సంగీతం చెప్పిస్తున్నారు. కాని ఇందులో ఎంతమంది,—విద్వాంసులవడం మాటటుంచి,—వినడానికి సవ్యంగా వుండేటట్లు, ఏది పాడుతున్నారో అది ఫలానా అని ఎదుటివాళ్ళ కర్థమయేటట్లు, అపశ్రుతులు లేకుండా, లయబద్ధంగా వుండేటట్టు (కొంచెం సుమారుగానైనా) పాడుతున్నారు? అంటే బహు స్వల్పం అనే జవాబు వస్తుంది. సంగీతం నేర్చుకున్న వాళ్ళల్లో నూటికి పదిహేను, ఇరవై మందైనా కాస్త శ్రావ్యంగా పాడుతున్నారో లేదో అని నా అనుమానం. మిగతా వాళ్ళందరి సంగీతం కేవలం ధన వ్యయానికితప్ప, వాళ్ళకి వచ్చినదేమీ కనిపించడంలేదు.

పెళ్ళి సంగీతం

ఆడపిల్లలకి (అంటే పెళ్ళికూతుళ్ళకి) వుండవలసిన లక్షణాలలో సంగీతం పాడడం ఒకటి ప్రధాన లక్షణమనీ, అది లేకపోతే వాళ్ళ పరిపూర్ణత్వానికి భంగం వాటిల్లుతుందనీ సామాన్యంగా కొందరు తల్లిదండ్రులు పిల్లలకి సంగీతం చెప్పిస్తారు. వాళ్ళు పాడుతూంటే ఆనందిస్తారు; పాట వినికాదు; మన అమ్మాయీ పాడుతూంది కదా అని. అందుకనే 'పెళ్ళి సంగీతం' అన్న మాట వాడుకంలో కొచ్చింది. ఇటువంటి సంగీతాల జీవిత ప్రమాణం 3, 4 సం॥కి మించి వుండదు అటువంటి వాళ్ళంతా, కొన్నాళ్ళయాక, ఒక పాట పాడమంటే ఏదో చిన్నప్పుడు నేర్చుకున్నాం. అప్పుడే మర్చిపోయాం, ఇంకా జ్ఞాపకమా అంటారు. కాని సంగీతం, సంగీతంరూపంలో అభ్యసించి ఆ కళ పట్టుబడ్డవాళ్లు మాత్రం ఎప్పటికీ అలాగ అనలేరు. ఎందుచేతనంటే అది పాఠాలు, లెక్కలూ లాటిదికాదు. వ్యక్తితో పెనవేసుకుపోయి, అవిభాజ్యమైవుంటుంది. ఒకవేళ ఏ కారణంచేతనైనా కొన్నాళ్ళు సాధకంలో లేకపోయినా, మనసులోంచి మాత్రం మాయమవదు. దృష్టి ఎప్పుడూ అటే వుంటుంది. ఇలాగే కొందరే చక్కగా పాడగలగడమేమి? నేర్చుకొనేదంతా ఒకటే కదా, నేర్చుకున్న వాళ్ళంతా ఎందుకు శ్రావ్యంగా పాడడంలేదు? అంటే

దానికి చాలా కారణాలున్నాయి.

గురి, గౌరవం

చాలామంది విద్యార్థులకీ,(విద్యార్థినులకీ) తల్లి తండ్రులకి కూడా సలక్షణమైన సంగీత మంటే ఏమిటో తెలియకపోడం సంగీతం చెప్పిస్తున్నాం అనే కాని, పిల్లు ఎలా పాడుతున్నారన్న ప్రశ్నను వాళ్ళసలు పట్టించుకోనకపోవడం. ఇంకొక ముఖ్య విషయ మేమిటంటే సరళీస్వరాలు కూడా తప్పులతో చెప్పే స్వల్పజ్ఞానం గలవాళ్లు కూడా మాష్టర్లుగా సాక్షాత్కరించడం, (ఇందులో ఏమాత్రం అతిశయోక్తి లేదు నేను ప్రత్యక్షంగా చూసిన సంగతి) ఇటువంటి కారణాలన్నిటిచేత, సంగీతం పరిస్థితి అధ్వాన్నంగా వుంది.

ఇంకొక ముఖ్యాతిముఖ్యమైన విషయ మేమిటంటే, అందరికీ సంగీతం వస్తుందనుకోడం చాలా పొరపాటు. ఎంత తెలివిగల వారైనా, విద్యాధికులైనా, సంగీతాన్ని చక్కగా విని ఆనందించగలిగిన వారైనా, మంచి గురువువద్ద శిక్షణ పొందినా సంగీతం పాడాలన్న కాంక్ష ప్రబలంగా వున్నా కూడా కొందరికది సాధ్యపడదు. గాత్రం సుస్వరంలో పలకదు. అందువల్ల అటువంటి వాళ్ళు ఆ ఆశను వదులుకోడమే ఉత్తమం. సామాన్యంగా సంగీతం మొదలుపెట్టాక 5, 6 నెలల్లో (ఈ లోపలేకూడా) సంగీతం వచ్చేదీ రానిదీ ఖచ్చితంగా తెలిసిపోతుంది. కాని ఆ విషయం మేష్టరుకి తెలిసినా వాళ్ళకి చెప్పడానికి జంకుతాడు, చెప్పడు. చెప్తే తత్ఫలితంగా ఆ మేష్టర్ని మాన్పించడం జరుగుతుంది; తన్మూలంగా అతని ఆదాయం తగ్గిపోతుంది. కనుక ఏ మాష్టరూ సాధారణంగా చెప్పడు. ఒకవేళ యథార్థవాది ఎవడైనా వుండిచెప్తే ఆ తల్లి తండ్రుల ఆగ్రహానికి గురి అవుతాడు.

సంగీత 'శ్రవణం'


కనుక సంగీతం నేర్చుకోదల్చుకున్న విద్యార్థులకీ, చెప్పించే పెద్దలకీ నా దొక మనవి. సంగీతం నేర్చుకుందుకు ముందు, సంగీతాన్ని వినడం నేర్చుకోవాలి. ఈ రోజుల్లో రేడియోద్వారా మనం చక్కటి సంగీతం నిత్యమూ వినడానికి అవకాశం వుందికదా! కొన్నాళ్ళు దీక్షగా విన్న తర్వాత సంగీతమంటే, ఏమిటో, ఏది మంచో, ఏది చెడ్డో మీకే తెలుస్తుంది. అలా 'శ్రుతి' జ్ఞానం అబ్బిన తర్వాత నేర్చుకోడం ప్రారంభిస్తే చాలా మంచిదని నా అభిప్రాయం. ముఖ్యంగా రేడియోలో చెప్పే సంగీత పాఠాలు వింటే విద్యార్థుల కెక్కువ ప్రయోజనం వుంటుంది.

ఇంక, సంగీతంచెప్పే మాష్టర్లు కూడా తోత్తిగా సంగీతం అంటని వాళ్ళకి, ఆ విషయం తెలియచర్చి, తెలివిగా తప్పుకుంటే వయం, వాళ్లేమనుకుంటారో అని, ద్రవ్యాశ చేత, రానివాళ్ళకి చెప్తే వాళ్ళవల్ల వీళ్ళ పేరుకూడా చెడుతుంది, రానివాళ్ళకి చెప్పి పేరు పోగొట్టుకోడంకంటే, వచ్చినవాళ్ళకి చెప్పి పేరునిలుపుకోడం ఎంత ఉత్తమమైనపని! తల్లి దండ్రులు కూడా మా పిల్లకి సంగీతం వస్తుందా, రాదా అని నిర్మొహమాటంగా అడిగి తెలుసుకోడం మంచిది.

కొంతమంది మంచిఅభిలాష, చక్కని గాత్రం, కలిగివుండికూడా, శిక్షణలోపం వల్ల సరిగా పాడలేకపోయినవారుంటారు. అటువంటివాళ్లు మంచిగురువుని ఎన్నుకుని చెప్పిస్తే వృద్ధిలోకివస్తారు. మంచి మేష్టర్ని ఎన్నుకోడంకూడా అంత సులభసాధ్యమైన పనికాదు. అంతసరిగా తెలియకపోతే, తెలిసిన వాళ్ళనెవర్నైనా సలహాకోరడంలో గౌరవభంగమేమీ లేదు.

ఐతే, ఎంతసేపూ రానివాళ్ళనిగురించే చెప్తావుకాని, బాగా పాడుతున్న వాళ్ళని గురించి చెప్పరేం అంటారేమో! చక్కటి సంగీతాభిరుచివుండి, ఆర్థికపరిస్థితి అనువుగా లేకపోయినాకూడా, విద్వాంసుడైన గురువు దగ్గర చేర్పించి వాళ్ళఆశయాన్ని నెరవేర్చుకుంటూన్న కళారాధకులూ వున్నారు. అటువంటివారికి నా ధన్యవాదాలు. కాని ఎక్కువగా నేను మొదట చెప్పిన రకంలోని విద్యార్థులేచాలాచోట్ల తటస్థపడుతూండడం చూచి నేనీవిషయాలు వ్రాయడానికి సాహసించాను.

సంగీత మంటే ఆనందాన్ని, తన్మయత్వాన్ని కలిగించేటట్టుండాలిగాని, హాస్యాస్పదంగా వుండకూడదు. నేను చెప్పినవి కొంచెమైనా అర్థంచేసుకుని, కోపగించుకోకుండా, కొంతవరకైనా ఆచరిస్తే అప్పుడు సంగీతం నేర్చుకున్న ప్రతివాళ్ళు శ్రావ్యంగా పాడగల్గుతారు. తద్వారా సంగీత కళాభివృద్ధి అయినట్టే. ★



ఏలా తి రేవు

చిత్రకారుడు : వీరిశెట్టి అచ్యుతరావు.

"పువ్వులంటే నాకు చాలా ఇష్టం"

'పువ్వులంటే నాకు చాలాయిష్టం' అని నేను ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎందుకంటే 'పువ్వులంటే నాకు అసహ్యం' అనేవాళ్ళెవ్వరూ ఉండరు గనుక. పువ్వులంటే గిట్టనివాళ్ళు లేకపోయినా మనసుపడే నూటికి నూరుమందిలోనూ చాలమంది యీ పూలమొక్కల్ని పెంచటంలోగాని పూసినపువ్వుల్ని చూసి ఆనందించటంలోగాని తగినంత శ్రద్ధ, సంస్కారమూ చూపలేకపోతున్నారనే నాకనిపిస్తుంది. పువ్వులు అందర్నీ ఆకర్షిస్తాయి. పువ్వులు అందరికీ కావాలి. కాని ఒక రహస్యం ఏమిటంటే మనలో చాలామందికి పువ్వులు మాట్లాడతాయని తెలియదు పాపం. అందుకనే అవి మన్ని మాసి కన్నీరు పెట్టుకుంటాయి. నవ్వేపువ్వుల్ని చూసి ముచ్చటగా పలకరించటం చేతకాక చప్పున నిర్దాక్షిణ్యముగా వాటిని తుంపిపారేస్తాం. మనకి పిల్లల్ని చూసి ఆనందించటం చేతకానట్టే పువ్వుల్ని చూసి ఆనందించటమూ చేతకాదు. అకారణంగా పిల్లల్ని కొట్టినా, అనవసరముగా కనబడ్డ పువ్వునల్లా తుంపినా నాకు చాలా బాధగా ఉంటుంది.

తాతయ్యకు మల్లేనే నాకూ పువ్వులంటే

పురాణం సూర్యప్రకాశరావు

మహా ఇష్టం. తాతయ్య ఎప్పుడూ మొక్కల్లోనే తచ్చాడుతూంటాడు. తాతయ్యకు పూల భాషలు తెలుసు. తాతయ్యదగ్గర్నించే ఆ భాష నేనూ నేర్చుకున్నాను. మా యింటి ముందు విశాలమైన ఖాళీస్థలం ఉంది. తాతయ్య రకరకాల పూలమొక్కల్ని తెచ్చి అందులో పాతాడు. అవన్నీ కొమ్మలూ రెమ్మలూ వేసి పచ్చగా చూడ ముచ్చటగా ఎదిగాయి. మొగ్గ తొడిగి పూయటానికి సిద్ధంగా ఉన్నాయి. మందారాలు, గులాబీలు, గరుడవర్ధని, గన్నేరు, మల్లెలు, నందివర్ధనం, మెట్టతామర - ఇలా అన్ని జాతుల పూలమొక్కలూ మాదొడ్డిలో ఉన్నాయి. తాతకి వాటినిచూసే పట్టరాని ఉత్సాహం. నేను నీళ్ళు తోడిపొయ్యటం, తాతయ్య కలుపులు తీసి, కొలవలు బాగుచేసి నీటిని అన్ని మొక్కలకూ సమంగా పట్టటం ప్రతి సాయంత్రం మాకు ఒక ముఖ్యమయిన ఆనందదాయకమయిన కార్యక్రమం. ఆ చెట్లన్నీ పువ్వులు పూస్తే, గాలికి వూగే ఆ పువ్వులమధ్యని కుర్చీలు వేసుకుని కూర్చుని ప్రతిసాయంత్రం హాయిగా కబుర్లు చెప్పుకోవాలని తాతయ్య కోరిక. అక్కడ కూచుని పుస్తకాలు చదువుకోవాలని నాకోరిక. మా యిద్దరికీ తప్ప మాయింట్లో ఈ పూలమొక్కల పట్ల అంత శ్రద్ధ ఎవరికీ లేదు. ఒకవేళ మా యిద్దరికీ వీలుపడని సందర్భం ఏదయినా వచ్చి తమ్ముడుగాని అమ్మగాని నీళ్లు పొయ్యవలసి వస్తే వాళ్ళు విసుక్కుంటూ గొణుక్కుంటూ ఆ పనిచేస్తారు. పువ్వులు పూస్తే మటుకు సజ్జ పట్టుకుని పూజకి పూలకోసం ముందు బయల్దేరేది అమ్మే. ఆవిడపూజకి ఎన్ని పూలయినా చాలవు. దొడ్లో పూసిన పూలల్లో సగం మా ఇంట్లో దేముడుకే సరిపోతాయి. "కొద్దిగా కోసుకోరాదూ?" అనే మాట తాతయ్య అంటే ఏదో ఒక విధమైన సమాధానం వస్తుంది. అదేమాట నేనంటే 'ఏడిశావులెద్దూ. ఇంకోమారు ఆ మాట అన్నావంటే కళ్ళోతాయి. జాగ్రత్త!' అంటుంది అమ్మ. దానికి తీవ్రమయిన జవాబు నేను ఇవ్వగలను. కాని ఏం ప్రయోజనం? ఆవిడ చేసేపని ఆవిడ మానితేగా.

ఇకపోతే ఇరుగూ పొరుగూ సంగతి. అందరికీ ఇళ్ళూ వాకిళ్ళూ ఉండవు. ఉన్నవాళ్ళయినా వాళ్ళలో అందరికీ మొక్కల సరదా ఉండదు, ఏ కొద్దిమందికో తప్పించి. ఆ కొద్దిమంది ముచ్చటపడి పూలమొక్కలు పెంచుకుంటే ఆ పువ్వులు అందరికీ కావాలి. తెల్లవారటం ఆలస్యం 'పూలు కావాలండీ' అంటూ ఒకరితర్వాత ఇంకొకరు వరసగా వస్తారు. వల్లకాదనటానికి అనేక రకాల మొహమాటాలుంటాయి. ఇరుగూ పొరుగూ అయింతర్వాత ఏవో అవసరాలు అందరికీ ఉంటాయి. ఉదాహరణకి మా యింటి

(44-వ పేజి చూడండి)



ఆయా ఋతువుల శీతోష్ణస్థితులకు తగినట్టు టోపీలు తయారుచేయటంలో నిపుణురాలైన అమెరికన్ మహిళ శాలీవిక్టర్ డిజైన్ చేసిన టోపీ పేషన్లు ఈ టోపీలన్నీ వసంతఋతువుకు తగినవి

ఏ ఎండకా టోపీ

ఏ ఎండకా గొడుగు అనేమాట అమెరికన్ స్త్రీలకు బాగా అన్వయిస్తుంది కాలాలతోపాటు అక్కడి మహిళల నెత్తిమీద టోపీలుకూడా మారుతూ ఉంటాయి గత వసంతఋతువులో ఈహాట్‌లలో వచ్చినన్ని రకాలు ఇంతకు ముందెప్పుడూ రాలేదు— ప్రతీదీ ఒక శిల్పంతో కొత్త సొగసుతో అలరిస్తుంది ఈరంగంలో ప్రవీణురాలు, శాలీ విక్టర్ అమెరికాలో హాట్‌లు తయారు చేసే వారందరిలో మేటిగా పేరు పొందింది హాట్‌ల తయారీకి ఒక పద్ధతి రూపొందిస్తున్నదీమె

శాలీ తయారుచేసిన ప్రతి హాట్‌లోను ఏదో కొత్తదనం కనిపిస్తూ ఉంటుంది ఒక నూతన కళాసృష్టి విస్పష్టంగా వెల్లివిరిస్తూ ఉంటుంది ఈమె తయారుచేసిన హాటులను శ్లాఘిస్తూ అనేకమంది పత్రికల్లో వ్రాస్తూ ఉంటారు న్యూయార్కర్ పత్రిక

రచన: కేథీస్ ఐర్స్

ఈమెను "స్ట్రా ఫెల్ట్ హాట్‌ల మహాశిల్పి" అని వర్ణిస్తూ "ఎబ్బెట్టుగా లేకుండా ప్రతి విషయంలో స్త్రీత్వం కనిపించేలాగా కోరిచినట్టు మహిళల హాట్‌లు తయారు చేస్తుందామె" అని వ్రాసింది.

శాలీవిక్టర్ స్వయంకృషివల్లనే ప్రతిభావంతురాలయింది. సూదిపట్టుకోవటం చేతయినప్పటినుంచీ కుట్టుపని ప్రారంభించింది. చిన్న చిన్న ముక్కలను పోగుచేసి హాట్‌గా తయారుచేసుకోన ప్రారంభించింది. నెమ్మదిగా ఇతరులకుకూడా తయారుచేయసాగింది. "కట్లెన్సు, జాకెట్లులాగ హ్యాట్లు అంత అవసరం లేదు కనుక, నాకు వీటినే తయారు చేయటం అంటే మహాసరదాగా ఉంటుంది" అంటుందామె.

శ్రీమతి విక్టర్ 18వ ఏట ఒక పెద్ద న్యూయార్కు డిపార్టుమెంటు స్టోర్సులో హ్యాట్లు వగైరా విభాగంలో స్టాకు గరల్ గా చేరింది. అమెరికాలో సామాన్యంగా వేసవి సెలవులలో తాత్కాలిక ఉద్యోగాలు చేయటం కద్దు. అలాంటి ఉద్యోగమే శాలీకి లభించిందికూడా. కాని వేసవికాలం అయేటప్పటికి ఈమెకు హెడ్ సాక్ గరల్ ఉద్యోగం ఇచ్చారు. తాను టీచరు కావడానికి, పొందుతున్న శిక్షణకు స్వస్తిచెప్పి ఈ ఉద్యోగంలోనే ఉండిపోయింది.

ఏడాది లోపుగానే ఈమెకు అసిస్టెంటు బయ్యర్ (కొనుగోలుదారు)గా ప్రమోషన్ వచ్చింది. తర్వాత మరొక స్టోరులో హెడ్ మిలినరీ బయ్యర్ గా చేరింది. హ్యాట్ వ్యాపారంలో శాలీవిక్టర్ మాట వేదవాక్కులా చెలామణి అవటం మొదలయింది.

ఇలా హ్యాటులు తయారుచేస్తూ, ఆ ఉద్యోగంలో ఎనిమిదేళ్లు గడిపింది. ఈమె తయారు చేసే హ్యాట్లు చాలా అందంగా ఉన్నవన్న పేరు నలుమూలలా ప్రాకింది అస్టోరులో శాలీ విక్టరు హ్యాట్లు ఒక ప్రత్యేక ఆకర్షణగా ప్రసిద్ధికెక్కినవి వివాహమైనా ఈమె ఈవిద్య వదలుకోలేదు పిల్లతల్లి అయిన తర్వాత కూడా భర్త చేస్తున్న హ్యాట్లు, స్త్రీలకు పనికివచ్చే ఇతర అలంకార వస్తువుల వ్యాపారానికి సహాయపడసాగింది

1934 లో భర్త సెర్జ్ విక్టర్ ప్రోద్బలంతో ఈమె హ్యాట్ల వ్యాపారం చిల్లరగానూ టోకుగానూ చేయ మొదలుపెట్టింది ఈమెలో నైపుణ్యం వ్యాపారదక్షత, కళాశక్తి, ఆధునిక దృష్టి ఉండటం చేత శాలీ విక్టర్ షాప్ స్త్రీల యాత్రాస్థలంగా తయారయింది

మిసెస్ విక్టర్ కు అందాల డిజైన్లు అంతులేనన్ని తడుతుంటవి "దైనందిన జీవితానికి ఉపయోగపడేటట్టు వివిధవర్ణాలను, వస్తువులనూ సమన్వయపరచటం ఒక యోగదృష్టి లాంటిది దీనికి తర్కదృష్టి సాంకేతిక పరిజ్ఞానం, సరైన పనితనం అవసరం" అంటుందామె

ఆమెకు టీచరుగా పనిచేయాలనే సరదా వుంది అది కూడా నెరవేరింది న్యూయార్కు యూనివర్సిటీలో ఈమె అనేక సంవత్స



రకరకాల ఫేషన్లటోపీలు తయారుచేయటంలో గొప్ప నిపుణురాలని పేరుపొందిన శాలీ విక్టర్.

ఏ యెండకా టోపీ

కాలు మిలినరీ డిజైనింగ్ తరగతి నిర్వహించింది. ఎవరైనా వచ్చి తాను అందంగా కనిపించాలంటే ఏ ఏ రంగుల దుస్తులు ధరించాలి, ఏ ఏ రకం హ్యాట్లు ధరించాలని సలహా అడిగితే ఎంతో ఆలోచించి వారి స్ఫురద్రూపులుగా ఉండే ఉపాయాలు చెప్పేది. ప్రజలందరూ ఆమెను ఎంతో గౌరవంగా చూస్తున్నారంటే, ఆ ఆకర్షణ శక్తి, ఆకట్టుకోలుతనం ఆమెలోనే ఉన్నవి.

ఇటీవల పోప్ పట్టాభిషేకోత్సవాన్ని ఈమె చూచి, దానిలో కొందరు మత గురువులు ధరించిన టోపీను ఆధారంగా చేసుకుని, ఉద్యోగాలుచేసే స్త్రీలు ధరించేటందుకు పనికివచ్చే అనేక హాట్లు తయారు చేసింది.

అంతర్జాతీయరీతులను అమెరికను రీతులలో సమన్వయపరిచి కొత్తదనం చూపించటంలో మిసెస్ విక్టర్ ప్రపంచ ఖ్యాతి గాంచింది. ఉదాహరణకు, మెక్సికోనుంచి సాంబ్రేరో, సయాంనుంచి టరెట్, భారతదేశంనుంచి సిక్కు తలపాగా, చైనా ప్రధానపుటుంగరం, లాటిన్ అమెరికా నుంచి బ్రాసీలియా తెప్పించి వాటిని ప్రాతిపదికగా పెట్టుకుని కొత్తకొత్త హ్యాటులు తయారుచేసింది.

ఈనాడు శాలీ విక్టర్ హ్యాట్లను న్యూయార్కు ఆర్టు మ్యూజియాలలో పదిలపరుస్తున్నారు. అమెరికాలో ప్రఖ్యాత మహిళలు కూడా ఈ హ్యాటులు ధరిస్తుంటారు. విక్టర్ కొన్నేళ్లుగా ఐసెన్‌హోవర్ సతికి హ్యాట్లు డిజైను చేస్తున్నది. రూజువెల్టు సతి ట్రూమన్ సతికి కూడా ఈమె హ్యాట్‌లు ఇస్తుండేది. ★

పువ్వులు

(42-వ పేజీ తరువాయి)

పక్కవాళ్ళకీ మాకూ కొద్దిగా డబ్బు లావాదేవీలున్నాయి. అవి పెద్దమొత్తాలు కావనుకోండి. అయినా మొహమాటం. వాళ్ళ పిల్లలు పూలకోసం వస్తే కాదని ఎలా చెప్పటం? అలాగే మిగతావాళ్ళను. ఒకాయన నాన్నగారి స్నేహితులు. మరొకరు పెద్ద ఆఫీసరు. మరొకాయన బాగా డబ్బున్నాయన. వీళ్ళ తాలూకు పిల్లలు, జవానులు, పని మనుష్యులు చిన్న చిన్న పళ్ళాల నగ్గిర్నించి పెద్దపెద్ద సంచీలవరకూ చేత బట్టుకుని వస్తారు. బతికించి వాళ్ళని కోసుకోమంటే వాళ్ళ ఆకలికి అంతు వుండదు. మొగ్గల్తో సహా కోసేస్తారు. అంచుకని మనం కోసి ఇవ్వటం పెట్టుకుంటే రోజల్లా అక్కడే సరిపోతుంది. అంగులో తక్కువ ఇచ్చారనీ, అన్నిరకాల పువ్వులూ ఇవ్వలేదనీ కోపాలు కూడాను. ఈ తిరోజులకంటె పండగరోజులైతే పూలకోసం వచ్చేవాళ్ళ సంఖ్య మరీ ఎక్కువవుతుంది. ఒక ప్రవాహంలా వచ్చిపడతారు. మనం విసుక్కుంటే వాళ్ళకి కష్టంగా ఉంటుంది.

చుట్టాలు వస్తూపోతూ వుంటారు. ఎంత మంచివాళ్ళయినా ఆ పూలదగ్గిరికి వచ్చేసరికి ఆ మంచితనం నిలుపుకోలేరు. వాళ్ళకి తెలియకుండానే వాళ్ళ చేతులు ఆ పువ్వుల్ని తుంపుతాయి. పెద్దవాళ్ళకే అజ్ఞానం లేనప్పుడు ఇక పిల్లల సంగతి చెప్పనక్కర్లేదు. 'అమ్మా ఆ పువ్వు నాకు కావాలే' అని ఓ గారాబుపట్టి మారాం చేస్తే ఆ తల్లి అతివినయంతో ఆ పువ్వు తుంపి వాడిచేతిలో పెడితే వాడు మరు నిముషంలోనే నలిపి నలిపి దుమ్ములో కలిపేస్తే నా మనసు ఎలా ఉంటుంది? గుండెలు పిండేట్టుగా అనిపిస్తుంది. అయినా పైకి ఏమీ అనటానికి వీల్లేదాయె. చుట్టం!

నాన్నగారికోసం ఎవరో ఒకరు వస్తూపోతూ వుంటారు. వచ్చేవాళ్ళంతా ఉత్తి చేతుల్తో పోకుండా చేతికందిన పువ్వులన్నీ కోసుకుని జేబురుమాళ్ళలో కట్టుకుని తీసుకుపోతూంటారు. పైపెచ్చు 'ఓహో! ఈ పువ్వులు ఎంత బాగున్నాయండీ' అంటారు నాన్నతో. నాకు వళ్ళు మండిపోయి "అంగుకనే అలా తుంపేసి తెప్పిపడ్డారా?" అందాం అనిపిస్తుంది. కాని అనలేను. ఏదో అడ్డుపడుతుంది. వీళ్ళంతా ఇంతంత చదువులు చదువుకున్నారు. సంపాదించుకుంటున్నారు. పిల్లా పాపాతో సంసారాలు పెట్టుకుంటున్నారు. ఆ పాటి సంస్కారం వీళ్ళలో ఎందుకు లుప్తమవాలి? అసలు మనవాళ్ళకి ఉన్న దానిలో ఉన్నంతగా ఆనందాన్ని అనుభవించటం చేతకాదేమో అనిపిస్తుంది. మా వీధి చివర గొల్లవాళ్ళున్నారు. వాళ్ళ ఆస్తి మేకలూ గొర్రెలూను. మేతకోసం వెంటబెట్టుకొని వాళ్ళు మాయింటిముందునుంచే వాటిని తోలుకొని కొండమీదికి పోతూంటారు. నాన్నగారి కోసరం వచ్చేవాళ్ళలో నూటికి ఒకరికో ఇద్దరికో తప్పించి గేటుతలుపులు తీసుకొని లోపలికి వచ్చిన తర్వాత ఆ తలుపులు మళ్ళీ మూసెయ్యాలనీ అలాగే మళ్ళీ వెళ్ళేటప్పుడు కూడా గేటు తలుపులు మూసి వెళ్ళాలనీ గుర్తించలేని వాళ్ళే. వాళ్ళే ఏమిటి మనలో



కవలలూ, కలలు

కలలపై నాకు చాల నమ్మకముంది. సాధారణంగా రెండు దినాల్లో జరుగబోయే విషయాలు ముందుగా కలలో కనపట్టం నాకు అనుభవం:—

కాశ్మీరు సుందర దృశ్యాలు, మైసూరు బృందావన్ గార్డెన్స్ యెక్కువగా నాకు కలలో కనబడుతుంటాయి. కలలోనేగాక తరువాతకూడ ఆప్రదేశాలు కళ్ళకు కట్టినట్టు కనపడతాయి. నిజంగా ఆదృశ్యాలు ఎలా వుంటాయో నాకు మామూలుగా తెలియదు.

ఒక్కొక్కమారు నాకు, మా చెల్లికి ఒకేలాంటి కలలు వస్తాయి. ఉదయంలేచి చెప్పుకుంటే ఒకేలాంటి కలలు. మాలో మాకే అనుమానంకల్గి కలలను వ్రాసుకుంటే ఒక్కొక్కనాటి కలలు ఒకేతీరుగా వుండేది. నేను సముద్రంపై ప్రయాణం చేసినట్టు కలగంటే సమంగా అదేకల అదే రాత్రి మా చెల్లి కంటుంది. "కవల పిల్లలకు" యిలాంటి యేక ఆలోచన లుంటాయని యెవరో శాస్త్రజ్ఞుల తేల్చినట్లు చదివేను. గాని యీ నాడు అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను. మా యిద్దరం "ట్విన్స్"మి కాదు కదా— నాలుగేళ్ళు నాకంటే చిన్నది. పైగా మా అభిరుచులుగూడ చాలవరకు భిన్నం— ఇదంతా ఆలోచిస్తే కలల కనటంకూడా (ఆనందకమైనవి) ఒక అదృష్టమే.

వి. ఈశ్వరి (అలుదు—)

*　　*　　*

కలల్ని నమ్మటానికి వీలులేదు. ఏది తల్చుకుంటూపడుకుంటే అదే కలగా వచ్చినట్లుంటుంది. మా ఇంట్లో ఒకమ్మాయి నిద్రలోనే రాత్రి పదిగంటలకు లేచి తలుపులన్నీ తీసుకుని ప్రైవేటుమాష్టారింటికెళ్ళి "మాష్టారు, మాష్టారు మా అన్నయ్యను తొందరగా రమ్మన్నారండి అంటూ వాళ్ళ తలుపు బాదటం మొదలెట్టింది. ఆ కొళ్ళడంచూసి మొగవాళ్ళు వెళ్ళి తీసుకురాబట్టి సరిపోయింది. ఎవరైనా చిన్నపిల్లలు కలవరించేటప్పుడు నాకు మహాసరదాగా వినాలనిపిస్తుంది. పగలల్లా వాళ్లు పోట్లాడుకున్న మాటలు, అవీ అదేపనిగా కలవరిస్తారు.

గమిని. విమలాగోపాల్.
విజయవాడ.

*　　*　　*

శ్రీమతి కె. లీలావతిగారు వ్రాసిన 'కలలు'అను వ్యాసం చాలాబాగుంది. కాని ఆమె ఒకచోట "జాతకాలను ఎంత వెర్రిగా నమ్మేస్తారో వీటిని (కలలు) అంతవెర్రిగా నమ్మేవారున్నారు" అని వ్రాశారు. జ్యోతిశ్శాస్త్రం ఒక మూఢనమ్మకంగాను, ఒక కలగాను వారు భావించడం సాహసం. జ్యోతిశ్శాస్త్రం, గణితశాస్త్రంలో ఒకభాగం. ఒక్క భారతదేశములోనేగాదు, ప్రపంచములో చాలదేశములలో యీ శాస్త్రమునకున్న విలువ వారికి తెలిసేయుండాలి. అనాదిగా మహామేధావులైన శాస్త్రజ్ఞులు కేవలం వెర్రివారై యీ శాస్త్రాభ్యాసం చేయలేదు.

అయితే జ్యోతిశాస్త్రం మానవ పురోభివృద్ధికి మంచిదా, కాదా అన్నది వేరు విషయం. శాస్త్రమే ఒక వెర్రినమ్మకం అని వ్రాసేవారు, ఆ శాస్త్రమునుగూర్చి పూర్తిగా తెలిసికొంటే నే తప్పు. ఏదో ఆషామాషీగా యిటువంటి మాట విసరడం తగదు.

యర్రమిల్లి, వెంకటేశ్వర్లు,
(విజయవాడ.)

*　　*　　*

కె. లీలావతిగారు కలలయందు చాలా అనుభవమున్నవారిలాగా కలలను విపులీకరించి అందరకు అర్థమయేటట్లు చక్కని స్థాయిలో వ్రాసినారు, వారికి అభివందనలు.

పి. వి. ఆర్. శేషు (విజయవాడ.)

*　　*　　*

'కలలు' వ్యాసం చదివాను. చాలా బావుంది. రచయిత్రికి వనితావాణి ద్వారా నా అభినందన లందచేస్తున్నాను.

ఎం. బి. జి. తిలక్, (విజయవాడ.)

*　　*　　*

"మీ వారింకా ఇంటికి రాలేదా" అన్న సులోచనగారి వ్యాసం స్థితిగతులను శ్రద్ధగా పరిశీలించి వ్రాసినట్లు కనబడుతుంది. ఈ రోజుల్లో వున్న సంగతి యదార్థముగా వ్రాసినారు. నూటికి నూరుపాళ్ళు నిజం. వ్యాసం చాలా బావున్నది.

(కొర్మంగి శాంతామోహన్,
(ఖమ్మంమెట్టు)

*　　*　　*

నాంచారమ్మగారు వ్రాసిన 'పరీక్షల్లో' అన్న వ్యాసం చాలా బాగుంది. వారు అతి స్వభావికంగా వ్రాశారు.

'పుస్తకం తీస్తే అయోమయం'
'అది మూసేస్తే మరీ భయం'

అన్న వాక్యం మరీ బాగుంది.

కుమారి ఆదుర్తి ఇందిర (రావెల)

చాలామందికి అలాంటి అలవాట్లు లేవు. గేటు తీసివుంటే మేకలు చొరబడి మొక్కలన్నీ మొదలంటా తినేస్తాయి. అలా మేకల్నించి మొక్కల్ని కాపాడటమన్నది ఓ సమస్యఅయి కూచుంది. అస్తమానూ అదే ధ్యాసలో ఎవరుమటుకు ఉంటారు? అలా మేకల నోటబడి మా దొడ్డిలో చాలా మొక్కలు చచ్చిపోయాయి. ప్రాణం వుసూరు మంటుంది. ఏం చేస్తాం? ఓ బోర్డు మీద "దయయుంచి గేటుతలుపులు మూసి లోనికి రావలెను" అని రాసి గేటుకి వేలాడదీశాను. మర్నాడు ఉదయంచూస్తే ఆ బోర్డు అక్కడలేదు. ఎవరో కొంటె పిల్లలు దాన్ని తీసి ముక్కలు ముక్కలుగా చేసి పెంటకుప్పలో పడేశారు. తాతయ్య అంటూంటాడు "చివరికి ఈ పూల మొక్కలు మనకి ఓ పెద్ద సమస్యగా తయారయాయి. నోరుగల జంతువులూ, నోరులేని మనుష్యులూ ఒకతీరులో మసలుతున్నారు." అని.

అవును నిజం తాతయ్య నేనూ ఇలాంటి అభిప్రాయాల్ని ఎన్నయినా వెలిబుచ్చుతాం. ఏమిటి ప్రయోజనం? ఎవరూ మామాట వినరు. మనదేశంలో ఎలాంటి మంచిపన్లు చెయ్యటానికయినా, క్రమశిక్షణ లేకపోవడం అనేది ఎక్కడికక్కడ అడ్డుపడుతోంది. ఇక సౌందర్యారాధన సంగతి వేరే చెప్పాలా? ★

★ 'ఓరేయ్, సత్యంగారూ' ★

(36-వ పేజీ తరువాయి)

పడకుండానే అతని జీవితం గడిచిపోతుంది.

వరసమ్మగారు కల్పించుకొన్న రూపం వేరు. ప్రత్యక్షమైన సౌమ్యమూర్తికి "తల్లీ" అని తనను సంబోధించే వినీతుడైన వ్యక్తి మూర్తికి ఆ కల్పితరూపంతో సంబంధంలేదు.

దుఃఖంలో ఉన్నప్పుడు ఎవరు నిజమైన స్నేహితులో హృదయమే చెబుతుంది. భారమంతా మోపడానికి అణుమాత్రమైనా సందేహించకుండా చేస్తుంది. ఈవిషయంలో బాలబాలికల మనఃప్రవృత్తికి దుఃఖ వివశులైన వారి మనఃప్రవృత్తికి భేదం కనుపించదు.

ఆలోచించేశక్తి ఆమెకు లేదు. ఏది ఉచితమో ఏది కాదో తెలియదు. సోమరాజుగారి మాటలు విన్నదామె. వెంకటరాజు ముఖం చూచింది. భగవంతునిమీద భారం వేసింది. పిల్లవాడిని అందించినది.

బయట లోగొంతుకలో డాక్టరుగారికి సోమరాజుగారికి వాగ్యుద్ధం సాగుతూ ఉంది

"వెంకటరాజును పంపడం అతన్ని చంపడమే. పిల్లవాడిని పంపినా ఏమి కానున్నదో చెప్పడం కష్టం. పంపకపోయినా అంతే, సందిగ్ధమైన ఫలితాన్ని ఆశించి నిశ్చయమైన చావు తెచ్చిపెట్టడం వివేకమా?" ఇది డాక్టరుగారి వాదం.

"వెంకటరాజు ప్రాణం పోవచ్చు. కాని సత్యంగారి కుమారుని ప్రాణం దక్కితే—ఆలాంటి అదృష్టమే గనుక సాధ్యమైతే అందుకోసం వెంకటరాజు ప్రాణం పోయినా సరే. నమ్మిన స్నేహితునికోసం ప్రాణత్యాగం ఏమంత గొప్పవిశేషం? ఇంతా చేసి ప్రయత్నం మనది. ఫలితం దైవాధీనం. ప్రయత్నం చేద్దాం. దీనికి వివేకంతో నిమిత్తంలేదు." ఇదీ సోమరాజుగారి సమాధానం.

వెంకటరాజు డాక్టరుగారి సైకిల్ మీద సత్యంగారి బిడ్డను భుజంమీద వేసుకొని ఆచీకటిలో—గ్రామంవైపు బాణంలా దూసుకొని వెళ్ళిపోయాడు. అప్పుడు రాత్రి పదిన్నర అయింది.

* * *

ఇంతవరకు జరిగినది ఒకలక్ష కాండిల్ పవర్ ఉన్న ఫ్లడ్ లైట్ల కాంతిలో రంగస్థలం మీద ప్రేక్షకుల సమక్షంలో

ముందునడిచినది నేపథ్యంలో—గ్రామంలో రోడ్డుప్రక్క చీకటిలో చెట్టుక్రింద నులకమంచంమీద నల్లదుప్పటి ముసుగుదన్ని పడుకొన్న ఆసామీ సాక్షిగా.

* * *

—గ్రామంలో పోలీసు స్టేషన్ రోడ్డు ప్రక్కనే ఉంది. స్టేషన్అధికారి యువకుడు. రోజులు అయి ఆ గ్రామానికి వచ్చాడు. ఆప్రాంతంలో చట్టాలపట్ల గౌరవం సుతరామూ లేదని తెలుసుకొన్నాడు. చట్టాలపట్ల గౌరవం పునరుద్ధరించడానికి కంకణం కట్టుకొన్నాడు.

ఛార్జి అప్పగించిన వృద్ధ పోలీసు సబ్ ఇన్స్పెక్టరు చేసిన హెచ్చరిక ఆ యువకుని మనసులో నాటుకొన్నది. ఆ ప్రాంతంలో పెద్ద మనుషులు అయిన రౌడీల విషయంలో మాత్రం జాగ్రత్తగా మసలుకొమ్మని, అధికారం చూపడానికి నిలబెట్టుకొనడానికి ప్రయత్నించడం ప్రాణాపాయకరమని ఆ వృద్ధ అధికారి హెచ్చరించాడు. ఆలాంటివాళ్ళను సక్రమమైన దారికి తీసుకొని రావాలని నిశ్చయించుకొన్నాడు ఆ యువ అధికారి.

* * *

రాత్రి 11 గంటలు అవుతున్నది. లఘుశంక నివారించుకొనడానికి పోలీసు సబ్ ఇన్స్పెక్టరుగారు రోడ్డుదాటి అవతలి పక్కకు వెళ్ళుతున్నారు. అది చట్టానికి విరుద్ధమేఅయినా ఆ గ్రామంలో గత్యంతరం లేదు.

రోడ్డుమీద శరవేగంతో వస్తున్న సైకిల్ చప్పుడు వినపడింది. సబ్ఇన్స్పెక్టరు పరికించి చూచారు. సైకిల్ కు లైటులేదు. ఇది చట్టాలపట్ల గౌరవం పునరుద్ధరించడానికి అదను. ఇన్స్పెక్టరుగారు నిలబడ్డారు.

"ఏయ్ సైకిల్, ఆగు" అని గర్జించారు. సైకిల్ ఆసామీ బ్రేకువేసి, ఒకకాలు

నేలమీద అని, ఇన్‌స్పెక్టర్ వంక చూశాడు.

సైకిల్ ఆసామీ భుజంమీద పిల్లవాడు ఉన్నాడు. ఇది రెండవ నేరం.

"దీపంలేదు. పైగా ఇద్దరు. పద స్టేషన్‌కు పద" అన్నారు ఇన్‌స్పెక్టరుగారు గర్జిస్తూనే.

"నేరం అని తెలిసినా తప్పలేదు. పిల్లవాడు జబ్బుగా ఉన్నాడు. ప్రమాదస్థితి. ఆస్పత్రిలో చేర్పాలి. నన్ను పోనీయండి" అన్నాడు సైకిల్ ఆసామీ.

"వీలులేదు. సైకిల్ మీద నిలబడే మాట్లాడుతున్నావు. పొగరు కూడానా. పద స్టేషన్‌కుపద" అని రెట్టించారు ఇన్‌స్పెక్టరుగారు.

"ప్రమాదస్థితి అని ముందే చెప్పాను. పోనీయండి" అన్నాడు సైకిల్ మనిషి.

"దిగరా, ఇంకా మాట్లాడుతున్నావు" అని అరిచారు ఇన్‌స్పెక్టరుగారు.

"మీరు చేసిన అమర్యాదకు మరొక సమయం అయితే తగిన సమాధానం చెప్పి ఉండేవాడిని. ఇప్పుడు అయినా మించిపోయింది లేదు. నేను ఎప్పుడూ అబద్ధంచెప్పి ఎరుగను. పిల్లవాడిని ఆస్పత్రిలో చేర్చి రానీయండి. మీకు సంతృప్తికరమైన సమాధానం చెబుతాను. నేనెవరినో మీకు తెలియదు. చెబుతాను వినండి. నా పేరు వెంకటరాజు. మాది——గ్రామం (సోమరాజు గారి గ్రామం)" అన్నాడు వెంకటరాజు.

వృద్ధ ఇన్‌స్పెక్టరు పట్టికలోని పెద్ద మనుషులు అయిన రౌడీలలో ఆ పేరుకు చాలా ఉన్నతమైన స్థానంఉంది. ఈ అవకాశం ఏమైనా జారవిడువరాదని నిశ్చయించుకొన్నారు ఇన్‌స్పెక్టరుగారు.

"దిగరా ముందు" అని బైసికిలు హేండిల్ బార్ చేతితో పట్టుకొని గద్దించారు.

పిల్లవాని ఒళ్ళు కాలిపోతూ ఉన్నది. జ్వరతీవ్రతలో అస్పష్టంగా చాలా సేపటినుంచి ఏదో మూలుగుతూ ఉన్నాడు. ఇంక వెంకటరాజు సహించలేకపోయాడు. రెండవకాలు కూడా అవలికి తీసుకొని సైకిల్‌కు స్టాండువేశాడు: భుజంమీద పై పంచె రోడ్డుమీదపరిచి పిల్లవాడిని దానిమీద పరుండబెట్టాడు. ఒక్క అంగలో ఇన్‌స్పెక్టర్ మీద పడి చొక్కా పట్టుకొని మెడలలోంచి బెల్టు లాగి ఇన్‌స్పెక్టర్ పీకకు ఆన్చాడు. వెంకటరాజు భీమబలుడు. అతని చేతిపట్టు వదిలించుకొని అడుగు వెనక్కు వేయడం ఇన్‌స్పెక్టర్‌కు సాధ్యం కాలేదు. వెంకటరాజు క్రమంగా ఒత్తిడి హెచ్చించాడు. ఇన్‌స్పెక్టర్ చొక్కామీద రక్తం బొట్టు పడ్డాయి.

"పీక ఉత్తరించివేయనా? పోనిస్తావా" అని నెమ్మదిగానే అడిగాడు వెంకటరాజు.

"పిల్లవాడిస్థితి ప్రమాదంగా ఉంది. ఆస్పత్రిలో చేర్పడానికి మాట ఇచ్చాను. లేకపోతే ముందే నీపీక ఎగరవేద్దును. ఇప్పుడు అయినా మించినది లేదు. పోనిస్తావా" పిల్లవాడిని ఆస్పత్రిలో చేర్చి తిరిగివస్తాను. నీ ఇష్టంవచ్చినపనిచేయి. ఓపిక ఉంటే బదులు తీరుస్తాను. లేదంటావ ఇప్పుడే ఉత్తరించి వెళ్ళుతాను. ఏమంటావు' అని అడిగాడు.

ఇన్‌స్పెక్టర్ చాలా ప్రయత్నంమీద గుటక వేశాడు.

"నావల్ల తప్పుఅయింది. ప్రాణం రక్షించండి. మీ ఇష్టంవచ్చిన చోటికి వెళ్ళండి" అని ప్రాధేయపడ్డాడు.

వెంకటరాజు అతనిని విడిచి, పిల్లవాడిని భుజంమీద వేసుకొని, సైకిల్ ఎక్కి ఆస్పత్రికి వెళ్ళిపోయాడు. 11 గంటలు అయింది. అంతా ఒక గంటలో జరిగిపోయింది.

* * *

పిల్లవాడిని ఆస్పత్రిలో చేర్పినపిదప వెంకటరాజు పోలీసుస్టేషన్‌కు వెళ్లాడు. పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు అతనిమీద కేసు పెట్టలేదు. సంగతి తెలుసుకొన్నాడు. ఔదార్యం చూపాడు. మర్యాద కూడా చూపాడు. ఉభయులకు స్నేహం కుదిరినదని ప్రతీతి.

ఇది విష్కంభం.

* * *

తెల్లవారేసరికి నరసమ్మగారు, సోమరాజుగారు, పాపాసాహేబు, సోమరాజుగారి పరివారము రెండెడ్లబళ్ళలో——గ్రామం చేరుకొన్నారు.

రామానికి ఆపరేషన్ అవసరం అయింది. చేశారు. పిల్లవాడు గండంగడిచి బయటపడ్డాడు.

అమలాపురం వెళ్ళిన రెవెన్యూ ఇన్‌స్పెక్టరు సత్యంగారు అర్జంటు పనిమీద కాకినాడ వెళ్లారు. ఏవేవో పనులమీద గ్రామాలు తిరిగి నరసమ్మగారు పిల్లవాడు ఆస్పత్రినుంచి——గ్రామానికి తిరిగివచ్చిన రోజునే ఆయనా తిరిగివచ్చారు.

స్థిరంగా ఒకచోట ఒకరోజు అయినా ఉండకుండా తిరిగారు ఇన్‌స్పెక్టరుగారు. అందుచేత సోమరాజుగారు పంపిన కబురు చేరలేదు.

* * *

లోపలికివెళ్ళి బట్టలు మార్చుకొంటున్నారు ఇన్‌స్పెక్టరు సత్యంగారు. పిల్లవాడిని ఎత్తుకొని తీసుకొనివచ్చి జరిగినదంతా సవివరంగా చెప్పడానికి నరసమ్మగారు ఆవేదన పడుతున్నారు.

""ఏరోయ్ సత్యంగారూ,ఏంచేస్తున్నావురా" అని బయటినుంచి పాలికేక వినిపించింది.

పిల్లవాడికి అంత జబ్బుచేసి గండంలో పడడం, తాను సమయానికి ఊళ్ళో లేకపోవడం చూచాయగా అడుగుపెట్టుతూనే విన్న సత్యంగారికి మనసు వికలమైపోయింది. దానికితోడు తహసీలుదారుగారిచేత కొన్ని మాటలు పడవలసిన అవస్థ కూడా పట్టింది. ఇంటికి వచ్చి ఇంకా జోళ్లు అయినా విప్పకొనకుండానే ఈపీడ ఒకటి.

సత్యంగారిలో సహనం నశించింది. కోపం పట్టలేకపోయారు.

"ఉండు. ఈపీడవదిల్చేస్తాను. ఈవేళతో ఈ వెంకటరాజు కని సరి" అంటూ ఉగ్రులై కదిలారు.

నరసమ్మగారు నిశ్చేష్టురాలు అయ్యారు.

"అయ్యయ్యో, అలా అనకూడదండీ. ఆయన్ని ఏమైనా అంటే పుట్టగతులుండవు. ఆరాత్రి నాలుగు లంఘనాలతో ప్రాణంఒడ్డి ఆమహారాజు అబ్బాయిని ఆస్పత్రికి చేర్చారుగాని లేకపోతే మన బ్రతుకు ఏమయ్యేదండీ. వెళ్ళండి. పిల్లవాడిని చూపించి, ఆయనకు దండంపెట్టండి. ఏమి చేసినా ఆయన ఋణం ఈజన్మకి తీర్చుకొగలమా" అన్నది నరసమ్మగారు.

"ఏరోయ్ పంతులుగారూ, ఎంతసేపు అయిందీ వచ్చి." తిరిగి బయటినుంచి పాలికేక వినిపించింది.

కృతజ్ఞతతో పిల్లవాడు దక్కిన ఆనందంతో నరసమ్మ కళ్ళు చెమ్మగిల్లాయి.

సత్యంగారు శూన్యంగా ఆమెవంక చూస్తూ నిలబడిపోయారు. ★

బాలసాహితి

గురుభక్తి

పరమానందయ శిష్యుల
గురువుగారు ఒకరోజున
జ్వర తీవ్రతచేత దేహ
మెరుగకుండ, పడియుండెను.

"గురువుగారి జ్వరతీవ్రత
మరణమునకు వచ్చునేమొ!"
అనుచు శిష్యు లందరునూ
ఆవేదన పడసాగిరి

శిష్యగణము ఆలోచన
చేయుచుండ, వారియందు
ఒకడు లేచి తనకు దగిన
ఉపాయమ్ము విన్నవించె

"నరుని ప్రాణ మరుగునట్టి
మార్గమేదొ తెలిసికొనిన,
గురువుగారి నెట్లైనను
బ్రతికింపగ సాధ్యమగును!"
అనిన వాని మంచి యూహ
కందరునూ "సరే" యనిరి.
వెనువెంటనె, శిష్యులంత
వైద్యునికడ కేగిరంత

అంతమంది శిష్యులునూ,
వైద్యుని ప్రశ్నించి రిట్లు.
"నరుని ప్రాణమేమార్గము
నందు పోవు తెల్పు"మనగ
వైద్యుడు బహు విశదముగా
అందరితో యిట్లు పలికె
"నరునికున్న-నవరంధ్రము
లందు దేనినుండియైన
ప్రాణమ్ము లదృశ్యరీతి
పైకి ఎగిరిపోవుచుండు"
అనిన పలుకు వినిన పిదప
గురువుగారి దరి జేరిరి

నవరంధ్రములం దుండియు
గురుని ప్రాణ మెగురకుండ,
గురువుగారి నవరంధ్రము
లన్నిటినీ - మూసిపట్టి,
"గురువుగారు బ్రతుకగలరు.
ప్రమాదంబు దాటిపోవు!"
అనుచు శిష్యు లందరునూ
అదిమి, మూసి పట్టుకొనిరి
నవరంధ్రము లన్ని మూయ,
నవలీలగ గురువుగారు
గుడ్లు తేలవైచి పిదప,
స్వర్గమునకు చేరుకొనిరి.

కందికట్టు అయ్యన్న

పౌణకడు బుడతలు

మందరపు పద్మ, లలిత

పూర్వం కమలాపురం అనే వూరు వుండేది. ఆ వూరిలో పద్మశాలీలు ఎక్కువగా వుండేవారు. ఆ వూరిలో రామప్ప గొప్ప నేతగాడు. అతడి కూతురు గౌరి. గౌరి అందానికి కుందనపు బొమ్మ! ఆ పిల్లకు అందానికి తగ్గ అహంకారం కూడ వుంది. ఒకసారి గౌరి చుట్టాలింట్లో పెళ్ళికి వెళ్ళింది.

పెళ్ళికొడుకు సీతయ్యది సుందరమైన విగ్రహం. పొలంపని చేస్తాడేమో శరీరం కండలుతిరిగి వుంది. గౌరి గబగబా పెళ్ళి పందిట్లోకి వెళ్ళింది. ముహూర్తపువేళ దగ్గరవుతుండడంవల్ల ఎవరిపనుల్లో వారు హడావుడిగా వున్నారు. గౌరికి వెంటనే తాంబూల మిచ్చేవంటే వారెవ్వరూ కనపడలేదు. మెల్లిగా పెళ్ళికొడుకు పీటదగ్గరకు వెళ్ళి "ఏం పెళ్ళి బాబూ! ఏనాటికీ కాదు! ఈపాటి వేళవుంటే పౌణకడు బుడతలు తయారు చెయ్యనా!" అంది. పౌణకం అంటే పెద్ద మేదరిబుట్ట. దాన్నిండా నూలువుండలు తయారు చెయ్యడమంటే మాటలా?

పెళ్ళికొడుకు మెల్లిగా తలెత్తి "ఈ మాట అన్నది ఎవరా?"ని చూశాడు. ఎదురుగ్గా గుండ్రటి మొహంతో గౌరి అందంగా కనపడింది. అందానికి తోడు ఎంతటి పనికత్తె! ఈ పిల్లను పెళ్ళిచేసుకుంటే తనజీవితం హాయిగా వెళ్ళిపోతుంది. తనకేదో కాస్త పొలమూ, పుట్రా వున్నది. దానిమీద వచ్చే ధాన్యపు గింజలే తిండికి సరిపోతాయి. ఇలాంటి పిల్ల పెళ్ళామైతే, గుడ్డకు లోటుండదు. ఈవిధంగా ఆలోచించుకుని సీతయ్య పీటలమీద పెళ్ళి తప్పించుకుని, గౌరినే చేసుకుంటానని పట్టుబట్టాడు. రామప్ప ఏమీ అడ్డంకి చెప్పకపోవటంవల్ల, వెంటనే పెళ్ళయిపోయింది.

గౌరి అత్తవారింటికి వెళ్ళింది. సీతయ్య, అతని తల్లిదండ్రులు, గౌరి కాస్తయినా నూలు తీస్తుందేమోనని ఆశగా చూచేవారు. కాని గౌరి ఎన్నడూ నూలు తీసిన పాపాన పోలేదు. క్రొత్తకోడలు సిగ్గుకాబోలు ననుకున్నారందరూ. చివరికి సీతయ్య గౌరిని, తమ పొలంవున్న పల్లెటూరు తీసుకుపోయాడు. వేరింటి కాపురం పెట్టినా గౌరి, ఎన్నడూ నూలు తీసినట్టు కనపడలేదు. ఇంక వుండబట్టలేక సీతయ్య ఒకనాడు చల్లగా 'పెళ్ళినాటి మాట' జ్ఞాపకం చేసాడు. గౌరి కిలకిల నవ్వుతూనే "రామప్ప కూతురినని, గప్పాలుకొట్టా ననుకున్నావు కాబోలు! రేపటినుండే పని ప్రారంభిస్తాను చూడు!" అంది.

గౌరి గబగబా చిన్నగదిని నూలు

రంగుల రాట్నం-4. వాల్ట్ డిస్నీ



"ఎన్నిసార్లు చెప్పాను, నాన్నా నాన్నా అనొద్దని. బొమ్మ నవుతానని చెబితే వినవ్వాదూ?"

★ పొణితడు బుడతలు ★

తీయడానికి కేటాయించింది. ప్రొద్దు టనగా పొలం వెళ్ళిన సీతయ్య పాయంకాలానికి అలసి సొలసి యింటికి వచ్చాడు. సీతయ్య యింట్లోకి వస్తూనే "గౌరీ! గౌరీ!" అని గట్టిగా పిలిచాడు. గౌరి ఎంతకూ పలకలేదు. చివరకు సీతయ్య, ఆ చిన్నగది దగ్గరకు వెళ్ళి తలుపు తియ్యబోయాడు. ఇంతలో గౌరి గబాలున తలుపుతీసి "నువ్వెళ్ళిన దగ్గరనుండి యిలా వంచిన నడుము ఎత్తకుండా పనిచేస్తున్నాను. ఎద్దులా



గదిలోకివచ్చి నూలంతా నాశనం చెయ్యకు"—అన్నది విసురుగా.

సీతయ్య చిరునవ్వు నవ్వుతూ "సరే లేవే! ఈ యేటి చివర నువ్వు తీసిన నూలంతా నా చేతికియ్యి. బట్టలు నేయిస్తాను" అన్నాడు.

గౌరి ఎలాగో అష్టకష్టాలు పడి ఒక బుడత తయారుచేసింది. రోజూ సీతయ్యకంటె ముందరేలేచి, ఆ గది లోకిపోయి నూలుతీస్తున్నట్టు, చుడుతున్నట్లు, ఒక్క బుడతతోనే తమాషా చేస్తుండేది. మళ్ళీ సీతన్న సాయంత్రం యింటికి వచ్చేటప్పటికి, అదే నాటకమాడేది. సత్తెకాలపు సీతన్న పాపం! గౌరి నిజంగా నూలు తీస్తున్నదనే నమ్మాడు. ఇలా కొన్ని రోజులు జరిగాయి. గౌరి గర్భవతి ఐంది. కడుపుతో వున్నా, కష్టపడడానికి లెక్కలేనట్లు, నాటకం సాగిస్తూనే వున్నది. తొమ్మిదో నెల వచ్చింది.

సీతయ్య భార్యనుచూసి "ఏమే! ఇంక రేపో, మాపో నీ పుట్టింటివారొచ్చి, పురిటికి తీసుకుపోతారు. నువ్వు తయారుచేసిన బుడతలన్నీ బైట పడేసిపో! నువ్వు పాపాయిని ఎత్తుకువచ్చేటప్పటికి గుడ్డలు తయారుచేయిస్తాను" అన్నాడు. గౌరికి, పచ్చి వెలక్కాయ నోట్లో పడ్డట్టయింది. అయినా జంకలేదు. అలాగే లెమ్మని వూరుకొంది. సీతయ్య రోజూ నూలుకోసరం వేధించడం మొదలుపెట్టాడు. గౌరి యింక ఏదో ఒకటి చెయ్యకపోతే లాభంలేదని నిశ్చయించుకుంది.

మెల్లిగా కొన్ని సత్తగుల్లలు పెద్దపెద్ద పూసలు, దుమ్ములు పోగు చేసింది. తెల్లటి క్రొత్తకోక కొన్నది. బాగా చీకటిపడ్డ తర్వాత, ఆ కుండ,

నిండుగా నూనెపోసి, పెద్దవత్తివేసి దీపం వెలిగించింది. ఆకోక కట్టుకుని, జుట్టంతా విరబోసుకుంది. పెద్ద కుంకుమబొట్టు పెట్టుకుని, పోగు చేసిన నత్తగుల్లలనీ వొంటినిండా కట్టుకుంది. కాళ్ళకు గజ్జెలుకట్టుకుని హుంకరిస్తూ సీతయ్య పొలంవేపుకు సరిగా అర్ధరాత్రి బయలుదేరి వెళ్లింది. అవి పంటరోజులు కావడంవల్ల సీతయ్య అక్కడే నిద్ర పోతున్నాడు. సీతయ్య అప్పుడే పొలమంతా కలయజూచి నిద్రపోదామని పడుకున్నాడు. ఇంతలో గౌరి గజ్జెలు చప్పుడుచేస్తూ "హం! హం!" అంటూ వచ్చింది. ఆ పిశాచిని చూడగానే సీతయ్య గుండె గుభేలుమంది. నీకింత పొగరుట్రా! నన్నే ఎరుగవ్!హూ!హూ! అంది దెయ్యం.

సీతయ్య వణికిపోతూ "అపరాధం! అపరాధం! తెనియదు తల్లీ!" అన్నాడు.

"నేనురా! గ్రామదేవతను! ఎల్లమ్మను! ఆకలి! ఆకలి! నిన్ను మ్రింగుతా!" అంది అమ్మవారు గంతులేస్తూ.

సీతయ్య వొళ్ళు చల్లబడిపోయింది. "వద్దు! తల్లీ! వద్దు" అన్నాడు ఎలాగో.

"అయితే నీ పెళ్ళాన్ని మ్రింగమంటావా?" అంది గ్రుడ్లు గిరగిర తిప్పుతూ.

"అహా! వద్దు! తల్లీ! నాభార్య కడుపుతో వుంది" అన్నాడు గుటకలు మ్రింగుతూ.

"పోని! పొట్టలోని పాపను తినమంటావా?" అమ్మవారు ఆలోచిస్తూ అడిగింది.

"అహాహా! అనలేవద్దు"అన్నాడు సీతయ్య.

"మరైతే! ఏమిటి మ్రింగమంటావ్! చెప్పు! పొణకడు బుడతలు మ్రింగనా?" అమ్మవారు విసుగ్గా అడిగింది.

సీతయ్యకు చిక్కే వచ్చింది. అతనికి పొణకడు బుడతలంటే పంచప్రాణాలూను! వాటిని చేతులారావదులుకోవడం యిష్టంలేదు! ఏమిచెయ్యడమా‌ని తికమకలు పడుతున్నాడు.

"హ! హ! ఆలస్యం పనికిరాదు! ఏదీ లేకపోతే నిన్నే మ్రింగుతా!" అని ముందుకు వచ్చింది అమ్మవారు.

సీతయ్య క్షణమాలోచించకుండా "సరే! తల్లీ! నీ యిష్టం! మమ్మల్ని చల్లగాచూడు"అన్నాడు చేతులు జోడించి.

అమ్మవారు సంతోషించింది. "పాపం! అన్నీ పొట్టబెట్టుకుంటే నీకుమాత్రం కష్టంగా వుండదూ! ఒక్క బుడతను మాత్రం వొదులుతాను. నాకు ఎల్లుండి నైవేద్యం పెట్టించు" అంటూ వెళ్ళిపోయింది.

గౌరి గబగబ యింటికి వచ్చి, ఆవేషమంతా విప్పివారేసి హాయిగా నిద్రపోయింది. ఇంకా తెల్లవారనే లేదు. మసక మసకగా వుంది. రోజూ తెల్లారితేకాని రాని సీతయ్య అమ్మవార్ని చూసి హడలుకోవడంవల్ల నిద్రపట్టక, అప్పుడే వచ్చి తలుపుతట్టాడు. గౌరి తలుపు తీసి "అరె! ఇంత తొందరగా వచ్చావేమిటి?" అని అడిగింది ఏమీ తెలియని దానిలా. సీతయ్య జరిగిన విషయమంతా పూసగ్రుచ్చినట్టు చెప్పాడు. గౌరి అంతా విని "అయితే నన్ను మింగమనకపోయావా?" అంది ధైర్యంగా.

"నినాన్న! నిన్నెలా మింగమననే! నువ్వులేకపోతే నేను బ్రతకగలనా?" అన్నాడు ప్రేమగా భార్య వైపుచూస్తూ.

"మరేమిటి మింగమన్నావ్" సంగనాచిలా అడిగింది గౌరి.

"అమ్మవారే అన్నదే! పొణకడు బుడతలు మింగుతానని! సరేనని ఒప్పుకున్నాను" అన్నాడు నసుగుతూ సీతయ్య.


"అయ్యయ్యో! ఎంతపని చేశావు! నా కష్టమంతా గంగపాలు చేశావు! ఎంత కష్టపడ్డాను! ఏదీ చూద్దాం పద! బుడతలున్నాయో లేవో!" అంది గౌరి గుండెలు బాదుకుంటూ. సీతయ్య కుక్కినపేనులా గౌరి వెంట గదిలోకి వెళ్ళాడు. గౌరి గ్రుడ్లనీరు కుక్కుకుంటూ, ఉన్న ఒక్క బుడతను తీసింది. సీతయ్య "ఆ! అదే! అదే! ఒక్క బుడత వదిలేస్తానని అమ్మవారు చెప్పిందే! ఎల్లుండి తప్పకుండా అమ్మవారికి నైవేద్యం పెట్టవే!" అన్నాడు సీతయ్య భక్తితో.

"పొణకడు బుడతలు పొట్టబెట్టుకున్నదిగాక నైవేద్యం కూడానా! ఎల్లుండి నేను మా పుట్టింటికి పోతాను. నీ యిష్టం వచ్చినట్టు చేసుకో" అంది గౌరి.

తన యుక్తి పారినందుకు సంతోషిస్తూ గౌరి, హాయిగా పుట్టింటికి వెళ్ళిపోయింది ❖

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

బాలల సంఘం



కిందటేడాది ఆంధ్ర సచిత్ర వారపత్రిక స్థాపించిన బాలల సంఘంలో వేలకొలది సభ్యులు అత్యుత్సాహంతో చేరారు, ఇంకా చేరుతున్నారు. వీరిలో ఎక్కువ మందికి సభ్యత్వపు కార్డులు పంపించాము. ఇంకా కొద్దిమందికి కార్డులు పంపించవలసి ఉంది. వీరికి కూడా త్వరలో కార్డులు పంపే ప్రయత్నాలు చేస్తున్నాము. అందరికీ కార్డులు ముట్టిన తరువాత వెంట వెంటనే రచనల పోటీలు మొదలైనవి ఏర్పాటుచేస్తాము.

16-7-58 సంచికనుంచీ 15-10-58 సంచిక వరకూ బాలలసంఘం సభ్యులపేర్లు దాదాపు 3000 పైగా ప్రకటించాము. మళ్లీ ఈ సంచికతో ప్రారంభించి మిగతా సభ్యులందరి పేర్లూ వరసగా ప్రకటిస్తూ ఉంటాము.

బాలల సంఘం సభ్యుల పేర్లు

1 చింతా వెంకటేశ్వరరావు (కాకినాడ) 2 తాతినేని సత్యకిశోర్ (విజయవాడ) 3 పన్నాల శ్యామసుందరమూర్తి (గుంటూరు) 4 పొట్టేళ్ళ ప్రభాకరరావు (వలేటివారి పాలెం నెల్లూరుజిల్లా) 5 నగరూర్ నారాయణరావు (విజయవాడ) 6 చెన్నూరి శాంతి అనే నాగభూషణ రామారావు (తణుకు) 7 యరబోలు అరుణ (అల్లూరు) నెల్లూరిజిల్లా) 8 గుత్తా వసుమతి (ఏలూరు) 9 కూసం రామిరెడ్డి (రమణాయపాలెం గుంటూరుజిల్లా) 10 బాలనాగు శేషమోహనరావు (భీమడోలు ప. గో. జిల్లా) 11 విష్ణువఝుల దుర్గా నాగేశ్వరసూర్యనారాయణశర్మ (చెరుకుగనుమ అగ్రహారం ప. గో. జిల్లా) 12 సూర్యదేవరకృష్ణ ప్రసాద్ (పెనుగంచిప్రోలు కృష్ణాజిల్లా) 13 పులుగుండం లక్ష్మి (గుంటూరు) 14 ద్వాదశి వెంకటగోపాలం (చోడవరం, విశాఖజిల్లా) 15 పి.ఆర్. విజయలక్ష్మి (పుత్తూరు చిత్తూరు జిల్లా) 16 వడ్డాది అనూరాధారాణి (గుంటూరు) 17 రాచకొండ గోపీదేవి (మాచర్ల గుంటూరుజిల్లా) 18 దేవరపల్లి సత్యనారాయణ (ఖండవిల్లి ప. గో. జిల్లా) 19 వై. రాజేంద్రప్రసాద్ (పామర్రు కృష్ణాజిల్లా) 20 పిడూరి పద్మావతమ్మ (కోవూరు నెల్లూరుజిల్లా)

21 బూసా చంద్రారెడ్డి (గుంటూరు) 22 సూరి నరేంద్ర నటరాజకుమార్ (రేపల్లె గుంటూరుజిల్లా) 23 పోలవరపు రవీంద్రనాథ రాగూర్ (మచిలీపట్నము) 24 కోరిమిల్లి వెంకటరమణమూర్తి (యలమంచిలి విశాఖజిల్లా) 25 పాబోలు వీరవెంకట సత్యనారాయణమూర్తి (దొడ్డవరం తూ. గో. జిల్లా) 26 జూపూడి రామాంజమ్మ (సత్తెనపల్లి గుంటూరుజిల్లా) 27 ఎస్. సావిత్రమ్మ (బాటాపారా రాయపూర్ జిల్లా) 28 జి. శ్యామల (చక్రధార్ పూర్ సింగ్ భూం జిల్లా) 29 చిలకమర్రి గీతారాణి (విశాఖపట్నం) 30 కుంకలకుంట చిన్నమ్మ (మాచర్ల గుంటూరుజిల్లా) 31 పొన్నాడ సత్యసూర్య వెంకట్రామయ్య (రాజోలు తూ.గో. జిల్లా) 32 గోలి రామమోహన్ రావు (గుంటూరు) 33 గోవాడ సుగుణవెంకాయమ్మ (భీమవరం ప. గో. జిల్లా) 34 వేమూరి హనుమంత కుమారకిశోర్ (గుంటూరు) 35 బర్రె భాస్కరరావు (ముప్పర్తిపాడు. ప. గో. జిల్లా) 36 కుంకలకుంట అక్కమాంబ (మాచర్ల గుంటూరు జిల్లా) 37 సేపూరి సరస్వతి (కడప) 38 అయ్యదేవర భాస్కరరావు (లక్ష్మీపురం కృష్ణాజిల్లా) 39 పులిమిరి మోహనరామలింగస్వామి (విశాఖపట్నము) 40 వేమూరి శ్రీకృష్ణ (హైదరాబాదు)

41 కుప్పిలి శకుంతలాదేవి (యానంపేట శ్రీకాకుళంజిల్లా) 42 కే. యస్. రాజలక్ష్మి హైదరాబాదు) 43 గొల్లపూడి వెంకట అనసూయ (జగ్గయ్యపేట కృష్ణాజిల్లా) 44 దేవగుప్తాపు శేషగిరిరావు (విశాఖపట్నము) 45 కొర్తూరి శోభారాణి (తణుకు) 46 పెనుగొండ కృష్ణమూర్తి (సామర్లకోట తూ. గో. జిల్లా) 47 డి. పీతాంబరస్వామి (పంధిని వరంగల్ జిల్లా) 48 జొన్నలగడ్డ వెంకటేశ్వరశాస్త్రి) (హైదరాబాదు) 49 వట్టికూటి నాగేంద్రప్రసాద్ (విజయవాడ) 50 డి. జయలక్ష్మి (కొండుగు మహబూబ్ నగర్ జిల్లా) 51 నండూరి శ్రీ సప్తగిరీశ్వర వ్యాజమహారాజ్ (తాడికొండ గుంటూరు జిల్లా) 52 పి. రమాకాంత్ రావు (హైద్రాబాదు) 53 సి. విజయలక్ష్మిరెడ్డి (కరీంనగర్) 54 జి. లోకేశ్వరరావు (ఖమ్మం) 55 సనపల సత్యనారాయణ (గుత్తావిల్లి శ్రీకాకుళం జిల్లా) 56 దారా భాస్కర్ (విజయనగరం) 57 ఆదిపూడి శాయికుమారి (హైదరాబాదు) 58 కే. రామకృష్ణారావు (సాలూరు శ్రీకాకుళం జిల్లా) 59 దశిగి నరశింహశాస్త్రి (కురదారోడ్) 60 గాడిచర్ల కామేశ్వరి (కాకినాడ.)

★ అబద్ధంలో నిజం ★

(13-వ పేజీ తరువాయి)

మర్యాదా ఏమనుకున్నారు?...

ఈ రకంగా అందుకొని పోతూంది...

ఇంక, యీమె యీమె అత్తగారూ నోళ్ళు తెరుచుకొని ఏమిటో యీ ప్రళయం అర్థంగాక.. ఆపలేక...

"ఏమమ్మా ఏమిటయిందీ?" అని అడిగారు

"యింకా ఏమయింది అని అడుగుతున్నారా? తెలియనట్టు మీ యింటివాళ్ళని కొంచెం అదుపులో పెట్టండి!" అంది.

"ఎవళ్ళని" అడిగేరు.

"మీ యింటి మొగాళ్ళని...ఎందుకలా మా యింటిచుట్టూ తిరుగుతాడు? అదేం సానికొంపా? సంసారుల కొంపా? మర్యాదకి ఆలోచించి, మీతో ముందే చెబుతున్నా...లేకపోతే ఏనాడో తగిన బుద్ధి చెబుదుం!" అంది రోషంగా—

"ఇంతకీ ఏమయిందీ?"

"ఏమవడం? మా పిల్ల వేపే చూస్తాడు? ఏమనుకున్నాడో? ఆడపిల్లలుండరా? యీ సారి జరిగిందంటే—మొగాళ్ళవరకూ వెడుతుంది."

ఇదివిని, యిద్దరూ ఏం తోచక, నమ్మలేక, ఆశ్చర్యపోయినారు.. 'ఆమె భర్త అలాటి మనిషి కాడు.. అయినా ఏమో' అని అనుకున్నారు—కాని ఆమె అత్తగారు, అంగుకొని—

"అమ్మా! ఆ ముక్క మేమూ నిన్ను అడగొచ్చా!" అని అంది.

"ఏమిటేమిటీ? తిరిగి అటుంచి యిటా? ఏమిటా అడిగేది?"

"మాకోడలు కొళాయికివెళ్ళి వచ్చేప్పుడు-ఎంగుకలా మీ ఆయన గించుకుంటాడు? దానివల్ల మేం యిప్పుడు మొహం ఎత్తుకు తిరగలేక పోతున్నామే?"

"ఏదో కారణం మామీదపెట్టి తప్పుకుందామనా? ఆయన అలాంటివారు కాదు. అయినా మీ కోడలికి—బుద్ధి వుండాలిగాని.. మగాళ్ళకేం.."

"అదిగలాగే.. మీ పిల్లకి బుద్ధి వుండాలిగాని, మా వాడేం చేయగలడు?.. యింత తెగించి, మంచీ, చెడ్డా ఆలోచించకుండా, ఏ మొహం పెట్టు గడగడానికి వచ్చేవు? మీ ఆయనకి పుట్టగతులుంటాయా?, ఎన్నిసార్లు ముఖంముందు చివాట్లు పెట్టినా కుక్కలా అదే వరసా? మేం మొగాళ్ళతో చెప్పలేకే పూరుకున్నామా? వెళ్ళు వెళ్ళు చాలు చాలు!" అని ఆమె అత్తగారనగానే—

అంత జోరుగా వచ్చిన మనిషి చల్లబడిపోయి నెత్తిమీద చేతులుంచుగొని, కూలబడిపోయి, విచిత్రంగా—

"ఏం చేయనమ్మా! నా ఖర్మ...పెళ్ళీడు గల—కూతుళ్ళూ, చెట్టంత కొడుకులూ వున్నారా! ఈడు చెల్లుతూందా? అయినా ఆయనకా చెడు బుద్ధి వదల్లేదు. కంటపడిన ఆడవాళ్ళనందర్ని—అదే వరస—ఎన్నోసార్లు చీవాట్లూ చెప్పుదెబ్బలూ, తినడం జరిగింది...అయినా, అంతే—ఏం చేయడం? ఎవరితో చెప్పుకోడం? కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుంది. నాకు తెలుసు మీమీద యీ అభాండం పడిందని—ఆయనతో చెప్పేను,...ఆయన అంటారు గదా—"యింతమందిని చూసేనుగాని మీ కోడలులాటిదాన్ని చూడలే"దన్నారు—ఆయన ఎత్తులు పారలేదట—ఏమిటో ఆయన అదోలా మారిపోతున్నారట—అనవసరంగా మీకీనింద వచ్చిందని తనూ విచారిస్తున్నారు.. మరి ఆమె వూసు ఎత్తనని కూడా అన్నారు!" అని అంది.

"కొంప ముంచేక.. ఏమనుకుంటే నేం? యింతకీ మా రోజులు బావులేవు; యిలాగయిందని, యిప్పటికే మేం ఛస్తూంటే, మరో అభాండం వేస్తారేం? పికలమీదకి?. కొడుకూ కోడలూ యిలాంటివారని, గుమారం లేవదీసి, మా కుటుంబాన్ని కడుపున బెట్టుగుంటారా? చూడు, కోడలు ఎలా మారిపోయిందో—"

ఆమె వెక్కి వెక్కి ఏడుస్తూంది...

ఆ మీసాల రాయుడు పెళ్లాం యింకా—

"ఇంకేం చెప్పేదమ్మా!...మా పెద్దపిల్లకి ...అయిదో నెల ఊళ్ళ!...చెప్పుకుంటే సిగ్గు సిగ్గు...యింక పెళ్ళి జరగాలా?

"అయితే యిది మావాడిమీద తోస్తున్నారా! మీకు సిగ్గులేవూ."

"మరింకెవడు? అతడే రోజూ చుట్టూ తిరుగుతున్నాడు. దాన్ని అడిగితే బెల్లం కొట్టిన రాయిలా వూరుకుంటుంది.."

"యింక చాలుగాని...నిజం తెలుసుకోకండా మావాడిమీద యీ పాపం పెట్టకండి ...యింక మీరు వెళ్ళండి"...అని ఆమెని పంపించేసేరు..

'ఆమె' అత్తగార్ని పట్టుకు ఏడ్వడం మొదలెట్టింది. 'నే ఛస్తానత్తా' అంటుంది—అత్తగారూరుకో బెడుతూ 'వాడలాంటి వాడు కాదే! నీకు తెలీదూ!' మన రోజులిలా వున్నాయి. నీకొచ్చిన గతే వాడికీ వచ్చింది...నిజం తెలీకపోదు. వూరుకో!" అని ఒదార్చింది.

ఆమె, ఏడుపుని పెదిమలలోనే అణుచుగుంటూ బాధపడుతూంది, ఏ నిశ్చయానికీ రాలేక పోతూంది. "నిజంగా తన భర్త అలాటివాడా?" ఛా ఏమిటీ ఊహ...మరి తనని కూడా అలాగే సందేహించి వుండడూ-యిందులో నిజంఎంత? లోకంలో పోకడ బట్టి - నిజానిజాలు ఎలా నిర్ణయించడం? ఏమిటీ కుటుంబానికి యీ అపవాదులు, ఏమిటీ - అవమానం? వీటిని కాదని, నిజం నిరూపించడంఎలా? తనెలాటి అమాయకురాలో తనభర్తకూడ అటువంటివాడే... యీనీలాపనిందల నెలా బాపుకుని, తలెత్తుకు తిరగడమో? అని ఆమె వాపోతూంది.

ఇలాంటి సమయంలోనే భర్త వచ్చేడు; నోటవరకూ వచ్చికూడ, ఆమెగాని, అతని తల్లిగాని, ఆ విషయం తెగించి, అతని ముందు ఎత్తలేక పోయినారు...

ఇంట్లో, కళకళ లేదు, అందరూ, ఏదో తప్పుచేస్తున్నట్టు-, చేసినట్టు, మౌనంగా, ముఖావంగా, నిర్జీవంగా మెసులుతున్నారు, అఘోరకమయిన చీకటి అలుముకుంది.

తన హృదయంలోనిది భర్తకి చెప్పేసి, అన్ని విషయాలూ కడిగివేసి తన హృదయ భారాన్ని దింపేసుకోవాలని అనుకుంది; యింట్లో చైతన్యాన్ని తేవాలని - అనుకుంది. గాని ఆసమయం రావాలిగాని వాళ్ల చేతుల్లో ఏముంది?

ఇద్దరూ ఎడం, ఎడంగానే గడిపేసేరు-, ఆ మర్నాడునుండి 'ఆమెమీద' ధుమారం కొంచం తగ్గి తాజావార్తగా, ఆమెభర్త మీద, ధాటి ఎక్కువయింది. మీసాలవాడి కూతురు పేరు, యీతని పేరు,గోడలెక్కేయి, అయినాసరే, "ఆమె భర్త" చలించలేదు. మరింత నిశాగుగా తిరుగుతున్నాడు. అతని ప్రవర్తన, ధైర్యం, మొండితనం, యింట్లో వాళ్ళకే గాక, లోకం-అంతటికీ విడ్డూరంగా కనిపించింది, యింకేంచేయలేక "మొండి ఘటాలు! సిగ్గుల్లేవు! ఆయింటిదో వఅంతే!" అని లోకం ఆఖరికి వుండబట్టలేక వాగుతూంది.

మీసాలవాడి కూతురి కడుపుతోసహా. ప్రజల్లో గుసగుసలూ ఎక్కువవుతున్నాయి,

ఒకానొక శుభదినంనాడు, 'ఆమె' యింటిముందు జనం మూగేరు. నానా గోలా అల్లరీ అవుతోంది. అందులో ముఖ్య పాత్రధారుడా మీసాలాయనే. ఆయన తల్లిగా మారబోతున్న తన కన్యకుమార్తెని తక్కిన సంసార సైన్యాన్ని వెంటబెట్టుకుని యీ చిన్న సంసారంమీదపడ్డాడు. కాని చక్కగా వియ్యాం అందడానికే వచ్చేడు. యుద్ధంలో గెలిచి. 'ఆమె బయట'కిరాలేదు. ఆమె భర్త, అత్తగారు, యివతల నిల్చున్నారు. వాళ్ల మాటల ధాటికి అడ్డంగా అవతల మీసాల వాళ్ళ మాటలు పటాకీల్లా పేలుతున్నాయి.

"ఒరేయ్! పెకిరా! చీల్చేస్తా...ఏమిటో మర్యాదస్తుడివనుకున్నా. యిదా?! ఒంటరి,

★ అబద్ధంలో నిజం ★

ఆడపిల్లని అన్యాయం చేస్తావా" అని మీసాలు మెలివేసేడు మీసాలాయన.

"నీకొచ్చిన ఏళ్లు ఎవరికొచ్చాయి! మా పిల్ల బ్రతుకేంకావాలి. యీ పాపం నువ్వే పోసుగో! యిదిగో దీన్ని నువ్వే ఏలుకో" అని అతని భార్యా.

"లేకపోతే వూరుకుందికి నేనేం? కోర్టు కెక్కించి బుజువుచేసి అంటగట్టతాను ఏమను కున్నాడో" అని యీ విధంగా నలుగురూ తగులుకున్నారు. ఎగస్పార్టీ వారిని జవాబు చెప్పనివ్వలేండే- తిరిగి- "ఏం అలా నిలబడ తారు. కొయ్యల్లా! ముందుకొచ్చి మాటా డండి. లేకపోతే అటో యిటో యివాల తేలిపోతుంది." అని అంటూ ఆ మీసాళ వాడు కిందామీదాపట్టక 'ఆమె' భర్తని పట్టుకున్నాడు. యింతలో మూగినప్రజ అవి సంగతేమిటని సావకాశంగా అడిగేరు.

వాడినే చెప్పమనండి!" అని అరిచేరు వాళ్లు-, అతడిప్రక్క తిరిగింది జనం! ప్రశ్నార్థకంగా—

"నాకు తెలీదండి—ఇంతవరకూ ప్రక్కింటికి కామోసు జట్టీకి వచ్చేరని అనుకుంటున్నా యిప్పుడే కదా తెలిసింది నాతోనే అని—" అన్నాడు ఆమె భర్త ధీమాగా-

"ఏమి టేమిటీ" విన్నారా! వీడి పొగరు! ...యిదిగో, యిది నా కుమార్తె...యింకా పెళ్లి కాలేదు.. దీన్ని బుట్టలో వేసి, యీ మహానుభావుడు చెడగొట్టాడు. యింక దీనికి పెళ్ళి ఎలాగవుతుంది. ఆయనే దీని మొగుడు ...ఏలుకుంటాడో, లేదో అని అడగడానికి వచ్చేం—" అని ఈ విధంగా సిగ్గులేకుండా నీచంగా చెప్పేసరికి—

జనం అంతా ముక్కుమీద వేలేసు కున్నారు., ఇంటిగుట్టు ఇంత భద్రంగా బయటపెట్టుతున్న ఆ ఆసామీ, తెలివితక్కు వకి విచారిస్తూ.

"అమ్మో! తక్కువవాడు కాదురోయ్! పెళ్లాం,వాడితోపోతే...వీడు వాడి కూతురు కి వేశేడు...ఫస్టు!"అని అంటున్నారు ప్రజ.

"కోర్టు కెక్కక ఇంకా చూస్తారేమండి!" అని సలహా లిచ్చేరు కొందరు—

"ఏం చెబుతావు పుణ్యాత్మా!" అని ప్రశ్నించారు కొంతమంది యీయన్ని చూసి,-

ఇహ జవాబు చెప్పక తప్పదని—

"నేను నిజం చెబుతాను — మీ పిల్లకి, మోసం జరక్కుండా చూస్తాను...కాని ఒక కండిషనుమీద"అని ఖచ్చితంగా అన్నాడు.

అప్పటికప్పుడే—ఆ వీధిలో జనంగాక—వూర్లో జనంకూడ కిక్కిరిసి టిక్కట్లు లేకుండానే వినోదం చూస్తున్నారు.

ఆ ముక్క అతడనగానే అందరూ నిశ్చయం చేశారు. "ఒప్పేసుకోక ఏం చేస్తాడ్రా!" అని.

అతనితల్లి, భార్యా, గచ్చుచున్నారు! యిదేమిట్రా భగవంతుడా? యిదొకర్తి యింటిమీద కెక్కుతుందా? జాతి, కులం, మతం, భ్రష్టమయిపోతుందా-అని-

"ఏమిటా కండిషను! మా పిల్లకి భయం లేకపోతే-ఆ కండిషనుకి ఒప్పుగుంటాను!" అన్నాడా మీసాలరాయుడు. "అమ్మా! భగవద్గీత-తే!" అన్నా 'డామె' మొగుడు- అతని తల్లి నిర్ఘాంతపోయి మాటాడకుండా తెచ్చియిచ్చింది. అందరూ సినీమాకన్న ఉత్సాహంగా చూస్తున్నారు...ఆమెభర్త యిలా అన్నాడు అందరిసమక్షంలోనూ-:

"అయ్యా! అనగా—మామీద దుమారాలు లేపిన, ప్రభృతులందరూ యిక్కడవున్నారనే అనుకుంటాను. వారందరూ మహా జాగ్రత్తగా వినండి...ఎందుకంటే మరో నిజమయిన దుమారం మీకు చెబుతున్నాను నిజం అయితే మీకక్కర్లేదు కాబోలు అయినా యిలాటి, మహాసభకోసం, సందర్భంకోసం, నేను కాచుగొనివున్నాను.

ఈ మీసాల రాయులుంగారికీ, నా భార్యకీ, సంబంధంవుందని లోకంలో బాజావాగడం, అందరికీ తెలిసిందే. అందులో నిజానిజాలు యీయన యీ భగవద్గీతమీద ప్రమాణంచేసి జరిగింది జరిగినట్టు, మీఅందరిముందూ చెప్పినట్టయితే - ఆయన కూతురి కన్నెరికం లోగలగుట్టు నే బుజువు చేసి చెబుతాను.. యీరోజు నా కుటుంబం తాలూకు పరువుప్రతిష్ట నాదగ్గరేవుందో—నడి వీధిపాలే అయిందో-, మీరే నిర్ణయించండి, ఇంతమట్టుకు వచ్చిందికాబట్టి, సిగ్గులజ్జావదిలి, మీముందే పెడుతున్నా."

అని గంభీరంగా నొక్కిచెప్పేడు. అతడలా అంటూంటే ఎవ్వరూ నోరెత్తలేక పోయినారు - మీసాలరాయుడివైపు తిరిగి "ఏమయ్యా! సిద్ధమేనా?" అని అడిగేరు.

మీసాలరాయుని ముఖం ముడుచుకు పోయింది. అంత మనిషీ మూరెంత చిన్న వాడై, యితనిదగ్గరికి వచ్చి-

"ఈ భగవద్గీతే-కాదు, నా పెళ్ళాంపిల్లల మీదకూడ ప్రమాణంచేసి చెబుతున్నాను... తెలిసో తెలియకో ఆ యిల్లాలిని అనగా ఈయన భార్యని, దారిలో అడ్డుకుంటూ, పోకిరీవేషాలు వేస్తూండడం నిజమే. కాని ఆమె ఏపాపం ఎరుగదు. నే చేసిన పాపానికి ఫలితం, నా సంతానంవల్ల నే అనుభవిస్తున్నాను. ఆమెకీ నాకూ ఏలాటి సంబంధం లేదు. ఆవిధమైన నా ప్రవర్తనకి క్షమించమని ఆమెకు నమస్కారం చేస్తున్నాను" అని అందరికీ వింత పుట్టేట్టుగా అన్నాడు.

ఆమెభర్త ముందు కొచ్చి, ప్రక్కింటి అమ్మలక్కల్ని ఉద్దేశించి: "అమ్మా మీరలా వూరుకుంటారా? మీతోటి ఆడదాని పరువు నష్టబ కలుస్తూంటే" అని అనేసరికి, ఒకరిద్దరు కలిపించుకొని—

"అవును నిజమే. ఆమె నొక్కర్తికే కాగు, ఆ దారంట వెళ్ళిన ప్రతి ఆడదాన్ని యీతనలాగే భయపెట్టేవాడు."

అని సాక్ష్యంఇచ్చేరు; మీసాలరాయుడు తల దించుకున్నాడు. ఆమె భర్త మళ్ళీ మొదలు పెట్టేడు.

"ఒక్కటి బుజువు చేసేను, యింకోటి వుంది...ఇదిగో...ఏం అమ్మాయీ యిలా రా...అని ఆ మీసాలరాయునికూతుర్ని పిలిచేడు...ఆమెవొణికిపోతూవచ్చి నిలుచుంది.

"నాతో సంబంధం వుందని మీ వాళ్ళకి నువ్వే చెప్పావా?"

దానికామె జవాబు చెప్పలేదు.

"చెప్పు...ఫరవాలేదు...నీ పరువు ఎలాగూ పోయింది...నా పరువై నా కాపాడు, అది నీచేతిలో వుంది...ఒక్క విషయం, నా పరువు నువ్వు కాపాడితే, నీ జీవితం నేను కాపాడే తోవ చూపెడతాను!"

యీ మాటలు విని అందరూ ఆశ్చర్య పోయారు.

మీసాలరాయుని కూతురు జవాబుకు బదులు, ఏడ్వడం మొదలెట్టింది.

ఆమె తండ్రి, అతనూ, అందరూ బ్రతిమాలి బలవంతం చేయగా—

లేదండీ మీరుకాగు...మీరు కాదు..." అని యింక చెప్పి నిలుచోలేక, అక్కడే ఒక యింట్లోకి పారిపోయింది మొఖం చెల్లక.

ఆ మాటలు వినగానే జనం అంతా సల సల మరిగిపోయింది. హాహాకారాలు లేచేయి మీసాలరాయుని అవస్థ అర్థంకాలేదు. పెద్ద నమ్మకంతో యిలా పరువు నడివీధిలో పెడితే యిలా తిరిగింది, అని నిర్జీవంగా, అవమానంతో కృంగిపోయేడు. నిశ్చేష్టుడై నోటమాట రాక అలాగే కొయ్య అయిపోయినాడు.

"బుజువేమిటి?" అనే అపనమ్మకం ప్రశ్న వచ్చింది, ప్రజలోంచి.

"వుంది...అని అంటూ ఆమెభర్త కోటు జేబులోంచి, ఒక ఫోటోతీసి, అందరికీ చూపెట్టేడు. అది ఆ మీసాలాయన కూతురూ, ఆమె ప్రియుడూ కలిసివుంటూండగా, రహస్యంగా తీసినది.

"ఈ ఫోటోలు కోర్టులో బుజువుగాపెట్టి పెళ్ళిజరిపించండి" అని కూడ అన్నాడు.

"అదంతా అలా ముగియడం చూసి, అందరూ నోళ్ళు నొక్కుకున్నారు.

మీసాల రాయుడు; పరివారం అవమానం, భరించలేక సిగ్గుతో తరలి వెళ్లి పోయినారు.

తిరగబడిన ప్రజ "కథ అడ్డం తిరిగింది" అని తిరిగి వెళ్ళిపోయేరు.

తెల్లగా తోమి కడిగేసిన మూకుడులో ప్రతిబింబం చూసుగొని లోకం పకపకా నవ్వుతుంది. ★

★ రసాభాసం ★

(19-వ పేజీతరువాయి)

నాకు! ఏదీ ఆ సరోజనిని అడిగి చూడమనండి.'

'నాయనా! అల్లాటప్పాగా ఆమాట అనడం ఆచారమైపోయిన నీలాంటి మగకాయుళ్ళందరూ నిజంగా అంతపనికీ సిద్ధమైతే వాళ్ళు తప్పకుండా అడిగి చూసే వుందురు. ఎందుకీ రోడ్డగొట్టు మాటలు గాని ఆ శపథాల కీకమీద ఎందుకే నా మంచిది 'అవసరమైతే' అని ఒక ముక్క కూడా చేర్చుకోండి నిజంగా అలాంటి శపథమే చెయ్యవలసిన అవసరం పడితే'

'ఆ ముక్క ఎప్పుడూ వుంచనేవుందండి. అది అధికార సూత్రంబు'

'మరెందుకూ ఈ తర్జన భర్జన లన్నీను! అసలు సంగతి తేల్చేస్తున్నాను. కొంపదీసి ఆ సరోజని నిన్నుగూడా ప్రేమించిం దేమిటి! అది చెప్పుముందు'

'ఏమిటి! మీ రెవరితో మాట్లాడుతున్నారో తెలుసా?'

'నీ యివాళ యొక్క రేపటి నేను నా నిన్నటి ఆత్మస్వరూపంతో మాట్లాడుతున్నాను'

'ఏమిటో మీమాటలు నాకయోమయంగా వున్నాయి. అసలు మీధోరణే నాకేమిటో విడ్డూరంగావుంది!'

'విడ్డూరమేమీ లేదు నాయనా! ఇంక సరిగ్గా పదిరోజుల్లో నీకళ్ళు పచ్చబారతాయి. అంటే మరేంకాదు నీకొక శుభలేఖవస్తుంది. అందులో మరేంలేదు, సరోజనీ శ్రీనివాసరావుల వివాహముహూర్తం ఎక్కడ ఏరోజున ఎన్నింటికి జరిగేదీ సువర్ణాక్షరాలతో (గిల్టులెటర్సుతో) అచ్చువేయబడివుంటుంది, అడుగున ఆహ్వానము చందనతాంబూలాది సత్కారప్రసక్తివుంటుంది. ఇంకా అడుగున పవర్ప్రెస్ వివరాలుంటవి అంతే!'

'ఏమిటేమిటీ! ఈ కులట కొచవటా దొరికాడు! వాడు వటి శఠుడు! ధృష్టుడు! కాదు కాదు మరొకరితో లేచిపోయిన తన భార్యకోసం ప్రాధేయపడిన పరమ దౌర్భాగ్యుడు!'

'వత్సా! శాంతింపుము! శాంతింపుము! మరిప్పుడామె నిన్ను ప్రేమిస్తూవున్నా ఏమయినట్టు?'

'ఏముందీ ఎటుచూసినా రసాభాస!' అని ఒక దీర్ఘనిశ్వాసం విడిచాడు గంగాధరం.

'అనుచిత విభావాలంబనత్వం రసాభాసత్వమ్"అనే రసగంగాధర సూత్రం తక్కిన అలంకారిక సూత్రాలకన్నా చాలా సార్థకమైనట్లు బోధపడింది కదూ!'

'చిత్తం!'

'ప్రకృతం తే ద్వాదశీమావస్థా ప్రాప్తిరస్తు! పునరభ్యుదయ పరంపరాభివృద్ధిరస్తు!' అని ఆశీర్వదించి అప్పటి కంతర్ధానమైపోయాడు తథాగతుడు సమాగ్యభాగ్యగతుడు-ఆ విద్యార్థిలో ఆసన్న భవిష్యత్తులో అవతరించబోయే ఉపాధ్యాయాంశారీరంసువు. ★

మామగారి సైకిలు

[29-వ పేజీ తరువాయి]

భోజనం చెయ్యకుండా, నా రాకకోసమై నిరీక్షిస్తున్న శ్రీమతి కొత్త సైకిలును చూచి ఆశ్చర్యం వెలిబుచ్చింది.

కాని సమాధానం చెప్పకుండానే మేడమీదకు వెళ్ళి బట్టలు మార్చుకుంటున్నా.

"అయ్యయ్యో కొత్త సిల్కుపంట్లాం అంతా ఏమిటి, ఇలా తయారైంది?" అంది శ్రీమతి పంట్లాన్ని తీసుకుని చూస్తూ.

మౌనంగా ఊరుకున్నా.

"ఆ సైకిలును ఏంచేశారు?" అం..

"వీధి కాలువలో పారేశా,' అని నా మనస్సులోని కోపమంతా వెళ్ళబుచ్చుతూ ఇంకో నాలుగు మాటలు ఘాటుగా అంటించా...

పరిస్థితి అవగాహన చేసుకుని "ఆయ్యో అది అంత బాగులేదు, నడవదు అని తెలిస్తే మిమ్మల్ని ఎందుకు తీసుకువెళ్ళమని బలవంతపెడతాను. మీరు ఇబ్బందిపడడం నాకు సరదావా?" అని క్షమాపణ వేడుకుంది.

తలకు స్నానంచేసి, నాకు యిష్టమయిన చీరా జాకెట్టులో, కోపంతో నేను నాలుగు మాటలన్నా లక్ష్యపెట్టకుండా, శాంతంగా, సౌమ్యంగా, అమాయకంగా, క్షమాపణ వేడుకొంటున్న శ్రీమతిని చూచేసరికి మెత్తబడ్డా.

దగ్గరకు తీసుకున్నా...

రాత్రి భోజనాలదగ్గర "తను సైకిలు తీసుకెళ్ళేరు. ఏమీ నడవడం లేదట. త్రోవలో ఎంతో ఇబ్బందిపడ్డారు. బాగు చేయించకూడదా?" అంది మామగారితో.

"ఆ...ఆ...అదె నేనూ అనుకుంటున్నా వెధవది ఎప్పటికప్పుడు అశ్రద్ధ అయిపోతూంది...ఇంతకూ అది మనకేతప్ప మరొకరికి లొంగదే" అన్నారు నవ్వుతూ.

అందరం నవ్వుకున్నాం...

* * •

అనుకున్నట్టు శ్రీమతితో సహా కొత్త కాపురానికి వెళ్ళిపోయా...ఆరు నెలల తరువాత పండుక్కి వచ్చాం...కాని నా దృష్టి అంతా ఆ సైకిలుమీదే ఉంది. సైకిలు తీసుకుని వీధిలోకి వెళ్తున్న మా బావమరిది కృష్ణను పిలిచి "ఏమోయ్ నేను క్రిందటిసారి వెళ్ళిన తరువాత సైకిలు బాగు చేయించారా? లేదా?" అన్నా.

"ఆ ఎవరికండీ అంతశ్రద్ధా, తీరికా" అని సైకిలు ఎక్కి వెళ్ళిపోయాడు. ఆనాటికీ ఈనాటికి సైకిలు బాగు చేయించనేలేదు. లైసెన్సు కట్టడం అసలే అలవాటు లేదు. పోనీ మామాగారు అంత బొత్తిగా జరుగుబాటు లేనివాళ్ళా అంటే నెలకు రెండువందల ఏభైరూపాయల జీతం. దీనికంతా ఏమిటి కారణం అని ఆలోచించగా "ఆ... ఆ...అదే నేనూ అనుకొంటున్నా... అయినా వెధవది ఎప్పటికప్పుడే అశ్రద్ధ అయిపోతూంది" అన్న మామగారి మాటలు సమాధానంగా గుర్తుకొచ్చాయి... ★



సినిమా



స్వస్తిశ్రీ వారి
'రేచుక్క, పగటిచుక్క'లో
కుచలకుమారి

సినీ మేఘాలు

"మబ్బులు మూసుకొస్తున్నట్టు కనిపిస్తోంది" అన్నారు విజయాధిపతి బి. నాగిరెడ్డి మద్రాసు సినీ వాతావరణాన్ని సమీక్షిస్తు సినీజగతి గతినీ, స్థితినీ ఎరిగిన వారు సమస్యలతో సతమతమవుతున్నవారు తలతాటించగా ఏప్రిల్ 26న ఫిలిం చేంబరులో జరిగిన సభమీదకు కొత్తఅధ్యక్షుడు నాగిరెడ్డిగారు తెచ్చి చూపించిన మేఘాలు 1 ముడిఫిలిం తగినంతగా, తగువేళకు రాకపోవడం 2 దానివల్ల నిర్మాణంలోఉన్న చిత్రాలు 'నిశ్చేష్టితాలు'అయిపోవడం 3 అదిచూచి 'పెట్టుబడికి'ఉత్సాహం చల్లారిపోయి, మరుగ్గా ముంగుకు రాకపోవడం 4 పూర్తికాకుండా ఆగిపోయిన చిత్రాలకు ఇప్పటికి అయినఖర్చు (సుమారు రెండుకోట్లు)మీద వడ్డీ (సినీమార్కు వడ్డీ) హిట్ పిక్చరులో స్టార్లరేట్లూను కోట్లలా పెరిగిపోవడం 5 అలాఆగి మూలపడిన చిత్రాలలో మంచిమంచి ఊహాలు అలా నిలవ ఉంచడం తగదనిపించి కొందరు వాటిని తమ చిత్రాలలోకి ఫిరాయించడం 6 దానివల్ల అపూర్వా డబ్బిస్తుందన్న అపోహతో చాలా ఖర్చు పెట్టిన నిర్మాత, ఇది తగవుకాదని తగవులాడబోవడం

నిలవనీరు

ఇవి స్థూలంగా పరిశ్రమలో అందరికీ నప్పేవి ఇవికాక విడి విడిగా, ఆయా చిత్రాల తీరు తెన్నులనుబట్టి, ఫలానా అని చెప్పడానికి వీలులేనివి ఇంకా బోలెడు కారణాలు ఉండవచ్చు ఈ కారణ తోరణాలు ఎక్కడో అక్కడ ఫేడౌట్ కావాలి నిలవనీరు ఎన్నడూ మంచిదికాదు తీస్తున్న చిత్రం ఆగకూడదు అది బజారుకు వెళ్లి తెచ్చేడబ్బు తేవాలి దానివల్ల ఇంకోటి రావాలి ఈ చైతన్య స్రవంతికి ఆటంకాలు ఉండడం లక్షలాదికి ఉపాధిఅయిన ఈ పరిశ్రమకు శ్రేయస్కరంకాదు అందువల్ల

చిత్ర లేఖలు

అద్దంలో అబద్ధం

ఆర్యా,

జీవితం నిజంలా నిత్యంలా, స్తవం వాస్తవంలా, మంచివాళ్ళు చెడ్డవాళ్ళలా, చెడ్డవాళ్లు మంచివాళ్ళలా, హిట్ పిక్చరు కళాఖండంలా, కాపీసరుకు ఒరిజినల్ సరక్కులా, కృత్రిమతే సహజత్వంలా, తెలుపు ఎరుపులా కనిపించే అబద్ధ బద్ధమైన ఈ జగతిలో—ముఖ్యంగా సినీ జగతి గతిలో అబద్ధాలకూ నిజంలా కనిపించే దుర్గుణం ఉందని ఈమధ్యనే పసిగట్టినట్లు ఒక సినీజనుడు ప్రచారం మొదలెట్టాడు ఒక కథ మీద మాటమీద పాటమీద ఆటమీద ఊహామీద వాలిన నిజానికి అబద్ధపు రంగులు పూసి ఇంకోరకం నిజంలా మేకప్ చెయ్యడంలో, పెద్ద మేకప్ ఆర్టిస్టులుకూడా ఎందుకూ పనికి రారనిపింపచేసే కళాకారులు ఉన్నారనీ వారివల్ల అబద్ధం నిజంలా కనిపించడమే కాక, దాని ఫలితంగా నిజం అబద్ధంలా కనిపిస్తోందనీ సదరు ఆసామీ నిజం చెబుతున్నాడు దీనివల్ల హిట్టవుతుందని చుట్టూ ఉన్నవాళ్లు చెప్పినవన్నీ బజారున పడి పాపులర్ బదులు ఫ్లాపులర్ హిట్లు అవుతున్నాయని ఆయన నమ్ముతున్నాడట అందువల్ల ఇటుపై ప్రతివాడూ చేతికందిన ప్రతి అబద్ధాన్నీ, (చూట్టానికి నిజాలలాగే ఉంటాయివి) అద్దం ముందు పెట్టి చూసుకోవాలనీ, తన్మూలంగా ఆ యొక్క అబద్ధం తాలూకు బొమ్మ తిరగబడి బోరుసు కనిపిస్తుందనీ, అదే నిసలైన మేకప్ లేని నిజమని గ్రహించవలెననీ ఆయన పనిగట్టుకు అదే పైకిలెక్క తిరిగి మరీ ప్రచారం చేస్తున్నాడు ఈయన కనిబెట్టావంటూన్న ఈ సిద్ధాంతం అమలులో ఈ క్రిందివిధంగా ఉంటుంది దివ

ఉదా! పిక్చరు చాలా యక్సలెంటుగా ఉందిసార్ (అద్దంలో తిరుమా: బొత్తిగా విడిచి ముక్కు చీదుకొనట్టుంది) ముఖ్యంగా ట్రీటుమెంటు ఉంది చూశారూ (అద్దంలో అనువాదం ట్రీటుమెంటు అంటూ ఒకటి ఉండేడిసిందా అని) సార్! మీరిచ్చిన ఎక్స్‌ప్రెషను, ముఖ్యంగా ఆ పోట్లాట సీనులో—హాలివుడ్ స్టాండర్డుని దాటిపోయింది (అద్దం చెప్పే నిజం మహా చెత్తగాఉంది) ఇదీ వరస

ఊహ మంచిదేగాని, ఇలా ఆ పెద్దమనిషి కిటుకులు బయటపెట్టి ఏం బావుకుంటాడుట తను తిన్నట్టూ, మరోడిని తిన్నిచ్చినట్టూ ఇంతకీ అభిప్రాయం అడిగేవాళ్ళ గురించి ఏం చెప్పడేం అంట నిన్ను బట్టేగదా నేను వాగేది నీకేమో అబద్ధాలే కావాలాయె ఎలాఉంది గురూ అని నువ్వు అనే డైలాగు, "భేషుగ్గా ఉందనవోయ్ చవలాయీ" అంటూ సలహా చెబుతూండెనాయె అసలు నువ్వడిగినపుడే "బాగుంది కదూ?" అంటూ టెన్నిస్ బంతిని నాకేసి కొడతావు అది తంచన్‌గా నాకుతగిలి నీదగ్గిరకొస్తే గోడదా తప్పు? అ?

యస్ మన్

పి ఎస్: ఈగోడ గోడును తప్పక ప్రింటు కొట్టించి తప్పక సినిమాల దుస్థితి విషయంలో పరవంచకులంపైగల అపనిందను బాపి, ఆత్మ వంచకులకు కొంచెం పబ్లిసిటీ ఇప్పించగలరని ప్రార్థన

* * *

ఆర్యా, నిజం నిజంఅని జనం గోడెక్కి పెడతారుగాని ఓడినిజం ఎవరికెక్కాలి నిజం చెప్పడం ఎవడి చేతగాగుట ఆమాటకొస్తే ఒకాను చెప్పింగికి, అసలు తెలీనివాడెవడూ అంట చెప్పడం అంటూ వస్తేనన్నే చెప్పాలి, అందులో నేఎంతో కష్టం ఉంది. అందుకనే కావలసినవాళ్ళు ఈ అరిష్టల్ని కోరాలని బుద్ధి చేసుకుంటున్నారు నువ్వు మోసపోతున్నావు అని మళ్ళీ హెచ్చరిక లెందుకూ నాకు, వాళ్ళకే తెలీదనా? —ఇట్లు: 'అబద్ధం' ★


మనమంతా సమష్టిగా ఆలోచించుకొని త్వరగా కర్తవ్యం నిర్ణయించుకోవాలి అని నాగిరెడ్డి అన్నారు

ఫిలిం పరిశ్రమపట్ల కేంద్రప్రభుత్వం గౌరవాభిమానాలు నానాటికీ పెరుగుతూ ఉండడం సంతోషించదగ్గ విషయం అన్నారు

కొత్త కార్యవర్గం:

కొత్త సంవత్సరానికి, దక్షిణభారత ఫిలిం వాణిజ్య మండలికి నాగిరెడ్డిగారినే అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు ఈ పదవి నిర్వహించడం ఈయనకిది తొలిసారి ఉపాధ్యక్షుడుగా స్టార్ కంబైన్స్ అధిపతి ఎం రామయ్యగారిని, కార్యదర్శులుగా పి ఎస్ రామకృష్ణరావు (భరణి) వి సి సుబ్బరామన్, కోశాధికారిగా పి ఎస్ రామకృష్ణరావుగారలను ఎన్నుకున్నారు మరి 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక అయ్యారు

ఏప్రిల్ 27న దక్షిణ భారత స్టుడియో యజమానుల సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది ఎ ఎల్ ఎస్ ప్రొడక్షన్స్ అధిపతి ఎ ఎల్ శ్రీనివాసన్‌ను అధ్యక్షుడుగాను, వి కృష్ణస్వామినాయుడు (గోల్డెన్ స్టుడియో)ను ఉపాధ్యక్షుడుగానూ ఎన్నుకొన్నారు కార్యవర్గ సభ్యులు ముత్తుకుమారప్ప రెడ్డియార్ (పారమౌంట్), బి నాగిరెడ్డి (విజయా) ఎ కె వేలన్ (అరుణాచలం) పొన్నలూరి వసంతకుమారరెడ్డి (పొన్నలూరి బ్రదర్స్), దిన్‌షా టెహ్రానీ (న్యూటోన్) ★



'రేచుక్క పగటిచుక్క'లో రామారావు

వార్తావరణం

ఏటేటగా వస్తున్న సత్సంప్రదాయం ప్రకారం, ఏప్రిల్ 28 న ఢిల్లీ భారతీయ విజ్ఞాన భవన్‌లో ప్రభుత్వం చలనచిత్ర కళకు సత్కారం జరిపి బహుమతులిచ్చి గౌరవించింది బొంబాయి కలకత్తా మద్రాసు, త్రివేంద్రం కేంద్రాలనుండి నిర్మాతలు, దర్శకులు, నటులు, ఉత్సవానికి వెళ్ళారు ఢిల్లీలో విదేశ రాయబారులు అధికార అనధికార ప్రముఖులు, లలిత కళాకారులు పలువురు వచ్చారు వేదికమీద రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, 'కేస్కార్'లని అంతా అభిమానంకొద్దీ అని ఈ బహుమతుల కారకుడు కేంద్ర సమాచార మంత్రి అయిన డా॥ కేస్కార్, ప్రధాని నెహ్రూ మొదలగు వారంతా కూర్చున్నారు సభ నిండుగా ఒప్పింది డా॥ రాజేంద్ర ప్రసాద్ బహుమతి గ్రహీతలను అభినందిస్తూ నేటి మన చిత్రాల స్థాయి, వాటిద్వారా విదేశాలలో మన గౌరవ ప్రతిష్ఠలూ పెరుగుతున్నాయనీ అన్నారు ఆగ్నేయాసియా దేశాలలో తాము పర్యటించేటప్పుడు అక్కడ భారతీయ చిత్రాలకు లభిస్తున్న ఆదరణ చూచి తాము చాలా ఆనందించారనీ ఆయన అన్నారు వందలసంఖ్యలో మటుకే భారతీయులు ఉన్న దేశాలలో కూడా మన చిత్రాలు విజయవంతంగా సాగుతున్నట్లు తాము విన్నారని ఆయన చెప్పారు.

మన చిత్రాలలో వినోదం సమకూర్చే అంశాలు ఉండడం ముఖ్యమే అయినా వర్తమాన ప్రపంచంలో సినిమాకు గల బలాన్ని ప్రజాబాహుళ్యంపై దానికిగల ప్రభావాన్ని కూడా నిర్మాతలు గుర్తించి, సమాజవికాసానికి దోహదంచేసే ఇతివృత్తాలతో మంచి ప్రమాణాలను నిలుపుతూ చిత్రాలు తీయడం అవసరమని రాష్ట్రపతి హితవు చెప్పారు


* * *

సభలో అందరికీ—ముఖ్యంగా సినిమాకు చెందినవారందరికీ ఈ వాక్యాలు చాలా సంతోషం ఉత్సాహం కలిగించాయి, కలిగించని అంశాలల్లా బహుమతిప్రదానవిధానం వంటి ఒకటి రెండు అంశాలు ఈసారి కూడా బహుమతిప్రదానం యాంత్రికంగానే జరిగింది

బహుమతివచ్చిన చిత్రంపేరు, అందుకుంటున్న ఆసామి పేరుమటుకు చదవడం ఆ మనిషివచ్చి పతకాన్నో పత్రాన్నో అందుకు చక్కాపోవడం వినా, ఆ చిత్రం గురించిగాని, ఆయా కళాకారులగురించిగాని టూకీగా నాలుగు పరిచయవాక్యాలు చెప్పడం జరుగలేదని వెళ్ళివచ్చిన వారన్నారు

అయితే ఈ సారి ఒక చిన్న విశేషం ఉంది ఆయా చిత్రాలకు బహుమతులివ్వడంతోపాటు, వాటిలో పాల్గొన్న నటీనటులకుకూడా రజతపతకాలుఇచ్చి గౌరవించారు

"ఇది మాకు చాలా ఆనందం కలిగించింది. మాలాగే సభకువచ్చిన మిగతా నటులకూను" అన్నారు ఢిల్లీ ఉత్సవానికి వెళ్ళివచ్చిన తెలుగు నటులు ఎ నాగేశ్వరరావు, జమున. ఈ యిద్దరికీ చెరొక రజతపతకం ఇచ్చారు రావిఆకు రూపంలోఉన్న ఆ పతకాన్ని, మంచి వేదికమీద అమర్చారు.





విజ్ఞానభవన్‌లో 'పెళ్ళినాటి ప్రమాణాలు' చిత్రానికి రాష్ట్రపతినుండి రజతపతకం అందుకొంటున్న దర్శకుడు కె వి రెడ్డి, ఆచిత్రంలో నటనకు రజతపతకాన్ని, అన్నపూర్ణావారి 'మాంగల్యబలం'కు ప్రశంసాపత్రాన్ని అందుకొంటున్న నాగేశ్వరరావు.

దాని అడుగున ప్లాస్టిక్ రిబ్బన్ మీద "రాష్ట్రపతి బహుమతి 1958" అని మాత్రం ఉంది.

పతకాలను ఇలా కాలీగా ఉంచక వాటి మీద రాష్ట్రపతి ముద్రగాని, ఈ బహుమతులకు రూపకల్పన చేసి దాని ముద్రగాని వేసి ఉంచే వీటికి ఏనాటికీ ప్రత్యేకత వచ్చేదని 'మేమంతా' అనుకున్నాము అన్నారు నాగేశ్వరరావు. ఉన్నపళంగా ఈ పతకాలు ఫలానా బహుమతులని తెలిసేందుకు ఆధారాలు ఏమీ లేవు.

అన్నపూర్ణా పిక్చర్స్ తరఫున, నిర్మాత మధుసూదనరావుగారు అనివార్య కారణాల వల్ల వెళ్లలేకపోయారు. అందువల్ల నాగేశ్వరరావు ఆ చిత్రానికిచ్చిన ప్రశంసా పత్రాన్ని, 'పెళ్లినాటి ప్రమాణాలు' చిత్రంలో నటనకు రజతపతకాన్ని అందుకొన్నాడు. జమున కూడా ఈ చిత్రంలో నటనకే రజతపతకం అందుకుంది. 'పెళ్ళినాటి ప్రమాణాలు' చిత్రానికి ఉత్తమ తెలుగు చిత్రంగా లభించిన రజతపతకాన్ని దర్శకుడు కె.వి. రెడ్డిగారు అందుకున్నారు.

* * *


బహుమతి ప్రదానోత్సవ దినాన, ఉదయమే, దక్షిణ భారత నటీనట సమాఖ్యవారు ఈ తెలుగు కళాకారులు ముగ్గురికీ సన్మానం చేశారు. ప్రసిద్ధ ఔత్సాహిక రంగస్థల నటుడు కె. వెంకటేశ్వరరావు సన్మాన పత్రాలు చదివి సమర్పించారు. ఆంధ్ర నాటక రంగస్థలానికి, నాగేశ్వరరావు చేస్తున్న సేవను ప్రశంసించారు.

ప్రాంతీయ చిత్రాలకు సహాయం

ఉత్సవాల తరువాత, ఆలిండియా రేడియో తరఫున, కొత్తపల్లి సుబ్రహ్మణ్యం తెలుగు కళాకారులు ముగ్గురితోనూ ఇంటర్వ్యూ జరిపారు.

విదేశాలలో భారతీయ చిత్రాలు విరివిగా ప్రదర్శించడానికి ముఖ్య ప్రతిబంధకం భాషేనని కె.వి. రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు. సాంకేతికంగా—ఈ ఫొటోగ్రఫీ వంటి విషయాలలో పశ్చిమదేశాలతో పోల్చితే కొద్దిగ వెనకబడి వున్నా, అవి పరికరాలు, ప్రత్యేక శిక్షణ వంటివి వాటివల్లనేననీ, మొత్తంమీద ఇవి మినహాయిస్తే మన చిత్రాలు ఇతర దేశాల వాటికి తీసికట్టు కావనీ ఆయన చెప్పారు.

సినిమా పరిశ్రమపై ఈ ఉత్సవాల ప్రభావాన్ని ప్రస్తావిస్తూ ఇవి సినిమావారికి కొంత ఉత్సాహాన్ని కలిగించాయనీ అయితే కేవలం బహుమతులతో సరిపెట్టకుండా మంచి చిత్రాలు తీసినవారికి వినోదంపన్ను మినహాయింపు ఇస్తే అది ప్రబోధాత్మకమైన ఉత్తమ శ్రేణి చిత్రాలు నిర్మించడానికి చాలా దోహదం చేస్తుందని నాగేశ్వరరావు, చలనచిత్ర కారుల భావాలను ధ్వనిస్తూ అన్నారు.



'పెళ్ళినాటి ప్రమాణాలు' లో నాయికగా రజతపతకం అందుకొంటున్న జమున.

రజతపతకం పొందిన చిత్రం "పెళ్లినాటి ప్రమాణాలు"లో తన పాత్రపై అభిప్రాయం తెలుపమన్న ప్రశ్నకు సమాధానంగా, ఆ పాత్ర ప్రాముఖ్యాన్నీ, ప్రధాన లక్ష్యాన్నీ వివరించి సమగ్రంగా రూపొందించిన ఆ భూమికను నిర్వహించడం తమకెంతో ఆనందం కలిగించిందని నాగేశ్వరరావు చెప్పారు.

తరువాత జమున మాట్లాడుతూ, "పెళ్లినాటి ప్రమాణాలు"లో తను ధరించిన పాత్ర ప్రాముఖ్యాన్ని, కథ విశిష్టతను వివరించింది. ఉత్తమ చిత్రాలను ప్రభుత్వం ఇలా సత్కరించడం అందరికీ సంతోషం కలిగించిందనీ, అయితే ఈ శ్రేణి చిత్రాలకు వినోదంపన్ను మినహాయిస్తే అది మరింత ప్రోత్సాహం కలిగించగలదనీ ఆమె కూడా చెప్పింది.

(1954 లో బహుమతి ప్రదానం ఆరంభమయిన తరువాత నేటివరకూ నాగేశ్వరరావు నటించిన చిత్రాలలో ఆరిటికి (విప్రనారాయణ, అర్ధాంగి, తెనాలి రామకృష్ణ, తోడికోడళ్ళు, మాంగల్యబలం, పెళ్ళినాటి ప్రమాణాలు) ప్రభుత్వ బహుమతులు లభించాయి. వీటిలో నాలుగు ప్రశంసా పత్రాలనూ, రెండు రజత పతకాలను వాటిలో ఒకటి (తెనాలి రామకృష్ణ) అఖిలభారత స్థాయి ప్రశంసా పత్రాన్ని అందుకున్నాయి. జమున పాల్గొన్న చిత్రాలలో నాలుగింటికి (బంగారుపాప, తెనాలి రామకృష్ణ, భాగ్యరేఖ, పెళ్ళినాటి ప్రమాణాలు) వీటిలో మూడిటికి రజతపతకాలు వచ్చాయి. కె.వి. రెడ్డిగారు దర్శకత్వం వహించిన వాటిలో రెండిటికి (మొదటది పెద్దమనుషులు) బహుమతులు వచ్చాయి.

* * *

ఉత్సవాల మర్నాడు నాగేశ్వరరావూ మిత్రులూ ఫతేపూర్ సిక్రీ, తాజ్ మహల్ మొదలైనవన్నీ చూచి మే 1న మద్రాసుకు తిరిగి వచ్చారు. ★

రామానుజం మృతి

వాహినీ స్టుడియోలో ఉదయం కాల్ షీట్ కువచ్చిన దర్శకులూ నిర్మాతలూ నటులూ, చిన్నా పెద్దఅంతా ఒక్కొక్కరే ముక్కున వేలేసుకొని నివ్వెరపోయి "నిజమేనా?" అని గిరుక్కున తిరిగి మెల్లాపూరువేపు సాగిపోతున్నారు. ఏడున్నరా ఎనిమిది గంటల వేళ సినీజన వాహినితో కళకళలాడుతూ ఉండాల్సిన వాహినీ ఆవరణ నిర్మానుష్యమై చిన్నబోయింది. ఏమీతోచక తెల్లబోయింది. ఆ స్టుడియో ఏ వేళను ఏమిపని చేయాల్లో చెప్పే ప్రొడక్షన్ చీఫ్ రామానుజం అప్పటికి 90 నిముషాల క్రితం చనిపోయాడు.

బంతిలా హుషారుగా చైతన్యానికి రూపకల్పనలా, చిరునవ్వుకు హెడ్డాఫీసులా తిరిగే 37 ఏళ్ళ రామానుజం ఆరోజున దుర్మరణం పాలయ్యాడు. లావు తగ్గడానికి ఈత మంచిదనివిని, అది నేర్చుకోవడానికని ఆ ఉదయం ఆరుగంటలకు వై.ఎం.సి.ఎ. స్విమింగ్ పూల్ (సైదాపేట) లో సాధనకు వెళ్ళాడు. కూడా ఉన్న మిత్రులు దగ్గరలో ఉన్న విమానాశ్రయానికి వెళ్లి వచ్చేలోగా రామానుజం, పది అడుగులలోతుగల డైవింగ్ స్పాట్ లో దూకాడు.

మూడు నిమిషాల తరువాత, చుట్టుపక్కల ఉన్న ఒకరిద్దరు, "ఇతగాడికి ఈతరాద"ని గ్రహించి, (అందులో దూకినవాళ్ళకి ఈత రాదని సాధారణంగా ఎవరూ అనుమానించరు) గబగబా ఒడ్డుకు చేర్చారు. రామానుజానికి స్మృతి లేదు. ప్రథమచికిత్స జరిగేలోగానే చనిపోయాడు.

11 ఫ్లోర్ లుగల పెద్ద స్టుడియోలో రోజుకు 20 పైచిలుకు సెట్ల బాధ్యత రెండేసి షిఫ్టులవరకూ నాటకీ పైమాటగా వచ్చే ప్రొడ్యూసర్లకు ఓటు కేటాయించి సెట్లు వేయించడం, కొట్

చిత్రసమీక్ష: ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సువారి 'ఇల్లరికం'

సినీమాలు చూసే జనానికి ఏమేం కావాలని తీసేవారు అనుకొంటారో, అవన్నీ సమపాళ్లలో మిళాయించి అందులో కొత్త కథావస్తువువేసి తాతినేని ప్రకాశరావు తయారుచేసిన టెలుగూ కాక్ టెయిల్ 'ఇల్లరికం'. ఇందులో చెడ్డవాణ్ణని పరిచయం చేసుకు మరీ చెడ్డపనులు చేసేదుష్టులు, మహా మంచివాళ్లూ, చక్కని హాస్యం, పాతిక మందికి జవాబు చెప్పగల 'మార్క్ ఆఫ్ జోరో' మార్కు హీరో, (నల్లసూటూ, కళ్లకి గంతలూ, పిస్తోలూసహా) బొంబాయి వాలీ డాన్సులు, ఊగ్ అండ్ దొర్ల్ డాన్సులూ మొదలైనవన్నీ ఉన్నాయి. వీటికి ఆలంబనమైన ముఖ్యవృత్తాంతం మటుకు కొత్తగా నిండుగా ఉంది. ఇదీ, అవీ కలసి పదిహేనురీళ్లపాటు సత్కాలక్షేపం చేయడానికి యోగ్యమైన వినోదప్రధానచిత్రాన్ని రూపొందించాయి. కథా శివబ్రహ్మంగారి కథను చలనచిత్ర కథాస్వరూపం ఏర్పరచడంలో దర్శకుడు ప్రకాశరావుగారు, నేపథ్యంలో కొంత కథ చెప్పడంవంటి ప్రక్రియలతో మెచ్చతగ్గ శిల్పం ప్రదర్శించినా, పైన పేర్కొన్న హంగులు కొన్నిటికోసం కథని కొంత అల్లరిపెట్టడం జరిగింది. చిత్రం పొడుగునా చక్కని కామాలూ, సెమికోలన్‌లూ పెడుతూ తరువాతి ఘట్టం మీదకు మనని సుఖంగా జరుపుతూఉన్నా అక్కడక్కడ ప్రశ్నార్థకాల, ఆశ్చర్యార్థకాల, గతుకులు, కొండొకచో డైలాగుల అతుకులూ తటస్థపడతాయి, ఇవి, ఘట్టం ముగిసినతరువాత తెరపడని అరనిమిషంలో రంగంపై నటులలా తెల్లబోతాయి.

ఇల్లరికాల ఎల్లరకాలనూ పొగని అల్లిన ఈకథలో ముఖ్యపాత్రధారులు, రూపకల్పన ఉండతగినంత సమగ్రంగా నిర్దుష్టంగా లేకపోయినా సమర్థంగా నటించారు. మొదట జమిందారును చెప్పకోవాలి. ఆయనకు బోలెడుడబ్బు, ఒక్కకూతురూను. చాలా మంచివాడు కాలేజీ వార్షికోత్సవాలలో నాటకాల వేదికమీద, పెళ్ళీడు కూతురుతో అపరిచిత యువకుడెవరో చనువుగా చొరవగా సరసాలు ఆడుతూ డాన్సుచేస్తున్నా చూస్తు కొస్తంతనవ్వుతో కూర్చోగలిగినంత మంచివాడు. ఆయన కూతురురాధ అందమైన పిల్ల అందువల్లనే ఒకరోజు పరిచయంతోనే వేణు ఎలాగా హీరో అనిగ్రహించి మర్నాడు అతడు పాటపాడేసరికి వంతపాడి. హృదయం పరటాయిచ్చిన అమ్మాయి. వేణు తెలివైన యువకుడు, బీదవాడు. తొందర పడకుండా స్థిమితంగా ఆలోచించేవాడు. ఎన్ని అభాండాలు వచ్చినా నిలకడమీద నిజం తేలుతుంగాబట్టి చివరిరీలులోగా చెప్పడం ఎందుకని ఆగిన ఆసామి ఈ వేణుకు, రాధ మనసిచ్చింది. జమిందారిణికి ఇది సరిపడలేదు తామున్న పైఅంతస్తునించి ఈపిల్లడి స్థాయిదూకితే పరువుకు హోదాకు దెబ్బ తగులుతుందని ఆవిడ అంటుంది మనం దూకద్దు అతన్నే పైకిలాగుదాం అని నచ్చచెప్పి జమిందారుగారు పెళ్ళి కానిచ్చి అల్లుడిని ఇల్లరికం తెచ్చుకుంటాడు. జమున, నాగేశ్వరరావు తీరిక వేళలో నైట్ గౌనులు తొడుక్కొని శ్రుతి మధురమైన యుగళ గీతాలు పాడుతూ హాయిగా ఉంటారు. వేణు అత్తగారు, దుష్టుడు సీయస్సారూ, అతని కొడుకు "అర్ నాగేశ్వరరావు" కలసి ఇంటల్లుడిని అవమానించ చూస్తారు. అప్పుడు జమీందారుగారు పెళ్లినాడు అన్నమాట ప్రకారం అల్లుడికి ఫ్యాక్టరీపై అధికారం ఇచ్చి అతని హోదాను పెంచుతాడు. అదిచూసి దుష్టులు అతని మీద అభాండాలు వేస్తారు. ఈ స్థితిలోనే వేణు చెల్లెలు (గిరిజ) నేపథ్యంలోని కథలోంచి తెరమీదకువచ్చి కనిపిస్తుంది. చచ్చిపోయిందనుకున్న చెల్లెలు, నాటకాలలో వేషాలు వేస్తున్నందుకు బాధపడి వేణు ఆమెను చివాట్లు వేయబోతాడు. తరవాత ఆమె కథను విని ఓదారుస్తాడు. వేణు భార్య, అర్జెంటుగా ఆవేళకువచ్చి ఫోటోజెనిక్ కిటికీలోంచి, కథ సాగడానికి పనికివచ్చే ఒక్క డైలాగూవిని, ఒకపాటూ చూసి అన్నాచెల్లెళ్ళను ప్రియులని భావించి, అన్నా చెల్లీ లాంటిమాట వినబడకుండా గబగబ వెళ్ళిపోయి మనసు విరగ్గొట్టుకుంటుంది. దాని పర్యవసానంగా, ఆస్తిని తనపేర రాయించుకుంటుంది. భర్తని అవమానించి క్షోభపెడుతుంది; తను పడుతుంది. అంతే తప్ప 'ఇది నిజమా?' అని పొడదు. అతనూ చెప్పడు.

ఈలోగా దుష్టులు ఫాక్టరీ మేనేజరుగిరీ సంపాదించి డబ్బు కాజేస్తూండడంతో హీరో వేణు, గుర్రం తక్కువ జోరోగా తయారై తనకి భాంగ్రా డ్యాన్సులు చెయ్యడం, యుగళ గీతాలు పాడడం మటుకేకాక ద్వంద్వ యుద్ధాలుకూడా చేతనవునని నిరూపించడానికి పూనుకొంటాడు.

అది తెమిలేసరికి ఎక్కడెక్కడిదొంగలూ గ్రూపు ఫోటో తీసేచోటుకు చేరుకుంటారు. మంచివాళ్ళంతా వాళ్ళనెత్తిన తలో సినిమాటిక్ డైలాగూ వేయడం, వాళ్లు తేలిగ్గా నాలికలు కరచుకోవడం, మన చుట్టాలే కాబట్టి వాళ్లు ఎన్ని ఒఘాయిత్యాలు చేసినా పోలీసులదాకా పోనియొద్దని" మంచి వాళ్లు తీర్పుయివ్వడంతో అందరికీ తృప్తిసంతోషం కలిగే విధంగా కథ ముగిసింది. ఈలోగా తృప్తిసంతోషం కలిగించే ఇతర అంశాలలో జమీందారుగా గుమ్మడి, అల్లుడుగా నాగేశ్వరరావు రాధగా జమున ప్రదర్శించిన నటన ముఖ్యమైనది. అందరినీ అలరించే వాటిలో .రేలంగి చెప్పిన అల్లుడి కథ, అందులో ఆయనా, రమణారెడ్డి ప్రదర్శించిన నటన ప్రత్యేకించి చెప్పకోవలసినవి. ఇందులో మనోహరమైన సన్నివేశాలు కొన్ని ఉన్నాయి. దర్శకుడు ముఖ్యవృత్తంలో ఉద్విగ్న సన్నివేశాలను ఎంత నిండుగా చిత్రించారో, ఈ భాగంలో వీటిని అంతహుషారుగా నడిపి మంచి పనివాడితనం చూపారు. ఆరుద్రమాటలు వీటికి దీటైనిలచాయి. చలపతిరావుగారి పాటలు పాతబాటలలో సాగినా ఘంటసాలా, సత్యం సుశీలపాడగావినడానికిహాయిగాఉన్నాయి. *

వార్తావరణం

డోర్ షూటింగ్ లకు కామెరా, సౌండ్ యూనిట్ లు సరఫరా చేయడంవంటి బాధ్యత గల కుర్చీలో కూర్చున్నవాడు పావుగంటలో అందరికీ ఒక్కసారిగా పరమ శత్రువు అయిపోవడం ఎంత సులభమో, కాకపోవడం అంత కష్టం, క్లిష్టం. రామానుజం సామాన్యుల కసాధ్యం అనిపించే ఈ పనిని కష్టం కనుపించనీయని సౌలభ్యంతో నేర్పుతో, చిరునవ్వుతో సాధించి కొన్నియేళ్లుగా నెగ్గుకొస్తున్నాడు. స్టుడియోకివచ్చె నిర్మాతల నటుల, టెక్నిషియన్‌ల గౌరవాన్ని అభిమానాన్ని సంపాదించుకున్నాడు.

రామానుజం మరణవార్త వినగానే చక్రపాణిగారు స్టుడియో మూసివేయించారు.

రామానుజంకు తల్లి, ముగ్గురన్నదమ్ములు, భార్య, ఐదుగురు పిల్లలూ ఉన్నారు.

ఏప్రిల్ 29 రాత్రి రామానుజం, తన తల్లిని స్వగ్రామం పంపించాడు. మాటల సందర్భంలో ఈత నేర్చుకోబోతున్నట్లు చెప్పాడట. "నాయనా, నీకు జలగండం ఉందిట. ముఖ్యంగా ఈ సంవత్సరం మంచిది కాదు. నీటిజోలికి పోకు సుమీ" అని హెచ్చరించిందావిడ.

మర్నాడు ఉదయం రామానుజం ఈతకులనుకు వెళ్ళి పది అడుగుల లోతు నీటిలో డైవ్ చేసి దుర్మరణం పొందాడు. అతని వయస్సు 37 సంవత్సరాలు. రామానుజం తండ్రిగారు చనిపోయినదికూడా 37 వ ఏటనే. జలగండంవల్లనే ★


కనులకింపగు సొగసు
మీరు చల్లని, హాయి గలిగించే, "'హాజ్‌లైన్' స్నో,"
అత్యుష్ణ ప్రాంతములందు చర్మ సౌందర్యమును
గలిగించుటకు దివ్యమైనట్టిది, వాడుచున్నప్పుడు, అది
అతిసున్నితమైన చర్మమును శమనపర్చుచూ, మృదువుగాను,
తెల్లగాను వుంచును. చోరనిరోధక ప్యాకింగ్
అసలైన సరుకును గ్యారంటీ చేయుచున్నది.
"'HAZELINE' SNOW"
"'హేజ్‌లైన్' స్నో"
ట్రేడ్ మార్కు
బరోస్ వెల్‌కమ్ ఉత్పత్తి
HAZELINE SNOW
For the Skin

★ అనుబంధాలు ★

(16-వ పేజీ తరువాయి)

ఆడుతూ పాడుతూ పెరిగేరోజులలో ఇద్దరమూ సన్నిహితులం కాలేకపోయాము. ఇప్పుడైతే సానుభూతి స్నేహభావం కలిగాయి. కాని ఇప్పుడామె మాకు దూరం అయిపోయింది.

'భోజనం చేస్తూ చేస్తూ 'ఇప్పుడు చిన్నక్క ఏం చేస్తుందో అమ్మా!' అని నేననటమూ,

'ఇక్కడ ఉండగా కీచులాట లేకుండా దినం గడిచేదికాదు. అదేమే, దాన్ని అంతలా తలుస్తున్నావు?...' అని ఆశ్చర్యంగా అమ్మ అనటమూ—రోజూ ఇంట్లో పరిపాటి అయిపోయింది.

కానీ కాలచక్రం తన ధర్మం ప్రకారం తిరుగుతూ, అందరు ఆడపిల్లలకూ జీవితంలో ఏదో ఒక రోజున తెచ్చే ఆ మహత్తర క్షణాన్ని నాజీవితంలోకీ తెచ్చింది.

ఆ తెల్లవారుఝామున తెలి తెలి వెలుగుల్లో నేను పుట్టి పెరిగిన ఆ యింటిని, నా చిలిపి ప్రాయపు భావోద్వేగాలకూ రాగవిరాగాలకూ ఆలవాలమైన ఆ యింటిని—వదలివెళ్ళే తరుణం వచ్చింది.

ఆ రాత్రి చిరువెన్నెలలో ఆరుబయట మంచంవాల్చుకుని పడుకున్నాను. నా మనస్సు ఆవేదనతో, ఒక విచిత్ర అనుభూతిలో విలవిలలాడి పోయింది. ఇట్టి విచిత్రమైన భావసంఘర్షణలు నాకేనా, లేక ప్రతి ఆడపిల్లకూ ఇట్టి సమయంలో సహజమైనవేనా?

నాలో నేను వితర్కించుకుంటూ వుండగా ఆ క్రితం రోజే పురిటికని వచ్చిన చిన్నక్క వచ్చి నా ప్రక్కను కూర్చుని 'ఏవిటే, అంతలా ఆలోచిస్తున్నావు?' అన్నది.

ఏమి ఆలోచిస్తున్నానో ఏమని చెప్పను? ఎలా చెప్పను? నీలాభ్రంలో తళతళ మెరుస్తూన్న చుక్కల అర్థాన్ని ఆలోచిస్తున్నానని చెప్పనా?

నేను సమాధానం చెప్పలేదు. నా నిశ్శబ్దాన్ని అర్థం చేసుకున్న చిన్నక్క 'ఏమి ఆలోచిస్తున్నావని' మళ్ళా నన్ను ప్రశ్నించనూ లేదు. బహుశా తానూ ఈ ఇంటిని తొలిసారిగా వదలిపోయిన సమయం గుర్తు వచ్చింది కాబోలును, నేలవంక చూస్తూ స్తబ్ధంగా కూర్చుండిపోయింది.

'ఏమే చిన్నక్కా, ఒక్కసారి మళ్ళా నాతో జగడమాడవూ? చిన్నప్పుడు ఉత్తినే గిల్లికజ్జాపెట్టుకునే దానివే, అల్లా!' అన్నాను ఉన్నట్లుండి.

చిన్నక్క ఆశ్చర్యంగా నా వంక చూచింది. మరుక్షణంలో ఆమె కళ్ళు నీటితో నిండిపోయాయి. గొంతువరకూ నిండిన గాద్గద్యంతో, కళ్ళను నిండుతున్న బాష్పాలతో అక్కయ్య వంక చూచాను.

'ఏమని పోట్లాడనే, నా కలం తీశావనా నాపుస్తకం అంటుకున్నావనా?' అక్కయ్య నవ్వుతూ అన్నది.

'ఏదైనా సరే! కారణం కూడా వుండాలా ఏమిటి?...' కన్నీళ్ళ మధ్య ఇద్దరకు నవ్వు వచ్చింది.

మా కన్నీళ్ళూ, నవ్వులూ అప్పుడే బయటకు వచ్చిన అమ్మ చూచి 'అదేమే కళ్లల్లో నీళ్ళూ, ఆ నవ్వులూనూ!' అన్నది.

'దీనికి బొత్తిగా చిన్నతనం వదల్లేదే అమ్మా!' అన్నది కళ్ళు తుడుచుకుంటూ చిన్నక్క.

నిజం, నాకు చిన్నతనం వదలనేలేదేమో కాని ఇట్టి భావస్ఫూర్తి, ఇట్టి అనుభూతి, చేదు, తీపి కలిసిన అనుభూతి—ఆ చిన్నతనానికి పర్యాయపదమే అయితే, ఆ చిన్నతనం నాలో కలకాలమూ వుండాలి.

నేలవంక చూస్తూ చిన్నక్కా, నింగి వంక చూస్తూ నేనూ ఆ నిశీధి అర్ధభాగం వరకూ ఆరుబయట మంచంమీద అలానే కూర్చుండిపోయాము. ★



సమర్పణ

(24 వ పేజీ తరువాయి)

ఉక్కిరి బిక్కిరి అయ్యింది. కొంగు పట్టుకున్న కుర్రాడు శచిని "అమ్మా! ఎవరే వాళ్లు" అని ప్రశ్నలే కురిపించేరు.

ఒక్కుమ్మడిలో వెళ్ళి పార్వతి వాణ్ణి ఎత్తుకుని "బాబూ, నేను అమ్మమ్మనిరా. ఆయన తాతగారు" అనేసింది.

దీంతో ధైర్యం వల్లె అయ్యింది అందరి కళ్ళల్లోనూ.

నెమ్మదిగానే "ఒక్క కొడుకు ప్రాపివుంటే మేమే కన్యాదానం చేసివుండేవాళ్లంగా!" అనేసేడు యాజులు.

అవధాని, రమణమ్మ, వెంకట్రామయ్య కూడా, చలికి ముడుచుకుపోయిన ముదుసళ్ళే అయ్యేరు.

అదో క్షణమే!

"ఒరే! యాజులూ! తాతయ్య వచ్చేడురా! దబ్బునరారా!" అంటూనే లోపలికి పరిగెత్తేడు, అమ్మమ్మ వళ్లోంచి జారుకుంటూనూ వాడు.

అర్థమే కాలేదు యాజుల్కి.

నెమ్మదిగా వెంకట్రామయ్య "బావగారూ!" అనే అనకలేడు.

"చలపతి...అమ్మా! చలపతి!" అని బావురుమనే పోయేడు వసుపతి.

అర్థం అయ్యింది యాజులుకు. ఒక్క ఉదుటలో లేచి, పిల్లవాడి వెనుకే లోపలికి వెళ్ళేడు. శచిని ఒదుల్తూనే, గుండెలు బాదుకున్నంత దుఃఖంలో గోలపెడుతూ, కడుపు కోతలో పార్వతీ వెళ్ళింది.

మండువా దాటి, వసారా గుమ్మందగ్గరకు వచ్చేటప్పటికి గుమ్మాని కానుకుని వలవలా ఏడుస్తూన్న సీతమ్మ కన్పించేసరికి పూర్తిగా నిశ్చేష్టుడే అయ్యేడు యాజులు.

సీతమ్మ! ఏ సీతమ్మమీద తాను ధర్మపన్నాలు ఉద్ఘాటించి వెలి అంటూ విలయ తాండవం చేశాడో అదితే తనకోడలుగా. తన వంశాంకురాన్ని పొదివి కూర్చుంపెట్టుకుని, జీవితాంతం, వానితలంపుల్లో వైధవ్యం అనుభవించడాన్కి నడుం కట్టినుల్చుని, వొక దేవతే అయ్యింది.

వణికిన్నీ పోయేడు.

మనస్సు క్షుభితం అయ్యింది.

శకలాలే అయ్యింది.

"ఏం దేవా? ఇంకా నా పాపం నన్ను వదిలిపెట్టలేదా? ఓ కన్నులో ఆనంద బాష్పం, ఇంకో కన్నులో ఈ కత్తికోత ఏమిటఽ?" అనే గోలెత్తేసేడు.

కాళ్ళమీద పడ్డ సీతమ్మని లేవతీస్తూనే, కళ్ళమ్మట నీళ్ళు ప్రవాహాలే అయితే, అనునయం చేస్తూనే "తల్లీ! ఇదంతా నా రుధిర హోమాల ఫలితం. వాణ్ణి నిన్నూ కూడా చూడలేకపోయేను కదా" అనే ఏడ్చేడు. గగ్గోలే పెట్టేసేడు.

పార్వతి పూర్తిగా శోకదేవతే అయి, సీతమ్మని ఒడిలోకి తీసుకుంది.

తేరుకున్న దుఃఖంలో "వారు ఆ వెళ్ళే ముందరే చెప్పేరు. ఒకవేళ ఏదైనా అయితే వాణ్ణి మీచేతుల్లో పెట్టమని" అంటూనే ఏడ్చేసింది సీతమ్మ.

ఒళ్ళోకి తీసుకుంటూనే యాజులు బావురుమన్నాడు. ఒక్కొక్క బిందువే ఆశీర్వచనంలా, వాడి శిరస్సుమీద పడింది. రంగనాయకి, పేరావధాని శిలాప్రతిమలే అయ్యేరు.

* * *

సమారాధనలై, సంతర్పణలు చేసి సత్యన్నారాయణవ్రతం చేసి అందరూ తేరుకున్నారు. ఆసాయంత్రం, నీరెండలో కవాచీ బల్లమీద కూర్చుని యాజులు పంచాంగం తిరగేస్తుంటేనే, శచికొడుకు పార్వతీశం, ఉరుక్కుంటూ వచ్చేసి "తాతయ్యా! స్పుత్నిక్ అంటే తెలుసా?" అన్నాడు.

సావిట్లో కూర్చున్న, శచి, కాంతమ్మ, శ్యామల, వీథి అరుగుమీద, అవధాని, వసుపతి, శ్రీపతి, రమణమూర్తి, వెంకట్రామయ్యా, చినరెడ్డి, రంగాచారి, కూడా మాటలు చట్టున కట్టిపెట్టి చెవులొరగించి మౌనంలో పడ్డారు.

"ఏమిటిరా!"

"స్పుత్నిక్!"

చిన్నయాజులు అదేమిటో తెలియక తాతకళ్ళల్లోకి చూచి ఊరుకున్నాడు.

"తెలియదూ?" ఓసారి నవ్వేడు పార్వతీశం.

"అయితే, నీకు ఏటంబాంబు, హైడ్రోజెన్‌బాంబు, సబ్‌మెరైన్, హిందుస్థాన్ టెన్. రోల్సురాయిస్, రాక్‌ఫెల్లెరు, చెవర్లేట్, యస్. యి. యస్. బ్లాక్, ఫోర్డు 1957 మోడల్, ఇవంటే ఏమిటో తెలుసా?" అనీ రట్టించేడు.

నెమ్మదిగా కళ్ళజోడు నుదుట మీదకు తోస్తూనే తలూపేడు యాజులు తెలియదని.

"ఓస్! ఇంతేనా? పోనీ అంబర్‌చరఖా అంటేనో?" తెలివి పొంగిపోతే.

"ప్చ్" అన్నాడు యాజులు.

"అమ్మా! తాతయ్యకేం అంబర్‌చరఖా అంటేనే తెలియదుట" అంటూ చప్పట్లు కొట్టేసేడు పార్వతీశం.

"ఒరే! అవేమిటో చెప్పకూడదురా!" అన్నాడు. అంటూనే చిన్నయాజులు కేసి చూచి, కళ్ళన్నీ నింపుకున్నాడు.

అందరికీ ఈ తాతా మనుమల సంభాషణ చచ్చేంతనవ్వు పుట్టించింది. అయినా ఆ పీఠగౌరవం లోపల్లోపలే అనుభవించండి అన్నట్లే అయ్యింది. కళ్ళన్నీ కలవలే అయ్యేయి.

అంటూనే తుర్రుమన్నాడు పార్వతీశం. స్త్రీలకు చెప్పి, వీథిలో అటు పురుషులదగ్గర తనప్రతాపం నిలబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతో తారాడిపోయేడు,

పెద్ద చిన్న యాజుల్లే మిగిలిన్నీపోయేరు, అంత పెద్దకవాచీబల్లకున్నూ.

నెమ్మదిగానే "తాతయ్యా!" అనే అన్నాడు.

ఉలిక్కిపడి ఇంక వీడేం నరికేస్తాడో అన్న తలంపుల్లోనే, చూచి "ఏం? బాబూ!" అన్నాడు.

"మరి...నాకేం...నాకేం..."ఆగిపోతేడు. దగ్గరగా తీసుకుంటూనే" ఏం కావాలి నాయినా?"

"మరి ఒడుగుఎప్పుడు చేస్తావ్?"అనేసేడు.

అందరినోళ్ళూ ఒక్కసారివెళ్ళబెట్టేసేరు.

సోమయాజులు చూపు, పూచల్లోంచి చాలాదూరమే వెళ్లింది. అందులో ఈ పాతకొత్తల మేళవింపుల్లోని సముద్రమథనం కన్పించింది. ఆచూపే వేరు. ఆ ప్రవృత్తే వేరు. ఆ అంతర్యం వేరు. వెలుగు. ఆ వెలుగుల్లో అంచున కారుమెయిళ్లు. ఆకు అల్లాడని గుయ్యారం. అవతల మిణుకుమంటున్న నక్షత్రాలూ, రుధిరంలో రంగులూ నమనలు వేస్తున్నాయి...

అందరూ ఒక్కుమ్మడిగానే లోపలికి వచ్చేసేరు.

వాళ్ళు వచ్చేరన్న జిజ్ఞాసేలేదు. బహిర స్మృతేలేదు యాజులికి.

దివిభువి అంచులమీద నిల్చిన కళ్ళల్లోంచి బరువుగా వేడిగా, వేదఉచ్చాటన చేసిన వానికామధ్యమాల్లో జారి, రెండు కన్నీటిబిందువులు శిరస్సుమీదపడి, ప్రణవంచేసేయి.

అంతే!

శెలవు తీసుకుందామని వచ్చి సాష్టాంగ నమస్కారం చేసిన పేరావధానిని, కౌగలించుకుని "నాయినా! ఆ విద్యలు నాతోనే అంతంకానియ్యి. వాటికి మంగళహారతి నాతోటే అవడం కల్యాణప్రదంకూడాను. అది శివేఛ్ఛ.

అయినా,

ఆత్మకిమాత్రం మీతండ్రిగారు ఉపదేశించిన గాయిత్రిమాత్రం మననం చేసుకో. అదే చాలు" అని బరువుగానే చెప్పేడు.

వసుపతి ఉండలేకనే పాదాభివందనం చేసేసేడు తండ్రికి.

* * *

అంతే.

ఆ తర్వాత—

ఆ కోనసీమల్లో యాజులు తర్వాత యాజులంతవాళ్లు పుట్టనేలేదు.

చరిత్రల్లో కలిసిపోయిన పదస్సులే అయ్యింది.

[అయిపోయింది]



పుస్తక సమీక్ష

బి. వి. పిల్లల పుస్తకాలు

[సకలసాహితి, ‍విజయవాడ 2, వారు బి. వి. నరసింహారావు బి. ఏ., బి. ఇడి. రచించిన పిల్లల పాటలను, చిన్న చిన్న పుస్తకాలుగా ప్రచురించారు. అవి: (1) పాలబడి పాటలు (2) చిన్నారిలోకం (3) పూల బాలలు (4) బాలరసాలు (5) ఆవూ హరిశ్చంద్ర (6) నాకథలు (7) బాలల పండుగ. ఇందులో మొదటి 5 పుస్తకాలూ ఒక్కొక్కటి 50 న. పై. 'నాకథలు' అనే పుస్తకం ఒక రూపాయి. 'బాలల పండుగకు వెల తెలియదు]

బి. వి. నరసింహారావుగారి ఉపన్యాసాలు విన్నవారికి ఈపాటల్లోని చాలా పాటలు పరిచయమైనవే. పిల్లవాళ్ళకు పాటలు రాసే వాళ్ళు మనదేశంలోనూ వున్నా—వాళ్ళకు అర్థమయ్యే భాషలోనూ భావంతోనూ రాసేవాళ్ళు తక్కువ 'బి. వి.' గారు తేలిక భాషలో చక్కగా అరటిపండు వొలిచినట్టు రాసిన పాటలివి. కొన్ని కొన్ని పాటలు నిజంగా మీగడ తింటున్నట్టే వున్నయ్—మరి కొన్ని పాటలకు పంచదారకూడా అద్దారు!


ఈ పాటలన్నీ బడుల్లో పిల్లలకు నేర్పుతున్నారట. పిల్లలు నేర్చుకుని పాడుకోటానికి హాయిగావుంటాయి. కొన్నిపాటలు 'లోతు'గా వున్నా, భాషా, శైలి 'తేలి'పోకుండా వుండడంవల్ల చక్కగా వున్నై. 'బాలరసాలు' పుస్తకంలో 'మూగకొండ', 'నాన్నకంటె నచ్చినావు' 'పాపం' 'అసముద్రతటాన' 'యక్షప్రశ్నలు' అన్నే పాటలు ముఖ్యంగా చెప్పుకోతగ్గవి.

'నా కథలు' అనే పుస్తకంలో పన్నెండు కథలున్నయ్. ఇవీ పిల్లవాళ్ళకోసం రాసినవేనట! ఐతే, 'ఇంతచక్కని పాటలుపాడిన ఈ 'బీవీ' గారేనా ఈ కథలు చెప్పాలా' అనిపింకేట్టున్నయ్. శైలి అంత తేలిగ్గాలేదు-అక్కడక్కడ పిల్లలకు అతీతమైన భావాలూ భాషా వున్నయ్. "ఆ బాలలు నా ఎదలో మెదులుతూవుండి, నన్నొక పసివాణ్ని చేస్తున్నట్లనిపిస్తుంది. మా మధ్య యీ మధుర బాంధవ్యం ఏనాటిదో!" లాంటి వాక్యాలు పిల్లల కథల్లో వుండాల్సినవికావు. కాకపోయినా, ఈ కథల్లో 'కథ'లులేవు, నీతీ లేదు. వూరికే వుబుసుపోకకు రాసినట్టుగా వున్నై. పాటలు రాయటంలో ఎంతో నేర్పూ, శ్రద్ధా చూపిన నరసింహారావుగారు కథలవిషయంలో చూపకపోవటంఆశ్చర్యకరం


ముఖపత్రాలూ, ముద్రణా, ముచ్చటగా వున్నయ్.

'సుకుమార్'

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad



"నేనా, మా నాని...."


నేడే చూడండి!
ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి
ఇల్లరికం
నిర్మాత
ఎ.వి.సుబ్బారావు
దర్శకత్వం
టి.ప్రకాశరావు
కథ మాటలు కెమేరా కూర్పు కళ సంగీతం
సదాశివబ్రహ్మం + ఆరుద్ర + ఎ.విన్సెంట్ + + + సంజీవి + కృష్ణారావు + టి.చలపతిరావు
డిస్ట్రిబ్యూటర్సు .... ఆంధ్ర ప్రదేశ్ నవయుగ